29-07Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

29-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 179, పేజీలు : 10+6 వెల : 6.50

అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ముందడుగు 5లో

నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి బృందం

# వరద బాధితులకు పూర్తి సాయం



## ముంపు ప్రాంతాల వారిని సురక్షితంగా తరలింపు

## కచ్చా ఇళ్లు దెబ్బతింటే రూ.10 వేలు

## సహాయక చర్యలకు రూ.12 కోట్లు: సిఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గోదావరి,కృష్ణా నదులకు భారీ వచ్చిన చేరుతున్న వరదలు వచ్చిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని. ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎంజగన్మోహనరెడ్డి ఆదేశించారు.తీవ్ర వర్షాలు, వరదలతో ప్రభావితమైన గోదావరి జిల్లాలకు అత్యవసర సహాయక చర్యలు నిమిత్తం రూ.12 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాకు రూ.మూడు కోట్లు చొప్పున, పశ్చిమగోదావరికి రూ.రెండుకోట్లు, తూర్పుగోదావరి జిల్లాకు రూ.కోటి కేటాయించామన్నారు. సహాయక చర్యలు నిమిత్తం ఈ నిధులు కేటా యించినట్లు తెలిపారు.గోదావరి నదితో పాటు, కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతున్నందున ఆ తీరవాసులను విషయంలో పూర్తి శ్రద్దను పెట్టాలన్నారు. వరదల వలన ప్రాణనష్టం జరుగకూడదన్నారు. ఎక్కడిక్కడి అక్కడ ఆశ్రిత ప్రాంతాలను ఏర్పాటు చేసి,అన్ని సదుపాయాలు బాధితులకు కల్పించాలన్నారు. భారీ వర్షాలు,ప్రభావిత జిల్లాల్లో తాజా పరిస్థితులపైన,అధికారులు తీసుకుంటున్న సహాయక చర్యలపైన సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో వర్చువల్ విధానంలో అన్ని జిల్లా కలెక్టరులతో సమీక్షలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల వరద పరిస్థితులను,వానలకు దెబ్బతిన్న రోడ్లు,పొలాలు,ఇతర ఆస్తినష్టం వివరాలు తెలుసుకుంటున్నారరు.గోదావరి వరదల విషయంలో అప్రమత్తంగా ఉండాలనా న్నరు.దాదాపు 15లక్షలకుపైగా కూసెక్కుల నీరు నదిలో చేరుతున్నందున లోతట్టు గ్రామాలకు ముంపు అవకాశం ఉన్నందున వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అధికా రులు అంత బాధ్యతగా బాధితులకు రక్షణ కల్పించాలన్నారు. ఎన్టీఆర్ఎఫ్ బృందాలు ఉన్నా యన్నారు.లైన్ డిపార్ట్‌మెంట్లు ప్రత్యామ్నయా లతో సిద్దంగా ఉండాలన్నారు.కంట్రోల్ రూమ్ ్స సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.ఇవి 24గంటలు పనిచేయాలన్నారు.ముంపు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలను సురక్షితంగా తరలించాలన్నారు.సహాయక శిబిరాల్లో మంచి నీరు, మంచి ఆహారం,ఇతర సౌకర్యాలతో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బాధితుల పట్ల మావనతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.సహాయక శిబిరాల్లో ఆరోగ్యకార్యకర్తలు అన్ని మందులతో సిద్దంగా ఉండి వైద్యసేవలు అందించాలన్నారు.ప్రతి విలేజీ క్లినిక్,పీహెచ్‌సీ.సీహెచ్‌సీల్లో అన్ని మందులు ఉండాలన్నారు.నిత్యావసర సరుకులు సంబంధించి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవ సరమైన సరుకులు నిల్వ ఉంచేలా చూసుకో వాలన్నారు.పారిశుద్ద్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కరెంటు సరఫరాకు అంత రాయం వచ్చిన నేపథ్యంలో అత్యవసర సర్వీ సులు నడిచేందుకు వీలుగా జనరేటర్లను అందు బాటులో ఉంచుకొండి,మంచినీటి కోసం ట్యాం కర్లును సిద్ధం చేసుకోవాలన్నారు.శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. చెరువులు,ఇరిగేషన్ కాల్వలు ఎక్కడ బలహీనంగా గమనించి వాటిని ≫2

# వర్షాలు తగ్గుముఖం

## పలు జిల్లాల్లో పొడి వాతావరణం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటంతో ఏపీలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. శుక్రవారం రాష్ట్రంలో పలుజిల్లాల్లో పొడి వాతావరణం నెలకొంది.అక్కడక్కడ తెలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.విజయవాడ(అమరావతి) వాతావరణం కేంద్రం తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఉత్తరాంధ్రకు అనుకుని దక్షిణ ఒడిశా, దాని పొరుగు ప్రాంతాలపై విస్తరించిన అల్పపీడనం క్రమంగా బలహీనపడుతుంది.ఇది ప్రస్తుతందక్షిణ ఒడిశా,దానికి అనుకుని ఉన్న ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రీకృతమైంది.దీని ప్రభావంతో తేలికపాటి వానలు పడే అవకాశాలున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రాష్ట్రంలో క్రమంగా వాగులు,వంకలు,ఉపనదులు నిండుగా ప్రవహిస్తున్నా,వరద ఉధృతి బాగా తగ్గాయి. గత ఐదురోజుల పాటు కురిసిన వర్షాలకు గోదావరినది సమీప ప్రజలు ఇబ్బందులు పడ్డారు,బహ్యాప్రపంచంతో సంబంధాలు లేని స్థితిలో కొన్ని గ్రామాలు జలదిగ్బంధనమయ్యాయి. క్రమంలో ఆ పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎన్టీఆర్, కృష్ణా, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదా వరి,ఏలూరు,కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 42 మండలాల్లో పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.వర్షాలు తగ్గుముఖం పట్టి,వరద నీరు తీసివేయడంతోఈ గ్రామాలకు తిరిగి సంబంధాలను పునరుద్ధరిచే ప్రయత్నాలను ఈ గ్రామాలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించే ప్రయత్నం ≫2




శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌చే ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

## ఘనంగా సన్మానించిన సిఎం జగన్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజే)గా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేసారు. విజయవాడలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి ముందు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.ప్రమాణం చేసిన అనంతరం జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ బాధ్యతల పత్రాలపై సంతకం చేసారు. ఆపై సీఎం జగన్ నూతన సీజెగా బాధ్యతలు చేపట్టిన ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చం ద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, హోంమంత్రి తానేటి వనిత, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషన్‌రాజు,డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం హైటీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్‌లతో జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రత్యేకంగా ముచ్చటించారు,ఏపీ హైకోర్టు నూతన సిజెగా బాధ్యతలను స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ జమ్మూ కాశ్మీరుకు చెందిన వారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సీజెగా ఏపీ హైకోర్టుకు వచ్చారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీఎస్ ఠాకేర్‌కు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ తమ్ముడు.ఆయన 1964 ఏప్రిల్ 25న జన్మించారు.1989 అక్టోబరు 18న ఢిల్లీ జమ్ము కాశ్మీరు బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు.2011లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు.2013 మార్చి8న జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.2022 జూన్10న బాంబే హైకోర్టుకు బదిలీ అయ్యారు. అక్కడ ఆయన సేవలను అందించారు. ఏపీ హైకోర్టులో నిబంధనలను అనుసరించి 37మంది న్యాయమూర్తులుఉండవచ్చు.సీజెగాజస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాగూర్ రాకతో న్యాయమూర్తుల ≫2




అయితవరం వద్ద రోడ్డుపైకి మున్నేరు వరద చేరిన కారణంగా నిలిచిన రాకపోకలు

## జాతీయ రహదారిపై

# ఇంకా వరద

### హైదరాబాద్-విజయవాడ నడుమ నిలిచిన వాహనాల రాకపోకలు

### నందిగామశివారు అయితవరం వద్ద బారులు తీరిన వాహనాలు

**విజయవాడ,జూలై28, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, హైదారాబాద్ నడుమ 65వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు రెండురోజులుగా నిలిచిపోయాయి.మున్నేరు జాతీయరహదారిపై పొంగి ప్రవహించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.ఎగువ ప్రాంతాలను భారీగా వస్తున్న వాన నీటితో కృష్ణ ఉపనది మున్నేరు ఉప్పొంగుతుంది. మున్నేరు వరద ఉధృతిభారీగా పెరిగడంతో ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ఈ ప్రాంతంలో మున్నేరు పొంగేంత వర్షాలు లేనప్పటికి ఎగువ ప్రాంతాల్లో వానలకు ఉపనదికి నీటి వెల్లువగా భారీగా వస్తుంది.వత్స వాయి.పెనుగంచిప్రోలు,నందిగామల దగ్గర మున్నేరు వరద ఉధృతి అధికంగా ఉంది.నిన్న వరద ఉధృతి తగ్గుతుందనుకుంటున్న నేపథ్యంలో మధ్యాహ్నాం నుంచి వరద ఉధృతి బాగా పెరిగింది. కీసర దగ్గర వంతెన దిగువన భారీగా వరద నీరు చేరి,కృష్ణానది వైపుకు వెళ్తుతుంది.మున్నేరు వరద అంతంతకు పెరిగి అయితవరం వద్ద వరద నీరు మూడు అడుగులకుపైగా ప్రవహిస్తుంది.సమీప పంటపొలాలు ముంపునకు గురయ్యాయి.ఈ క్రమంలో ప్రమాదాన్ని పసిగట్టిన ఇరిగే షన్ అధికారులు,జిల్లా కలెక్టరు ఆదేశాలను అనుసరించి దిగువన ప్రకాశం బ్యారేజీ వద్ద ≫2

## ఆధ్యాత్మిక నగరానికి

# వరద ముప్పు తప్పదా?




## ఆక్రమణల్లో కాలువలు, గుంటల్లో కాలనీలు

**తిరుపతి,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురిస్తే తిరుపతిలో వరదనీరు ప్రవహించలేని దుస్థితి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త.ప్లాస్టిక్ కవర్లతో ప్రధాన మురికికాలువలు పేరుకుపోవడం, కాలనీల్లో మురికినీటి కాల్వలు చాలావరకు వెడల్పులేకపోవడం వంటి ప్రధాన సమస్యలు నేటికీ ఎదురవుతున్నాయి. కుచించికుపోయినకాల్వలు, ప్లాస్టిక్‌తో పేరుకుపోయిన కాల్వలతో ప్రమాదం తప్పదనే సంకేతాలు,హెచ్చరికలు ఉన్నాయి. ఈ విషయం ఇప్పుడు అటు నగరవాసులను, ఇటు నగరపాలక అధికారులను కలవరపరుస్తోంది. తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ నగరంలో వరదలకు నీరు రోడ్లపై మనిషిలోతులో నిల్వతో ఇళ్ళన్నీ నీళ్ళలోనే ఉండటం వింటున్నాం. ఈ నేపథ్యంలో తిరుపతిపుణ్యక్షేత్రంలో కూడా వరదనీటితో ముప్పు తప్పదనే ఆందోళన సీనియర్ సిటిజన్లు, పర్యావరణ ≫2

# వరదలకు భారీగా పంట నష్టం

2లో

# 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి



## రివర్స్ పోకడలతో 'పోలవరం' సర్వనాశనం

## ముంపు బాధితులను ముంచేసిన ప్రభుత్వం

### మీడియా సమావేశంలో చంద్రబాబు ధ్వజం

**అమరావతి, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలు, రివర్స్ పోకడల కారణంగా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు సర్వనాశనం అయ్యిందని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు జగనే శని అని ఆయన ఆరోపించారు. రివర్స్ టెండర్లు అంటూ ప్రాజెక్టులను, రాష్ట్రాని రివర్స్ చేశారని చంద్రబాబు మండిపడ్డారు.శుక్రవారం పార్టీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవటానికి జగన్ మూర్ఖపు నిర్ణయాలే కారణమని, రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను అన్ని వ్యవస్థలు తప్పుపట్టాయని ఆధారాలతో సహా వివరిం చారు. పోలవరం విధ్వంసంపై మా ప్రశ్నలకు ఎదురుదాడి చేయటం కాదని, సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టు రూ.11,537 కోట్లు ఖర్చు చేస్తే, వైకాపా ప్రభుత్వం రూ.4611 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. ప్రతిపక్ష నేతగా పోలవరం ముంపు బాధితులకు పరిహారంపై ప్రగల్భాలు పలికిన జగన్ నేడు ముందపు బాధితులను ముంచేశారని మండిపడ్డారు. నదుల నుసంధానంతో రాష్ట్రం మెడలో మణిహారం వేద్దాం అని తాను భావిస్తే ఆ కలను జగన్ నాశనం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో నాటి నుంచి నేటి వరకు జరిగిన సంఘటనలను, ప్రోగ్రెస్‌ను చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2020కి పూర్తి కావాల్సిన ప్రాజెక్టు ఎందుకు ఆలస్యం అవుతోంది.. సాంకేతికంగా జరిగిన తప్పులకు కారకులు ఎవరు.. ≫2





హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను సన్మానిస్తున్న సీఎం జగన్

# హైకోర్టు కొత్త సిజె ధీరజ్‌సింగ్ ప్రమాణం

≫సంఖ్య 28కి చేరింది.ఏపీ హైకోర్టు సీజేగా వ్యవహరించిన ప్రశాంత్‌కుమార్ మిశ్రా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.ఆయన స్థానంలో యాక్టింగ్ సీజేగా నిన్నటి వరకు ఆకుల వెంకట శేషసాయి వ్యవహరించారు.పూర్తిస్థాయి సీజేగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ నేటి నుంచి వ్యవహరిస్తారు.

# వరద బాధితులకు పూర్తి సాయం

≫పటిష్టం చేయాలన్నారు.వరద కారణంగా జరిగే నష్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలుండాలన్నారు.నది తీరాల్లో,ముంపు ప్రాంతాల్లో పడవలు అందుబాటులో ఉండాలన్నారు.ఈ విషయంలో ప్రకృతి విపత్తుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు.కృష్ణానది వరదల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉందన్నారు.మున్నేరు వరద ఉధృతికి జాతీయ రహదారిపై ఏర్పడిన పరిస్థితులపై అధికారులు తీవ్ర స్థాయిలో స్పందించాలన్నారు.మున్నేటి తీరంలోని కంచల గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అవసరాన్ని అనుసరించి తరలించాలన్నారు.కృష్ణానది తీర ప్రాంతాలను అప్రమత్తం చేయాలన్నారు.గోదావరి,కృష్ణా వరద ప్రాంత ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు,వారికి నిత్యావసర వస్తువులు,ఆర్థికసహకారాన్ని అందించాలని సీఎం జగన్ ఆదేశించారు.వరద ముంపు ప్రాంతాల ప్రజలను అవసరయమైతే హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ ఆదేశించారు. నిత్యావసరాలు అందరికి అందజేయాలన్నారు.ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇళ్ళుఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు పంపించాలన్నారు.అవసరం అనుకుంటే పరిస్థితిని అంచనా వేసుకొని మిగిలిన ప్రజలను కుడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం జగన్ తెలిపారు. సహాయక శిబిరాలనుంచి తిరిగిఇళ్ళకు పంపించేటప్పుడు కుటుంబానికి రూ.2వేలు,వ్యక్తులైతే వారికి రూ.1000లు ఇవ్వాలన్నారు. కచ్చా ఇళ్ల విషయంలో కలెక్టర్లు మానవీయ దృక్పథంతో ఉండాలన్నారు. కచ్చా ఇళ్ళు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.10వేలు ఇవ్వాలన్నారు.హోంమం త్రి తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, టీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి,ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి,సాయి ప్రసాద్,పురపాల పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, వ్యవ సాయ శాఖ ఎస్‌సీఎస్ గోపాలకృష్ణదివ్వేది,ఇంధనశాఖ ఎస్‌సీఎస్ కె,విజయానంద్, పౌరసరఫరాల కమి షనర్‌హెచ్,అరుణ్‌కుమార్,అండ్‌అండ్‌బీ కార్యదర్శిసీఎస్ ప్రద్యుమ్న తదితరులుసమావేశంలో పాల్గొన్నారు.

# 5 కోట్ల ప్రజల కల దుర్మార్గుల చేతిలో బలి

≫ప్రాజెక్టు విషయంలో జగన్ ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలతో నష్టాలు జరిగాయని వివరిస్తూ ప్రభుత్వాన్నిప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల తరతరాల ఆకాంక్ష పోలవరం అని అన్నారు. బ్రిటీష్ పాలకులు 1941లో పోలవరం నిర్మాణాన్ని ఆలోచన చేశారని అన్నారు. ఎక్కువ ఖర్చు అవుతుందని కొన్ని కారణాలతో విరమించుకున్నారని అన్నారు.దేశంలోని పుణ్య నదుల్లో పవిత్ర గోదావరి ముఖ్యమైందని, గంగా, కావేరి అనుసంధానంతో దేశానికి మంచి జరుగుతుందని వాజ్‌పేయ్ ప్రభుత్వానికి చెప్పానని అన్నారు. దానిపై ఎన్డీఏ ప్రభుత్వం సురేష్ ప్రభు అధ్యర్యంలో ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసిందన్నారు. ఏ పైనా శ్రద్ధ పెట్టిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేయాలన్న ప్రగాఢ ఆకాంక్షతోన పోలవరం నిర్మాణానికి సిద్ధపడ్డానని అన్నారు. అలాంటి ప్రాజెక్టును దుర్మార్గులు అహంకారంతో చేజేతులా నాశనం చేశారన్నారు..

194 టిఎంసీల నీటి సామర్థ్యంతో పోలవరం నిర్మాణం మొదలు పెట్టామన్నారు. మరో 200 టిఎంసిల నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 28.50 లక్షల మంది జనాభాకు మంచినీరు అందుతుందన్నారు. 23.50 లక్షల ఎకరాలను ఆయకట్టును స్థిరీకరించవచ్చున్నారు. 960 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలకు సమృద్ధిగా నీరు అందించటంతోపాటు, వాటర్ టూరిజం, అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లకు నీళ్లు అందించవచ్చున్నారు. ఎపికి పోలవరం లైఫ్‌లైన్‌అని..పెద్దఆస్తి అన్నారు. 5కోట్లప్రజల కలని ఆకల సాకార మయ్యే వేళ దుర్మార్గుల చేతిలో బలిపోయిం దన్నారు.

**టిడిపి హయాంలోనే పోలవరం పురోగతి:** తాను సిఎం అవుతూనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆలోచించానని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని కలిసి ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత కీలమైన 7 ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఎపిలో కలపాలని కేంద్రప్రభుత్వాన్నికోరారని అన్నారు. ఆ 7 మండలాలు రాకపోతే ప్రాజెక్టు పూర్తికాదని, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయలేను అని భావించానని అన్నారు. అందుకే ముంపు మండలాలను విలీనం చేస్తే తప్ప సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనని చెప్పానన్నారు. 7 మండలాలను ఎపిలో కలుపుతూ ఆర్డినెన్స్ జారీచేశారన్నారు. తెదేపా చిత్తశుద్ధికి , ఎన్డీఏ సహకారానికి ఇదే నిదర్శనమన్నారు. పాలనా పగ్గాలు చేపట్టాక అనేక సమస్యలున్నాయని, కానీ వాటిని అధిగమించి ప్రాజెక్టు నిర్మాణాన్ని 72శాతం పూర్తిచేశామన్నారు. రూ.11,537 కోట్లు ఖర్చుపెట్టామన్నారు. డిపిఆర్ -2 రూ.55,548 కోట్లకు సాంకేతిక కమిటీ ఆమోదం పొందేలా చేశామన్నారు. నెలకు రెండు పర్యాయాలు ప్రాజెక్టును తాను సందర్శించానని అన్నారు.

**వైఎస్ నిర్వాకంతో ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యం:** 2004లోరాజశేఖర్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రాజెక్టు నిర్మాణ పనులను మధుకాన్, శీనయ్య అండ్ కంపెనీకి కట్టబెట్టారని, 2009లో రెండు సంస్థల్ని రద్దు చేశారని, ప్రాజెక్టు హెడ్ వర్క్స్ పనులు నిర్లక్ష్యం చేశారన్నారు.. కేవలం కాలువల తవ్వకంపై దృష్టిపెట్టారన్నారు. రైతులకు , నిర్వాసితులకు రూపాయి పరిహారం ఇవ్వలేదన్నారు. పొరుగు రాష్ట్రాలతో ఏర్పడ్డ వివాదాలిను పరిష్కరించలేదన్నారు. 2004 నుంచి 2014 వరకు కేవలం 5శాతం పనులే జరిగాయన్నారు.

**జగన్ అడుగుపెట్టాక పోలవరంకు దుర్గతి:** ఈ సిఎం వచ్చీరాగానే రివర్స్ టెండరింగ్ అంటూ ప్రాజెక్టు వ్యయం తగ్గినస్తానని ఇన్ని వందల కోట్లు తగ్గాయని ప్రగల్బాలు పలికారని, అలా చేయవద్దని చెప్పినా వినలేదన్నారు.. పాత అనుభవాలను దృష్టిలోపెట్టుకుని ఆలోచించాలని చెప్పినా ఖాతరు చేయకుండా, మూర్ఖత్వంతో ముందుకెళ్లారని అన్నారు. పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థ పనితీరు సంతృప్తికరంగా ఉందని మార్చవద్దని 2019 ఆగస్టు 13న పోలవరం ప్రాజెక్టు అథారిటీ పిపిఏ చెప్పిందన్నారు. 2009లో వైఎస్ కాంట్రాక్టు సంస్థను మార్చటం వల్ల పనులు నిలిచిపోయాయని చెప్పిం దన్నారు. చివరకు ఒక దుర్మార్గుడి మూర్ఖత్వానికి పోలవరం బలైందన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వచ్చి చేరుతున్న వరద

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది.బ్యారేజ్ వద్ద 12 అడుగుల నీటి మట్టాన్ని నిలువ చేస్తూ అదనపు నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు,డెల్టా కాలువలకు పూర్తిగా నీటి సరఫరాని అధికారులు నిలిపివేసారు.అధికారులు ప్రకాశం బ్యారేజీ 50 గేట్లు ఆరు అడుగులు మేరకు ఎత్తివేసారు.20గేట్లను 5 అడుగులు మేరకు ఎత్తి 2,50,000 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసారు. ప్రకాశం బ్యారేజీ దిగువన ఉన్న లంకభూములను నదీ పరివాహక ప్రాంత అధికారులను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.ప్రకాశం బ్యారేజీకి నీరు విడుదలవుతున్న నేపథ్యంలో దిగువ లోతట్టు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం భద్రతా చర్యలు తీసుకుంది.ఇక కృష్ణా నది ఉప నది మున్నేరు వరద పెరుగుతూనే ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు.కృష్ణకు వరద వస్తున్న నేపథ్యంలో నదీ ఘాట్‌ల్లోకి ప్రజలను అనుమతించడం లేదు.భవానీ ఐ ల్యాండ్‌కు పర్యాటకులను అనుమతించడం లేదు.కృష్ణనది బ్యారేజీ ఎగువన ఏటూరు,కోడవటికల్లు, కాసర బాదా, రామన్నపేట సమీపంలో పొంగి ప్రవహిస్తుంది.ఈ తీరాలకు ప్రజలను అనుమతించడంలేదు.



నందిగామ శివారుల్లో అయితవరం వద్ద 65వ జాతీయ రహదారిపై పొంగి ప్రవహిస్తున్న మున్నేరు

# జాతీయ రహదారిపై ఇంకా వరద

≫ కృష్ణానది నీటి సముద్రంలోకి నీటి వదిలేసారు.దాదాపు అన్ని గేట్లు పూర్తిస్థాయిలో ఎత్తేసారు.అయితే మున్నేటి వరద ఉధృతి ఎగువ నుంచి వస్తున్న నీటితో ఇంకా భారీగానే కొనసాగుతుంది.అయితవరం వద్ద నీరు రోడ్డుపైన భారీగా నీటి పారుదల ఉంది.రోడ్డుపై నుంచి వరద నీరు భారీగా పెరుగుతుండటంతో వాహనాల రాకపోకలను నిలిపివేసారు.దీంతో విజయవాడ నుంచి హైదారాబాద్‌తో సహా తెలంగాణా ప్రాంతాలకు వెళ్ళే బస్సులు,భారీ వాహనాలన్ని కీసర వంతెన నిలిచిపోయాయి.ఇటు అయితవరం నుంచి నందిగామ వరకు వాహనాలు నిలిచిపోయాయి.వివిధ ప్రాంతాలనుంచి వచ్చే,వెళ్ళే విద్యార్థులు వాహనాల్లోనే ఉండి పోయారు.వారికి నందిగామ ఎంఎల్‌ఏ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వయంగా వైకాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సహాయక చర్యలు అందిస్తున్నారు.కొన్ని వాహనాలను మధిర మీదుగా తరలించే ఏర్పాట్లుచేసారు.అటువైపు నిలిచిన వాహనాలను కంచికచర్ల మీదుగా తెలంగాణా ప్రాంతాలకు మరలిస్తున్నారు,శుక్రవారం మున్నేటి వరద తగ్గుముఖం పడుతున్నప్పటికి వాహనాల రాకపోకలకు అనువగా లేదు,ఈ పరిస్థితులలో ఆర్టీసీ బస్సులను నందిగామ నుంచి విజయవాడ,హైదారాబాద్‌లకు మధిర రోడ్డు మీదుగా మళ్ళిస్తున్నారు.మధిర మీదుగా వాహనాలు వైరా రోడ్డు నుంచి చిల్లకల్లు చేరుకుని హైదారాబాద్‌కు వైపుకు వెళు_న్నాయి.మధిర నుంచే ఎర్రుపాలెం మీదుగాను, కంచికచర్ల మీదుగాను వాహనాలను మళ్ళిస్తున్నారు. కీసర దగ్గరనుంచి నందిగామకు వచ్చే వారిని కొత్త కంచల,ముప్పాళ్ళ దారిలో వాహనాల్లో తరలిస్తున్నారు.అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలకు వచ్చే వారిని జాతీయరహదారి అధీకృత సంస్థకు చెందిన ఉద్యోగులు టాక్టర్ క్రేన్‌పై దిగువ కీసర నుంచి అయితవరం శివారులకు తరలిస్తున్నారు.65వ జాతీయ రహదారిపై రాకపోకలు బంద్ అయినప్పటికి బస్సులు,కార్లు,ఆటోలను వేరే దారుల్లో వెళ్ళేందుకు పోలీసులు అనుమతిస్తున్నారు.లారీలు,ట్యాంకర్లు,ఇతర భారీ వాహనాలను మాత్రం నందిగామ,అటు కీసర దగ్గర నిలిపివేస్తున్నారు.జాతీయరహదారిపై మున్నేరు వరద పరిస్థితి ఇలా ఉంటే నందిగామ,గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలు నీటమునిగాయి.పట్టణంలోని శివారు ప్రాంతాల్లో మున్నేరు వాగునీరు చేరడంతో ఇళ్ళు నీట మునిగాయి.నందిగామ ఎంఎల్‌ఏ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స వ్యయంగా జాతీయ ప్రకృతి వైపరీత్యాలు.విపత్తుల సిబ్బందితో కలిసి సురక్షిత ప్రాంతాలకు పడవల్లోను.భుజాలపైన వేసుకుని తీసుకుని వచ్చారు. ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు రావడం తగ్గుతున్నందున జాతీయరహదారిపై ప్రవహాం ఈ సాయంత్రానికి తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు

**వాహనాల రాకపోకలకు అనుమతి**

హైదారాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై వరద ప్రవహిం తగ్గింది,మున్నేరు ఉపనదికి వరద ఉధృత్తి తగ్గడంతో అయితవరం దగ్గర ఆగిన వాహనాలను శుక్రవారం రాత్రి నుంచి పునరుద్ధరించారు. వరద తగ్గుముఖం పట్టడంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు.మొదట హైదారాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను అనుమతించారు.పోలీసులు దగ్గరుండి ఒక్కో వాహనాన్ని పంపిస్తున్నారు.

# వరదలకు భారీగా పంట నష్టం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎడతెరిపిలేని వానలు,గోదావరి ,కృష్ణా, ఎన్టీఆర్, ఉత్తరాంధ్ర జిల్లాలో భారీపంట నష్టం వాటిల్లింది.కోస్తాలోను,కృష్ణాజిల్లాలో భారీగా వారి నారుమళ్ళు దెబ్బతిన్నాయి.అరటితోటలు నీటి మునిగి ధ్వంసమయ్యాయి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలో పత్తి చేలు మొక్కదశలో వాననీటి మునిగి కుళ్ళిపోయాయి.పసుపు,జీడిమామిడితోటలకు తీరని నష్టమే వాటిల్లింది. అస్సలే గత నెలలో కురిసిన వానలకు భారీగా కూరగాయల పంటలు దెబ్బతింటే.ఈ సారి పూర్తి వాన నీట తడిచి తుడిచిపెట్టుకుని పోయాయి. మొట్ట ప్రాంతాల్లో పునాస పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.మొక్కజొన్న,కంది పంటల సాగుకు వరదలు నష్టం కలిగించాయి.కొన్ని చోట్ల నారు దశలో ఉన్న మిర్చితోటలు దెబ్బతిన్నాయి.గోదావరి వరద నీట మునిగి ఉభయగోదావరి జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.వాణిజ్య అవసరాల దృష్ట్యా సాగు చేస్తున్న మునగతోటలకు వానలు,వరద వల్ల భారీ నష్టం వాటిల్లింది.ఈ సీజన్‌లో విరివిగా కాపు అందుబాటులో ఉండే వంకాయ,బెండ తోటలు నష్టం వాటిల్లింది.తమలపాకు తోటలు అనుహ్యంగా దెబ్బతిన్నాయి.ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే వర్షాలు ఈ స్థాయిలో పంట నష్టం కలిగించడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.భారీ వరా ్షలు ఆక్వా రంగానికి తీరని నష్టం వాటిల్లింది.చేపలు,రొయ్యలు చెరువులు మునిగి ఏర్లును తలపించాయి.వాన వెలిసినా,వరద తగ్గినా ఆయా జిల్లాలో పంటల చేలన్ని చెరువులను తలిపిస్తున్నాయి.పలు చోట్ల వాగుల కట్టలు తెగడంతో ఆయకట్టులో ఉన్న ఆకుమడి దెబ్బతింది.వానలు వెలిసిన వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో అధికారులు పడ్డారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/07/23

| DAY - SINGAM SERIES Dr No:197 | DAY - KUIL SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 823175 | 1st Prize Rs.100000/- 184759 |
| 2nd Prize Rs.7000/- 38328 | 2nd Prize Rs.7000/- 27162 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08301 08880 24614 29641 42396 | 00108 05405 09952 34206 41698 |
| 44076 47962 55208 85482 99151 | 53620 63421 63832 70640 82930 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1543 1833 1990 2382 6559 6577 6662 | 0027 1801 2099 4287 4625 6037 7496 |
| 7421 8552 8949 | 8309 8966 9695 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3356 3652 4863 5152 5439 6721 8056 | 0002 1453 1745 2533 4533 5387 6969 |
| 9134 9382 9444 | 7328 7406 7579 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1704 2435 5053 6278 7852 9152 | 0001 1105 3130 4860 5860 7172 9397 |
| 0228 1791 2573 5261 6289 7980 9164 | 0082 1146 3290 4862 5921 7295 9428 |
| 0247 1804 2577 5391 6536 8019 9494 | 0208 1158 3365 4871 6019 7653 9429 |
| 0274 1831 2701 5495 6805 8037 9521 | 0256 1180 3430 4873 6085 7744 9465 |
| 0550 1877 2989 5506 6822 8050 9597 | 0337 1230 3674 4894 6201 7789 9488 |
| 0566 1883 3097 5626 6831 8213 9721 | 0411 1324 3810 4939 6205 7945 9585 |
| 0638 1959 3147 5759 6951 8262 9746 | 0659 1436 3983 5136 6288 7976 9689 |
| 0648 2004 3998 5764 6957 8420 9974 | 0786 1489 4149 5154 6459 8095 9691 |
| 0652 2050 4125 5812 7075 8465 9982 | 0788 1531 4214 5170 6518 8428 9751 |
| 0895 2124 4141 5883 7250 8486 9998 | 0789 1533 4217 5307 6548 8600 9886 |
| 0909 2175 4166 5939 7362 8488 | 0923 1908 4239 5325 6773 8812 |
| 1013 2177 4335 5990 7375 8513 | 0930 2536 4340 5379 6852 8983 |
| 1073 2304 4439 6003 7467 8699 | 1035 2665 4366 5428 6869 9064 |
| 1398 2320 4492 6046 7725 8963 | 1040 2969 4391 5489 6925 9344 |
| 1650 2370 4892 6132 7832 9147 | 1066 3071 4580 5711 7054 9345 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/07/23

| DAY - ROSA SERIES Dr No:197 | DAY - DEAR SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 549131 | 1st Prize Rs.100000/- 722786 |
| 2nd Prize Rs.7000/- 52416 | 2nd Prize Rs.7000/- 86702 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12902 31568 31852 45671 48867 | 26489 36133 50955 51186 60111 |
| 56686 56986 57036 64571 97153 | 66026 83502 87847 88743 98580 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0267 0316 2145 3532 3808 7233 7490 | 0659 1188 1213 2909 3941 4746 6902 |
| 7983 8088 9890 | 6934 7360 7619 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0585 1514 1565 2150 3451 3466 3685 | 0091 0261 0292 2014 2361 3202 5871 |
| 8569 9566 9923 | 5923 8776 9784 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0182 1622 3048 4961 6285 7511 9040 | 0274 1130 2602 4546 5846 6987 8835 |
| 0201 1650 3235 5102 6347 7574 9086 | 0328 1144 2661 4654 6003 7158 9176 |
| 0362 1676 3385 5149 6370 7658 9127 | 0339 1236 2683 4698 6164 7187 9309 |
| 0381 1928 3519 5368 6551 7682 9198 | 0419 1326 2740 4721 6169 7588 9347 |
| 0392 2280 3783 5442 6591 7707 9319 | 0424 1387 2795 4836 6188 7668 9379 |
| 0402 2303 3809 5545 6810 7744 9324 | 0538 1436 2821 4861 6252 7903 9540 |
| 0588 2365 3896 5622 6881 7771 9462 | 0540 1503 2970 4907 6311 8000 9626 |
| 0752 2443 4092 5674 6888 7945 9500 | 0550 1722 3099 5088 6390 8041 9840 |
| 0809 2500 4272 5930 6910 7981 9662 | 0601 1852 3233 5313 6391 8142 9900 |
| 1043 2580 4474 5976 6983 8072 9700 | 0610 1904 3273 5426 6484 8305 9917 |
| 1095 2652 4737 6093 7015 8157 | 0644 2088 3338 5482 6545 8499 |
| 1262 2666 4766 6112 7033 8458 | 0762 2111 3392 5655 6564 8508 |
| 1271 2842 4807 6133 7120 8472 | 1032 2330 3473 5666 6688 8710 |
| 1455 2876 4880 6235 7279 8486 | 1058 2416 3527 5687 6771 8734 |
| 1605 2998 4919 6242 7439 8645 | 1067 2583 3530 5712 6954 8811 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/07/23

| DAY - THANGAM SERIES Dr No:197 | DAY - VAIRAM SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.100000/- 239540 | 1st Prize Rs.50000/- 718462 |
| 2nd Prize Rs.7000/- 91846 | 2nd Prize Rs.7000/- 41687 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05728 08343 29840 57515 60485 | 05850 12722 20427 36060 47748 |
| 71705 72004 78530 98936 99370 | 49239 55203 69884 78309 91881 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0458 1763 2778 3171 3855 5304 6355 | 3475 3668 5405 6054 6428 8206 9423 |
| 6777 9065 9492 | 9524 9939 9963 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0079 1417 1505 3632 4061 5460 6274 | 0797 2931 3205 4270 5189 5767 7151 |
| 6723 8814 9132 | 7240 7270 8023 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1166 2492 4671 6205 7755 9283 | 0185 1783 3584 4920 6332 7500 8977 |
| 0069 1320 2516 4706 6250 7872 9387 | 0248 1835 3594 5122 6338 7611 9402 |
| 0178 1539 2634 4717 6276 7899 9445 | 0293 1886 3748 5523 6452 7676 9417 |
| 0250 1810 2876 5311 6788 8183 9528 | 0548 2226 3795 5534 6586 7693 9565 |
| 0432 1910 2990 5343 6849 8202 9694 | 0609 2232 3963 5695 7005 7826 9609 |
| 0532 1928 3279 5350 6897 8223 9701 | 0772 2466 4314 5714 7070 8178 9653 |
| 0594 2073 3483 5445 6941 8327 9716 | 1124 2498 4324 5787 7079 8275 9843 |
| 0628 2093 3666 5566 6958 8407 9908 | 1141 2607 4325 5912 7101 8298 9845 |
| 0631 2166 3727 5698 7000 8646 9926 | 1144 2794 4335 5920 7105 8342 9897 |
| 0690 2251 3777 5705 7027 8647 9956 | 1199 2913 4355 5963 7334 8474 9907 |
| 0725 2264 3899 5724 7306 8669 | 1262 3016 4446 5970 7342 8605 |
| 0760 2312 4082 5856 7326 8681 | 1354 3021 4578 6092 7351 8742 |
| 0787 2320 4091 5929 7410 8761 | 1423 3262 4598 6122 7359 8752 |
| 0975 2417 4284 5999 7620 8941 | 1759 3374 4762 6237 7434 8901 |
| 1022 2474 4542 6043 7668 9280 | 1774 3540 4869 6250 7445 8909 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:197 | DAY - MANI SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 234773 | 1st Prize Rs.50000/- 435281 |
| 2nd Prize Rs.7000/- 36688 | 2nd Prize Rs.7000/- 77619 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00941 26013 31367 63247 72045 | 08416 08778 14145 20401 40771 |
| 73120 73592 74438 76008 93318 | 48612 48827 77153 84852 88087 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1814 2054 2157 2396 2406 3562 4728 | 0527 0967 1841 2252 3273 5975 7535 |
| 8663 9324 9651 | 7752 8321 9529 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0329 1869 2737 3630 4167 5417 6595 | 2467 3041 3100 4771 7159 7706 8016 |
| 8686 8908 8952 | 8175 8511 8639 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 1808 3522 5264 6672 7888 9474 | 0067 1865 3634 5464 6586 7644 9337 |
| 0177 1972 3633 5299 6739 7900 9490 | 0220 1981 3688 5685 6612 7739 9375 |
| 0193 2131 3684 5330 6797 8134 9507 | 0308 2053 3790 5824 6694 7741 9415 |
| 0281 2236 3875 5409 6821 8167 9523 | 0341 2185 3857 5878 6789 7884 9530 |
| 0325 2282 3916 5424 6831 8178 9602 | 0614 2619 3938 5976 6885 8079 9669 |
| 0452 2332 3977 5449 7106 8191 9655 | 0646 2660 3948 6032 7053 8134 9708 |
| 0515 2415 4014 5602 7157 8214 9717 | 0703 2673 3993 6047 7200 8487 9732 |
| 0548 2474 4119 5692 7158 8318 9847 | 0810 2794 4119 6195 7292 8503 9750 |
| 0593 2823 4544 5964 7303 8366 9953 | 0858 2809 4340 6328 7313 8600 9974 |
| 0902 3018 4626 6025 7622 8402 9995 | 0948 2871 4364 6357 7324 8872 9990 |
| 0925 3111 4713 6267 7716 8455 | 1210 2948 4432 6406 7423 8894 |
| 0928 3281 4826 6356 7766 8462 | 1397 2962 4435 6417 7437 9066 |
| 1015 3322 4834 6508 7810 8512 | 1527 3130 4887 6428 7443 9173 |
| 1446 3343 5074 6587 7816 9064 | 1542 3164 4916 6479 7568 9185 |
| 1795 3446 5220 6629 7825 9326 | 1633 3411 5187 6559 7616 9203 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/07/23

| DAY - KUMARAN SERIES Dr No:197 | DAY - VISHNU SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.50000/- 923182 | 1st Prize Rs.50000/- 134848 |
| 2nd Prize Rs.7000/- 63890 | 2nd Prize Rs.7000/- 74427 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02123 03840 05363 31997 37086 | 29012 29721 31368 34867 74046 |
| 46188 49335 52180 79670 96632 | 74481 88533 90615 90724 96703 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0002 0309 1246 2311 2578 2980 4878 | 1638 3501 3607 5527 6337 6494 7116 |
| 5361 7631 8818 | 8490 8934 9340 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1268 2103 2171 3005 5278 6463 8682 | 1361 1819 2631 3872 4328 5769 6947 |
| 9114 9794 9942 | 7308 9149 9937 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0182 1897 3441 4843 6243 7138 8578 | 0016 1859 4106 5390 6566 7829 8833 |
| 0218 2048 3473 4849 6288 7246 8690 | 0050 1936 4433 5478 6606 7840 8899 |
| 0348 2072 3508 4856 6301 7313 8788 | 0131 2493 4491 5524 6734 7907 9018 |
| 0377 2114 3767 4953 6327 7609 9104 | 0252 2754 4584 5568 6795 7985 9141 |
| 0434 2152 3883 5105 6426 7667 9192 | 0678 3050 4586 5811 6942 7996 9297 |
| 0521 2419 3886 5122 6477 7781 9403 | 0737 3165 4658 5827 6968 8147 9432 |
| 0649 2435 4040 5126 6619 7874 9701 | 0758 3245 4668 5877 7128 8157 9475 |
| 0823 2662 4167 5189 6729 7912 9737 | 0777 3284 4702 5910 7145 8322 9542 |
| 0895 2885 4229 5198 6742 7913 9759 | 0853 3333 4752 5933 7197 8328 9555 |
| 1169 3000 4379 5337 6777 7988 9937 | 1136 3379 4799 5945 7276 8458 9846 |
| 1213 3013 4435 5613 6791 8069 | 1400 3672 4919 6189 7288 8539 |
| 1257 3027 4575 5727 6836 8252 | 1658 3769 4975 6213 7362 8568 |
| 1375 3076 4581 5891 6879 8354 | 1776 3818 4989 6326 7465 8741 |
| 1766 3159 4748 5972 6889 8446 | 1790 3820 5057 6401 7593 8750 |
| 1892 3287 4827 6073 6890 8501 | 1834 3863 5210 6565 7804 8816 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/07/23

| SWARNALAXMI SERIES Dr No:197 | DAY - LION SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 139834 | 1st Prize Rs.50000/- 816137 |
| 2nd Prize Rs.7000/- 52802 | 2nd Prize Rs.7000/- 62287 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17922 28286 39134 41431 52318 | 16771 27529 27867 38717 49149 |
| 63606 74641 74988 85531 96609 | 49681 62830 73962 84364 95496 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0562 1705 2058 2132 2444 3102 5623 | 0420 1622 2046 2452 2496 5013 6874 |
| 5766 7508 9239 | 6975 9483 9682 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0710 1385 2305 4547 5373 6011 7082 | 0117 0516 1082 4013 4679 4725 6597 |
| 7188 8397 8931 | 8260 9396 9433 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 2304 2795 4575 5359 7110 8792 | 0074 2176 3419 4636 6024 8111 9111 |
| 0260 2348 2980 4618 5540 7135 8802 | 0083 2316 3441 4683 6221 8115 9127 |
| 0606 2363 2987 4671 5611 7173 8868 | 0088 2619 3533 4767 6310 8185 9244 |
| 0624 2371 3376 4691 5645 7251 9458 | 0317 2638 3624 4878 6366 8190 9452 |
| 0941 2390 3552 4849 5704 7493 9742 | 0359 2685 3897 4923 6405 8213 9462 |
| 0960 2397 3661 4873 5723 7533 9787 | 0900 2700 3905 4926 6472 8285 9563 |
| 1067 2399 3664 4878 5956 7816 9864 | 1027 2762 3946 5128 6608 8456 9679 |
| 1093 2428 3738 4891 6009 7866 9900 | 1052 2767 4092 5228 6663 8493 9764 |
| 1096 2476 3812 4966 6041 7973 9996 | 1078 2863 4125 5280 6691 8555 9836 |
| 1283 2496 4007 4982 6497 7999 9997 | 1251 3003 4281 5329 6847 8589 9964 |
| 1367 2522 4022 5045 6600 8094 | 1295 3066 4320 5487 6891 8625 |
| 1499 2544 4027 5093 6767 8157 | 1460 3134 4345 5570 7084 8664 |
| 1919 2607 4090 5174 6932 8242 | 1581 3142 4402 5692 7102 8700 |
| 1978 2644 4128 5322 7005 8412 | 2098 3226 4423 5845 7581 8720 |
| 1993 2656 4330 5331 7064 8580 | 2164 3415 4463 6004 7635 8975 |



శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలుపుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

# వర్షాలు తగ్గుముఖం

≫చేస్తున్నారు.ప్రకృతి విపత్తుల నియంత్రణాధికారులు, సిబ్బంది ప్రారంభించారు.రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో అధికారులు ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు, ఇతరత్రా అవసరతలను అందిస్తోంది.రాష్ట్రంలో అల్పపీడనం బలహీనపడినందున వర్షాలు తగ్గుముఖం పట్టాయని,అక్కడక్కడ జల్లు వానలు కురిసే అవకాశం ఉందని విజయవాడ వాతావరణ శాఖాధికారి స్టెల్లా తెలిపారు.ఎన్టీఆర్ జిల్లాను అతాకుతలం చేసిన మున్నేరు. కట్టలేరు వరద తగ్గుముఖం పట్టింది.అయితవరం వద్ద జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు క్రమంగా తగ్గుతుంది.

# వరద ముప్పు తప్పదా?

≫శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది.

ఆధ్యాత్మిక నగరంగా విరాజిల్లుతున్న తిరుపతికి వరదముప్పు పొంచి వుందా!? భారీగా వరదలు వచ్చి ఊహించనిరీతిలో వర్షాలు కురిస్తే వరద నీరు ప్రవహించడానికి సరైన కాలువలు లేక ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పటికే నగరంలో చాలావరకు కాలనీల్లో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవతో నగరపాలక సంస్థ అధికారులు ప్రధాన మార్గాల్లో మురికినీటి కాలువల వెడల్పుచేయడం, వరదనీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. అయినా నగరంలో చాలావరకు కాలనీలు మురికికాల్వలు ఆక్రమణలకు గురవడం, కాల్వలపైనే అపార్టు మెంట్లు నిర్మించేయడం, చెరువులు,గుంటల ప్రాంతాల్లో కాలనీలు ఏర్పడి భవనాలు వెలిశాయి. దీంతో వరదనీరు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. రెండేళ్ళ క్రిందట తిరుపతినగరంలో కురిసిన భారీ వర్షాలకు పాత రేణిగుంటరోడ్డు, తిరుచానూరురోడ్డు, లక్ష్మీపురం కూడలి ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు మినీచెరువులుగా దర్శనమిచ్చాయి. వరదనీరు బయటకు వెళ్ళే అవకాశం లేక నిలచిపోవడం, వరదనీటి కాల్వలో ఓ ప్రైవేటు ఉద్యోగి కొట్టుకుపోవడం ,చివరకు మృతదేహంగా తేలడం వంటి దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంకా పలుప్రాంతాల్లో ఇళ్ళు గోడలు పడి ,నేలకూలిపోయాయి. సరిగ్గా పదేళ్ళక్రిందట తిరుపతి నగరంలో భారీగా కురిసిన వరదలకు నగరం జలమయంగా మారింది. రోడ్లు,కాలనీలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అప్పట్లోనే మురికినీటి కాల్వల ఆక్రమణలపై, వరదనీరు సక్రమంగా ప్రవహించేందుకు చర్యలు చేపట్టేప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాల్వల ఆక్రమణలు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. అయితే అవి కార్యరూపం దాల్చలేదు. వరదలొస్తే మాత్రం తిరుపతి నగరంలో పరిస్థితి ఏంటనేది ఇప్పుటు అన్ని వర్గాల్లోనూ ఆలోచన చేయాల్సి వస్తోంది. తిరుపతినగరంలో ప్రధానంగా శేషాచలంకొండల్లో తిరుమల అడవులపైనుంచి వచ్చే వరదనీరు కపిలతీర్థం నుండి తిరుపతి కెటిరోడ్డు, అన్నారావుకూడలి, ఖాదీకాలనీ, అక్కారాంపల్లి మీదుగా వెళ్ళేందుకు 60అడుగుల నీటికాల్వ ఉండేదని,ఆ కాల్వ ఇప్పుడు పూర్తిగా ఆక్రమణలకు గురై పోవడంతో వరదనీరు ప్రవహించలేని దుస్థితిలో ఉంది. తిరుపతినగరంలో దాదాపు 16చెరువులు పూర్తిగా కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయి పెద్దపెద్ద భవనాలు, అపార్టుమెం ట్లుగా మారిపోయాయి. వరదలు వస్తే తిరుపతి నగరం ముప్పుఉందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. నగరంలో డిఆర్‌మహల్‌రోడ్డు, ఆర్‌సిరోడ్డు, ఎంఆర్‌పల్లి, గాంధీరోడ్డు, బండ్లవీధి, కెటిరోడ్డు, ఏఐఆర్‌బైపాస్‌రోడ్డు, పెద్దకాపులేఔట్ , తాతయ్యగుంటకట్ట, తుడ కార్యాలయం వెనుక వైపు, ఇంకా లోతట్టు కాలనీలు వరదనీటికి గురయ్యే ప్రమాదం వుంది. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుచూపుతో కాల్వల ఆక్రమణలు తొలగించి వరదనీటి కాల్వలను వెడల్పుచేయడం, పూడికతీ యడం వంటి పనులు చేస్తే తప్ప వరదలొచ్చినా కాపాడుకోలేమని బిజెపి జిల్లా మీడియా సమన్వ యకర్త ఎం.సతీష్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

**29-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి

ఏకాదశి ఉ.08-17; జ్యేష్ఠ రా.08-30

వర్జ్యం లేదు

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మిథునం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వృత్తి వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** ఆర్థిక లాభాలుంటాయి. కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** విందు–వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. అనుకోని వార్తలు వింటారు. స్త్రీలకు శుభ యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథం. స్త్రీలకు బాగుంటుంది.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బిసిల అభ్యున్నతిపై చర్చకు తండ్రీకొడుకులు సిద్ధమేనా?

**అమరావతి, జులై 28, ప్రభాతవార్త ప్రతినిధి:** 'యువగళం' పేరుతో చంద్రబాబు తనయుడు లోకేష్ పెయిడ్ ఆర్టిస్టులతో కలిసి యాత్రలు చేయటం, కుల సంఘాల సమావేశాలు పెట్టి వాస్తవాలను వక్రీకరిస్తూ, అబద్ధాలు చెప్పటంతో తండ్రిని మించిన తనయుడుగా తయారయ్యారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని ఎపి భవన్‌లో వైకాపా ఎంపిలు నిర్వహించిన మీడియా సమావేశంలో మోపిదేవి మాట్లాడారు. చిరంజీవి అమర్నాధ్ కుటుంబాన్ని ప్రభుత్వం మానవతా దృక్పధంతో ఆదుకుందని, నిందితులను 24 గంటల్లోనే పోలీసులు కోర్టులో హాజరుపరిచారని అన్నారు. వాస్తవాలను వక్రీకరిస్తూ బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి ఏమీ అందలేదని చెప్పించే ప్రయత్నం లోకేష్ చేశారని అన్నారు. తెదేపా ఐదేళ్ల పాలనలో బిసిల అభ్యున్నతికి చంద్రబాబు చేసిన నిర్ణయాలు, ప్రస్తుత నాలుగేళ్ల సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాలపై చర్చలు వచ్చే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఒంగోలులో బిసి సమ్మేళనం పేరుతో సమావేశం పెట్టి రేపల్లె నియోజకవర్గంలో జరిగిన సంఘటనను ప్రస్తావించారనానరు. మే 16న ఉప్పాలవారిపాలెం గ్రామంలో చిరంజీవి అమర్నాధ్ దారుణహత్యకు గురయ్యాడని, ఇందుకు ప్రత్యేకించి రాజకీయ కారణాలు లేవని అన్నారు. అమర్నాధ్ మృతికి కారకులైన నలుగురిని కస్టడీలోకి తీసుకున్నారన్నారు. సంఘటన ఉదయం 5.30 గంటలకు జరిగితే 11 గంటలకల్లా ముగ్గురు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారని చెప్పారు. 17న కోర్టులో హాజరుపరిచారని, 20న నాల్గవ నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారని అన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థికసాయం 24 గంటల్లో బాధిత కుటుంబానికి అందించటం జరిగిందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే

### చంద్రబాబు, లోకేష్‌లకు ఎంపి మోపిదేవి సవాల్

### అమర్నాధ్ హత్యకేసులో పోలీసులు సత్వరమే స్పందించారు

### 24గంటల్లో నిందితులను కోర్టులో హాజరుపరిచారు

### బాధిత కుటుంబానికి ట్రైనింగ్ ఇప్పించి అబద్ధాలు మాట్లాడించారు

### సిఎం జగన్ నాలుగేళ్లపాలనలో బిసిల సంక్షేమానికి రూ.1,63,334 కోట్లు కేటాయింపు

తెదేపా బిసి సమ్మేళనానికి మృతుడు అమర్నాధ్ తల్లి, చెల్లితో పోలీసులు స్పందించలేదు.. నిందితులను అరెస్టు చేయలేదు, ఏ విధమైన సహకారం అందలేదు' అంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడించారని ధ్వజమెత్తారు. వాస్తవాలన్నీ రేపల్లె నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు ఆచార్య నాగార్జున వర్సిటీలో ఓ విద్యార్థిని అతిదారుణంగా మృతిచెందితే కనీసం తల్లిదండ్రులను కలుసుకునేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేని పరిస్థితి చంద్రబాబుది అని అన్నారు. బిసిలను ఉద్ధరిస్తున్నామని ఇష్టానుసారంగా లోకేష్ మాటాడారని, 2014 నుంచి 2019 వరకు తెదేపా అధికారంలో ఉన్నపుడు బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి చంద్ర



శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

బాబు తీసుకున్న నిర్ణయాలేంటి? అని ప్రశ్నించారు. జగన్ సిఎం అయ్యాక బిసిసామాజిక వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయాలను ఆధారాలతో సహా వివరిస్తున్నామన్నారు. రాజకీయపరంగా చూస్తే శాశ్వతగా ఒక బిసి కమిషన్ ఏర్పాటు, శాసన సభ స్పీకర్ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, కేబినేట్‌లో 45శాతం మంది బిసి సామాజిక వర్గానికి చెందిన మంత్రులున్నారని అన్నారు. రాజ్యసభ సీట్ల కోసం బేరాలు పెట్టటం చంద్రబాబు నైజమని అన్నారు. సిఎం జగన్ పార్టీ కోసం పని చేసిన బిసి సామాజిక వర్గాలకు చెందిన నలుగురు వ్యక్తులను రాజ్యసభలో ప్రవేశించే అవకాశం కల్పించారని మోపిదేవి అన్నారు. లోకసభలో వైకాపా ఎంపిల్లో ఆరుగురు బిసిసామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని, శాసనసభ్యులు 31 మంది, 12 మంది ఎమ్మెల్సీలు, 56 మంది బిసి కార్పొరేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మునిసిపల్ కార్పొరేషన్లలో 98, జడ్పీ చైర్మన్ల 9మంది ఉన్నారని తెలిపారు. జడ్పీటిసీలు 215 మంది, మేయర్లు 9 మంది బిసిలే అన్నారు. ఉద్యోగ నియామకాల్లో కూడ సచివాలయం ద్వారా సుమారు 1.50 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తేవాటిలో 60శాతం మంది బిసి సామాజిక వర్గాలకు చెందిన వారికి ఉద్యోగావకాశాలు లభించాయని అన్నారు. ఏనాడైనా ఇలాంటి నిర్ణయాలు చంద్రబాబుపాలనలోజరిగాయా?అంటూమోపిదేవి ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో డైరెక్టు, ఇన్‌డైరెక్టుగా రూ.1,63,334 కోట్లు వివిధ పథకాల ద్వారా బిసి సామాజిక వర్గాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని తెలిపారు. వీటిలో 30 శాతం అయినాచంద్రబాబు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.బడ్జెట్ కేటాయింపులో చూస్తే బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి ఐదేళ్లలో చంద్రబాబు కేటాయించింది రూ.16వేల కోట్లు మాత్రమే అని, అదే సిఎం జగన్ పాలనలో నాలుగేళ్లలో రూ.82 వేల కోట్లను బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించటం జరిగిందని గుర్తుచేశారు. మీరు ఎన్ని పాదయాత్రలు, విహారయాత్రలు చేసినా రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మేస్థితిలో లేరన్నారు.సిఎం జగన్ పాలనపై రాష్ట్ర ప్రజానీకం పూర్తి విశ్వాసంతో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న సంక్షేమపథకాలు, పాలనా సంస్కరణలపై ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని మోపిదేవి వ్యాఖ్యానించారు.

## వంగలపూడి అనితకు హైకోర్టులో ఊరట



**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగల పూడి అనితపై నందిగామ పోలీసులు దాఖలు చేసిన కేసులో ఊరట లభించింది. తనపై అనుచితంగా వార్తలు రాసి,సామాజిక మాధ్యమాల్లో పెట్టారంటూ నందిగామకు చెందిన ఒక పాత్రికేయుని ఇంటిముందు అనిత, మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్యతో కలిసి ధర్నా చేసారు.తానులేని సమయంలో అనిత, సౌమ్య తమ ఇంటిపై దాడి చేసి,తన కుటుంబ సభ్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ ఆ పాత్రికేయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిగామటౌన్ సిఐ హనీఫ్ నాన్‌బెయిలబుల్ ఐపిసీ సెక్షన్లతో కేసు నమోదు చేసారు. దీనిపై అనిత హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసును విచారించిన హైకోర్టు అనితపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని నందిగామ పోలీసులను ఆదేశించింది. 41ఏ ఆర్‌సీసీ కింద నోటీసులు జారీ చేసిన తరువాత విచారణ జరపాలని ఆదేశించింది.

## రిజర్వు ఫారెస్ట్ భూములను ఇళ్ల స్థలాలకు కేటాయించడంపై హైకోర్టు ఆక్షేపణ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** రిజర్వుఫారెస్ట్ పరిధిలోని కొండ ప్రాంతానికి చెందిన 40 ఎకరాలను నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం కింద గృహాలు నిర్మించేందుకు నెల్లూరుజిల్లా దగదర్తి తహసీల్దార్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు అప్పగించడాన్ని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది.ఈ భూమి విషయంలో యథాతథస్థితి పాటించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. పూర్తి వివరాలు సమర్పించాలని రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి,నెల్లూరు జిల్లా కలెక్టర్, కావలి ఆర్డీవో,దగదర్తి తహసీల్దార్, ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్, నెల్లూరు జిల్లా అటవీశాఖాధికారి, ఏపీ గృహ నిర్మాణ సంస్థ కావలి కార్యనిర్వహణ ఇంజినీర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు2కు వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏవీ శేషసాయి,జస్టిస్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.

## జప్తు చేసిన అగ్రిగోల్డు ఆస్తులపై విచారణ 31కి వాయిదా

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ ఆస్తుల జప్తు వివాదంపై ఏపీ హైకోర్టు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ తరపున అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ ఈ కేసులో వాదనలను పూర్తి చేసారు. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వం విధి అన్నారు. ఏపీ డిపాజిటర్ల రక్షణచట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం,సీఐడీ ఆస్తులను జప్తు చేసాయన్నారు.ఆ ఆస్తులనే పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈడీ జప్తు చేయడం సరికాదన్నారు.డిపాజిటర్లుకు సొమ్ము తొలిగించడంకోసం జప్తుచేసిన ఆస్తులపై ప్రథమ హక్కు రాష్ట్రానికే ఉంటుంద న్నారు. అగ్రిగోల్డ్‌కు రూ.20వేల లోపు సొమ్ము చెల్లించిన డిపాజిటర్లుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.900కోట్లు చెల్లించిందన్నారు.డిపాజిటర్ల ప్రయోజనాలు కాపాడేందుకు పీఎంఎల్‌ఏ.దివాలా చట్టంలో నిబంధనలు లేవన్నారు.డిపాజిటర్ల రక్షణ చట్టం కింద సీఐడీ చేసిన జప్తు చెల్లుబాటు అవుతుందన్నారు.ఏజీ వాదనలను పూర్తి చేయడంతో ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడీ) తరపు న్యాయవాది వాదనల కోసం విచారణను ఈనెల31వతేదీకి హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ఉత్తర్వులు ఇచ్చారు.

## ఇద్దరు ఉన్నతాధికారులకు హైకోర్టు నోటీసులు జారీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులను అమ్మఒడికి తరలించడం చట్టవిరుద్ధమంటూ దాఖలైన కేసులో ఇద్దరు ఉన్నతాధికారులకు ఏపీ హైకోర్టు నోటసులు జారీ చేసింది.విజయనగరం జిల్లా కురుపాంలో జరిగిన అమ్మఒడి సభకు విద్యార్థులను భారీగా తరలించారని ఆరోపిస్తూ న్యాయివాది జడ శ్రావణ్‌కుమార్ పిటిషన్‌దాఖలు చేసారు.విద్యార్థుల విషయంలో అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని పిటిషనర్ తరపున్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ కోర్టు దృష్టికి తీసుకువెళ్ళారు. జడ శ్రావణ్‌కుమార్ వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం స్పందిస్తూ విద్యార్థులను రాజకీయసభలకు తరలించడం చట్టవిరుద్ధమని వ్యాఖ్యానించింది.ఈ మేరకు ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్,హోంశాఖ కార్యదర్శికి హైకోర్టు నోటీసులను జారీచేసింది. తదుపరి విచారణను నాలుగువారాలకు హైకోర్టు వాయిదా వేసింది.అయితే ఈ అంశంపై విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.అమ్మఒడి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమన్నారు. ఈ సభకు విద్యార్థులు,తల్లిదండ్రుల రావడం తప్పు కాదని భావిస్తున్నామన్నారు.ఇది రాజకీయ సభ కాదని కోర్టుకు వివరిస్తామని తెలిపారు.విద్యార్థులు,వారి తల్లిదండ్రుల రాకపై న్యాయస్థానం సూచనలు ఇస్తే పాటిస్తామన్నారు.

## పలువురు ఐఎఎస్ అధికారుల బదలీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారులను బదలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.వీరిలో పలువురిని ఆయా ప్రభుత్వరంగ సంస్థల్లో నియమించింది. ఉద్యానశాఖ డైరెక్టర్ గంధం చంద్రుడు, గ్రామ,వార్డు సచివాలయం అసిస్టెంట్ డైరెక్టరుగా ఉన్న హెచ్ఎం ధాన్యచంద్ర, సీసీఎల్‌ఏ జాయింట్ సెక్రటరీగా నిశాంతిని, అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపూర్,నంద్యాల జెసీగా రాహుల్‌కుమార్‌రెడ్డి, కేఆర్‌పురం ఐటీడీఏ పీవోగా సూర్యతేజలను నియమించింది.ఎస్ఎస్ శ్రీధర్‌ను జీఏడీకి రిపోర్టు చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.గత కొద్దినెలలుగా ప్రభుత్వం ఐఎఎస్ అధికారులను బదలీ చేస్తుంది.ఆయా విభాగాల్లో అధికారులను సర్దుబాటు చేస్తోంది.పార్వతీపురం మన్యంజిల్లా జెసీగా ఆర్.గోవిందరావు,అన్నమయ్య జిల్లా జెసీగా పర్మాన్ అహ్మద్‌ఖాన్, వెనుకబడిన తరగతుల ఆర్థిక కార్పొరేషన్‌కు వీసీ.ఎండీ క్రిస్టికిశోర్,ఏపీ భవన్ అదనపు రెసిడెంట్ కమీషనర్‌గా హిమాన్షు కౌశిక్,కర్నూలు మున్సిపల్ కమీషనర్‌గా ఎ.భర్గవ్ తేజ, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ డైరెక్టర్‌గా వి.ఆంజనేయులు, స్వామిత్వ స్పెషల్ కమీషనర్‌గా ఎ.సిరి,ఆయుష్ కమీషనర్‌గా ఎస్‌బిఆర్‌కుమార్‌లకు బాధ్యతలు అప్పగించారు.రాష్ట్రంలోని 13 కొత్త జిల్లాల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (కోనేరు రంగారావు కమిటీ) పోస్టులను నూతనంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి,కాకినాడ, కోనసీమ,ఏలూరు, ఎన్టీఆర్ ,బాపట్ల.పల్నాడు,తిరుపతి,అన్నమయ్య, శ్రీసత్యసాయి, నంద్యాల జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పోస్టులు ఉంటాయి. కొత్తగా ఏర్పడిన తాడేపల్లి గూడెం రెవెన్యూ డివిజన్‌కు 17, ఒంగోలు, అనంతపురం, నంద్యాల, చిత్తూరు, మచిలీపట్టణం సౌత్, విజయనగరం, ఏలూరు రూరల్ మండలాలకు అవసరాలకు తగినట్లుగా 77పోస్టులను కొత్తగా మంజూరు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## రాష్ట్రంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు

### పలు రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు..

**గుంతకల్లు రైల్వే, జులై 28 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం పనుల నేపథ్యంలో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరొకిన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు డివిజన్ పరిధిలోని గుంటూరు-నంద్యాల సెక్షన్‌లోని శావల్యపురం-వినుకొండ-చీకటిగల పాలెం రైల్వే స్టేషన్ల మధ్య 16.91 కిలోమీటర్ల మేర యుద్ధ ప్రాతిపాదికన చేపట్టిన డబ్లింగ్ రైలు మార్గం ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకున్నాయి. **రద్దు చేసిన రైళ్లు :** గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు రెండు వరకు రద్దు చేశారు. ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227ఎక్స్‌ప్రెస్ ఆగస్టు3 వరకు, గుంటూరునుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31నుంచి ఆగస్టు 2వరకు కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్ ఆగస్టు1 నుంచి3 వరకు, కాచిగూడ-మెదక్-కాచిగూడలమధ్యతిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 1 నుంచి 3 వరకు,గుంటూరు- సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 31నుంచి ఆగస్టు 2వరకు రద్దు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం.48/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 25.07.2023
విశాఖపట్నం, జిల్లా కోర్టు ప్రాంగణంలో లేడీ బార్ అసోసియేషన్ బిల్డింగ్‌ను పటిష్టపరచుట మరియు మెట్ల యొక్క పునర్నిర్మాణం. అంచనా మొత్తం: రూ.8.00 లక్షలు, బిడ్స్ ఆన్‌లైన్ జారీ కొరకు తేది: 02.08.2023న మ.3.00 గం. నుండి 17.08.2023న మ.3.30 గం. వరకు. వివరాలకు దర్శించండి: http://www.apeprocurement.gov.in
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం @ అనకాపల్లి
DIPR.No.10393/CL/Advt/1/1/2022-23, తేది: 28.07.2023

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Short Tender Notice No:24/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 7)
And
Short Tender Notice No:25/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 27-07-2023 (Sl No.1 to 5)

| | | | |
|---|---|---|---|
| 01 | No. of Works | : 07 Ns (Seven) | 05 Nos (Five) |
| 02 | Value of Works (ECV) | : Rs.5,28,41,162/- | Rs.6,70,19,916/- |
| 03 | Downloading Starting Date | : 28-07-2023 @ 11.00 PM | 31-07-2023 @ 11.00 PM |
| 04 | Downloading End Date | : 04-08-2023 @ 02.30 PM | 07-08-2023 @ 02.30 PM |
| 05 | Last date of Submission of bid | : 04-08-2023 @ 03.00 PM | 07-08-2023 @ 03.00 PM |
| 06 | Date of Opening Tenders | : 04-08-2023 @ 03.30 PM | 07-08-2023 @ 03.30 PM |
| 07 | Date of Opening CQ (Commercial Bid) | : --- | 08-08-2023 @ 03.00 PM |
| 08 | Date of TQ opening date & Time | : 07-08-2023@ 03.00 PM | 09-08-2023 @ 03.00 PM |

Further Details at http://www.apeprocurement.gov.in, O/o the Executive Engineer - VII, GVMC. For Commissioner, GVMC



## టిటిడి ట్రస్టులకు రూ.30లక్షలు విరాళాలు

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11 ట్రస్టులకు దాతలు విరాళాలందిస్తుంటారు. శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి దాతలు 30లక్షలు రూపాయలు విలువైన చెక్కులను పలు ట్రస్టులకు అందజేశారు. బెంగళూరుకు చెందిన దాతలు మంజునాథరెడ్డి, కృష్ణారెడ్డి కలసి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు 20లక్షలు రూపాయలు,బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి ఆనంద్‌కుమార్ 10లక్షలు రూపాయలు విరాళాల చెక్కులను అందించారు.



## ఆగస్టు 1న కోడందరామాలయంలో అష్టోత్తర శత కలశాభిషేకం

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో ఆగస్టు 1వతేదీ మంగళవారం అష్టోత్తరశతకలశాభిషేకం జరగనుంది. శ్రావణపౌర్ణమి సందర్భంగా ఈ సేవ నిర్వహిస్తున్నారు. అదేరోజు సాయంత్రం 5.30గంటలకు సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపు ఉంటుంది. అనంతరం అక్కడ నుంచి రామచంద్రపుష్కరిణికి తీసుకెళ్ళి ఆస్థానం చేపడతారు. పుష్కరిణి హారతి ఇస్తారు.



## ఆగస్టు 27నుండి వెంకన్న పవిత్రోత్సవాలు

**తిరుమల,జులై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు,అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరిగినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు పవిత్రోత్సవాలు నిర్వహించడం పరిపాటి. ఆగస్టు 27వతేదీ నుంచి 29వతేదీ వరకు మూడురోజులుపాటు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ పవిత్రోత్సవాల్లో మలయప్పస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా విశేష స్నపనతిరుమంజనం, పవిత్ర సమర్పణ చేపడతారు. ఇందుకు 26వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది.

**ఆగస్టులో రెండు గరుడసేవలు:** తిరుమల తిరుపతి దేవస్థానం గత ఐదేళ్ళ నుంచి ప్రతినెలా పౌర్ణమి రోజు ఘడియల్లో గరుడసేవ నిర్వహించి భక్తులకు మోక్షం కలిగిస్తున్నారు. ఇప్పుడు రానున్న ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరుమలలో టిటిడి అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే అదేనెలలో 21వతేదీ సోమవారం గరుడపంచమిపురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు.



వాసవి అమ్మవారి అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

## మేఘవరం సముద్రతీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం పాత మేఘవరం సముద్రతీరానికి గురువారం సాయంకాలం భారీ నీలి తిమింగలం తుపాన్‌కి కొట్టుకు వచ్చింది. తుపాన్ ప్రభావంతో ఎగిసి పడుతున్న పెద్దపెద్ద కెరటాలకు 32.5 అడుగుల పొడవు గల తిమింగలం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. సుమారు 5 టన్నుల బరువు ఉంటుందని స్థానిక మత్స్యకారులు అంచనా వేశారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ ప్రతినిధి పరపటి శ్రీనివాస్‌రెడ్డి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు టెక్కలి రేంజ్ అటవీ సిబ్బంది శుక్రవారం మేఘవరం సముద్రతీరానికి చేరుకుని కొట్టుకు వచ్చిన తిమింగలం పరిశీలించారు. దీని కొలతలు బట్టి చూస్తే ఇది పిల్ల తిమింగలంగా భావిస్తున్నామని చెప్పారు. ఇటువంటి జీవులు మన బంగాళాఖాతంలో అరుదుగా కనిపిస్తాయని, ఎక్కువగా నార్త్ అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాలలో సంచరిస్తాయని అన్నారు. అయితే ఇవి గుంపులుగుంపులుగా సంచరిస్తుంటాయని ఈ తిమింగలం సముద్రంలో చనిపోయి కొట్టుకు వచ్చిందా, ఒడ్డుకుచేరి చనిపోయిందా పోస్టుమార్టం ద్వారా తెలుస్తుందని అటవీశాఖ అధికారులు అన్నారు. ఇదిలా ఉండగా పాత మేఘవరం సముద్రతీరానికి కొట్టుకు వచ్చిందని వార్త తెలియడంతో పరిసర గ్రామాల ప్రజలు వేలాది మంది మేఘవరం సముద్ర తీరానికి వెళ్లి తిమింగలాన్ని తిలకించారు. మరికొందరు ఉత్సాహంగా మృతిచెందిన ఆ తిమింగలం పక్కన నిలబడి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు.



## దేశంలోనే మొదటి సారి ఏరియల్ సర్వే ఘనత జగన్మోహన్‌రెడ్డిదే!

### ఐఐటిటి విద్యార్థులకు ఒక్కరోజు శిక్షణ

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** భారత దేశంలోని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ రోషన్ శ్రీవాత్సవ్ వివరించారు. శుక్రవారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదట సర్వే నిర్వహణకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనుమతించడం ఆయన సాంకేతిక పరిజ్ఞానంపైగల అవగాహనకు నిదర్శనమని అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న 'శాశ్వత భూహక్కు రక్షణ' పథకంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా ఖచ్చితమైన సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయన మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వే అసోసియేట్స్ డైరెక్టర్ బివి రెడ్డి పిలుపు మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ మ్యాపింగ్ ఏరియల్ సర్వేపై ఐఐటిటి విద్యార్థులు పట్టు సాధించాలని పిలుపు నిచ్చారు. తిరుపతిలో ఏరియల్ సర్వేకు సంబంధించి బివిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించటమే కాకుండా విలేకరులకు సర్వే ప్రాధాన్యతను వివరించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**నూతన ఆవిష్కరణలకు తిరుపతి ఐఐటిటి శ్రీకారం:** భారత ప్రభుత్వం చేపట్టిన ఏరియల్ సర్వే,మ్యాపింగ్, ల్యాడర్ తదితర వాటిపై విద్యార్థులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. తిరుపతి ఐఐటిటి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ సహకారంతో డైరెక్టర్ కె.ఎస్. సత్యనారాయణ అభ్యర్థన మేరకు అర్వేఅసోసియేట్స్ సంస్థ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బివి రెడ్డి వివరించారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత ఖచ్చితత్వంతో మొట్టమొదటిగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఐఐటిటి విద్యార్థులకు స్వయంగా భూసర్వే చేస్తున్నట్లు వివరించారు.ఈ భూ సర్వేలో అత్యంత ఆధునాతన టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న సర్వేను తమ విద్యార్థులకు స్వయంగా చూపించి వారికి అవగాహన కల్పించాలని ఐఐటిటి డైరెక్టర్ సత్యనారాయణ కోరటంతో విద్యార్థులకు కోసం ఒక రోజు శిక్షణ నిర్వహిస్తున్నట్లు వివ రించారు. విద్యార్థులకు నేరుగా విద్యార్థులకు సర్వేవిధానాన్ని వాడుతున్న పరి కరాలను గురించి చెప్పటం ద్వారా విద్యార్థులు ఎంతో పట్టు సాధించగలరని ఆశిస్తున్నట్లు వివరించారు. గతంలో రోజుల తరబడి సర్వేలు చేసేవారని ప్రస్తుతం కొత్త టెక్నాలజీతో ప్రాంతాలకు ప్రాంతాలను గంటల్లోనే సర్వే చేస్తు న్నామని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఐఐటి తిరుపతి నవ విష్కార్ ఐ హబ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంస్థ డైరెక్టర్ రోషన్ శ్రీ వాత్సవ సంస్థ గురించి ఆన్‌లైన్ ద్వారా వివరించారు.

**నూతన ఆవిష్కరణలకు డైరెక్టర్ చొరవ:** తిరుపతి ఐఐటిటి ని ఏర్పేడు వద్ద ఏర్పాటు చేయ టమే కాకుండా పూర్తి స్థాయిలో సదుపా యాల కల్పన బోదనా సామగ్రిని భవనాలను రూపొందించిన డైరెక్టర్ సత్యనారాయణ నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతు న్నారు.అంది వచ్చే ప్రతి అవకాశాన్ని విద్యార్థులకు అందించుటకు తద్వారా విశేష స్పందన కల్పించి భారత దేశంలోని ఐఐటిల జాబితాల్లో తిరుపతి ఐఐటికి సాధించుటకు ఆహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇప్పటికే అడ్మిషన్లలో తమదైన శైలిలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి తమ సంస్థ ప్రాధాన్యతను ఎంతో మందికి అందించారన్నారు. ప్రస్తుతం భూఏరియల్ సర్వేకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే డైరెక్టర్ సత్యనారాయణ రావు తమ విద్యార్థులకు అవగాహనకు సంస్థను ఆహ్వానించటం సంస్థ ప్రగతికి ఆయన చేపడుతున్న కృషికి నిదర్శనం. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు మురళీకృష్ణ,రామకృష్ణగోర్తి, పంచాక్షరమ్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి: ఎఎన్‌యు విద్యార్థుల శాంతిర్యాలీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై28, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరుగుతున్న వివిధ ఆకృత్యాలపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు, పరిశోధకులు శుక్రవారం శాంతిర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలియజేశారు. వర్సిటీలోని గాంధీ విగ్రహంనుంచి జాతీయ రహదారిపై ఉన్న మెయిన్ గేట్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సుమారు 600మంది విద్యార్థులు మణిపూర్‌లో మహిళలను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని, సేవ్ ఇండియా-సేవ్ డెమోక్రసీ- సేవ్ మణిపూర్- ప్రొటెక్ట్ వుమెన్ అంటూ నినదించారు. అనంతరం విద్యార్థి, పరిశోధకులు బి.హర్ష, పావన మూర్తి, కోటియాదవ్, పి.అభిషేక్ తదితరులు మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న ఆదిపత్య పోరు అక్కడ నివసించే ఒక వర్గంపై దాడిచేసి వారిని అమానవీయంగా హింసిస్తుండటం బాధాకరమన్నారు. దేశంలో జరుగుతున్న ఇంటువంటి సంఘటనలతో భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రపంచదేశాల ముందు తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలను నడిరోడ్డుపై వివస్త్రలను చేసి ఊరేగించడం, వారిని శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధించడం ఆపై హత్యలు గావించడం కడు శోచనీయమని వాపోయారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా మిగులుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లాలంటే ఇలాంటి అఘాయిత్యాలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించి అక్కడి బాధితులుగా వారికి ప్రత్యేక ఏర్పాట్లుచేసి సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని ఈ సందర్భంగా కోరారు. మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యాలు చేసిన వారినికఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.మణిపూర్ ఘటనలపై కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు, పార్టీలు, మహిళా సంఘాలు, మహిళా కమిషన్లు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు కోరారు.



ఎఎన్‌యు వద్ద శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి, పరిశోధక సంఘాల నాయకులు

## భక్తులు పరిమితం:సుదర్శనం

**శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం భక్తులు పరిమితంగా ఉన్నారు.అధికారులుఅందించిన సమాచారంమేరకు సుమారు 20వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.దాంతో వచ్చిన ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నారు. శుక్రవారం ఇక్కడ వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారుచీర వజ్రవైఢూర్యాలు పొదిగిన కిరీటం ప్రత్యేక అలంకారంగా దర్శనమిచ్చింది. కాగా బెంగుళూరు కు చెందిన అమృతవస్తు నిర్మాణాలసంస్థఅధినేత రాజ సుధాకర్‌బాబు రూ.5.7 లక్షల విలువచేసే బంగారు పొదిగిన రుద్రాక్షల హారాన్ని బహూ కరించారు.ఇక రాహుకేతుదోష నివారణ పూజలు పరిమితంగా జరిగాయి. 2067 పూజలు జరుగగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 15 జరిగాయి, స్వామి అమ్మవార్ల అభిషేకాలు 45 జరిగినట్లు ఆలయాధికారులు ప్రకటించారు.

**వాసవి అమ్మవారికి అష్టలక్ష్మీ అష్టోత్రం పూజలు:** శ్రీకాళహస్తి లోని బజారువీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అధిక శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ప్రతి శుక్రవారం ఇక్కడ ఒక్కొక్క రకం పూజలు నిర్వహిస్తున్నారు. రెండవ శుక్రవారం లక్ష్మీనారాయణ విగ్రహాలు, అష్టలక్ష్మీ విగ్రహాలను ఏర్పాటు చేసి అష్టలక్ష్మీఅష్టోత్రం పూజలను నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్టుకు ప్రత్యేక అలంకారాలతో కన్నులుమిరుమిట్లు కల్గునట్లు అలంకారం చేసారు. సాయంత్రం ఆలయంలో సుమారు 100 మంది ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్ని అష్టోత్రం పూజలు నిర్వహించారు.ఏర్పాట్లను దేవస్థానం పాలక మండలి, వాసవి మహిళా మండలి, వాసవి సేవకులు,వాసవి యువసేన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పలువురికి అన్నదానం నిర్వహించారు.

29-7Pg4 :Layout 1 1/1/02 6:31 AM Page 1



వార్త


వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

-హెర్బర్ట్ హూవర్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడటానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న వానలు, వరదలతోపాటు సీజనల్‌గా వచ్చే వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు పొంచి ఉన్నాయని పాలక పెద్దలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల రకరకాల వ్యాధులతోపాటు డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి జ్వరాలు వ్యాపించే అవకాశాలున్నట్లు వైద్యులు కూడా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ప్రజలకు కనీస ఆరోగ్యవసతులు కల్పించే విషయంలో అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ అంతగా శ్రద్ధచూపడం లేదేమోననిపిస్తున్నది. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ అందరికి వైద్యసదుపాయం అందించలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ వైద్యరంగానికి నిధులు కేటాయించడంలో కానీ మౌలికవసతులు కల్పించడంలో కానీ విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. ఇక వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా అధికారగణం విఫలమవుతున్నదేమోననిపిస్తున్నది. పొగ తాగడంవల్ల యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదలే సిగరెట్ పొగను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారిన పడి ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తులు, కేన్సర్ వంటి రోగాలు విజృంభించిపోతున్నాయి. పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇందులో ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడం. అలాని పొగాకు ఉత్పతుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. చట్టాలు చేసేముందు సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు అసలు చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏనాడో చట్టం చేసింది. ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టి పీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. ఊపిరితిత్తుల కేన్సర్ మరెన్నో రోగాలకు ఈ మద్యం, ధూమపానం కేంద్ర బిందువు అని వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ఆదాయం కోసం మద్యాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు ధూమపానం విషయంలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారే కానీ అవి ఆచరణలో చూపలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్లమందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో 4వేల800 ప్రమాదకర విష వాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఏనాడో పొగాకును పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. బీడీ కట్టల మీద భయం గొలిపే పుర్రెబొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. క్రమేణా పొగాకును నిషేధిస్తామని ప్రకటించారు. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది బీడీకార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయింది. జీవనోపాధి కోల్పోతున్నామని అప్పట్లో ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరు ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్థిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, బీడీఆకుల కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల ఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. దీనికి తోడు చట్టం అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం లేదు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. పొగాకు ఉత్పత్తులు, అమ్మకాలు వ్యాపారాలపై ప్రత్యేక్షంగా, పరోక్షంగా కొన్ని కోట్ల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అంతేకానీ కాగితాల మీద చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.

కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.



జాన్ టేలర్

ఒక జాతి బలం, ప్రగతి ఆ జాతి యువత తెలివి తేటల మీద, సౌశీల్యం మీద ఆధారపడి ఉంటాయి.



హావెస్

# మిస్టరీగా మిగులుతున్న మిస్సింగ్ కేసులు!

**కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా, ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్‌ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగా తెలుస్తుంది.**

దామెర్ల సాయిబాబా

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల్లో దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా పెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టంకూడా లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలోనే గతమూడేళ్లలో పదిలక్షల అరవైఒక్క వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్ర బుధవారం రాజ్యసభలో వెల్లడించారు. ఎన్‌సిపిఎంపి ఫౌజియాఖాన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరోగణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్ల కాలంలో రెండులక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019 నుంచి 2021 వరకు 34వేల495 మంది మహిళలు ఎనిమిదివేల 66 మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఆ మూడేళ్లలో 22వేల 278మంది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల పద్దెనిమిది మంది బాలికలు మిస్సయినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇదేకాదు అంతకుముందు నుంచి కూడా ఈఅదృశ్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-19 మధ్య బాలల అదృశ్య ఘటనలు పదహారుశాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే పోలీసువర్గాలు మాత్రం ఈ అంకెలను అంగీకరించడం లేదు. మొన్న కేంద్రమంత్రి రాజ్యసభలో వెల్లడించిన వివరాలను విబేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఎవరు ఏమన్నా ఈ అదృశ్యాల సంఖ్య అంతకంతకు పెరిగిపో తున్నదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు రకరకాల కారణాలు ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైన ఫలితం ఉంటుందనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే అంతగా పట్టించుకోరనే విమర్శలు కూడాఉన్నాయి. ఇది పోలీసులకు ఇబ్బందికర పరిస్థితే. అదృ శ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు తెలుగురాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లలో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమంలో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు పిండప్రదానాలు చేస్తుంటారు. ఇంకొందరు పెద్దలో, ప్రముఖులను గుర్తుంచుకొని వర్థంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలుపెట్టి వారు చేసిన సేవలను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి, ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగివస్తారో, రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసికక్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు తెలుగురాష్ట్రాల్లో యేటా వేలాదిమంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నారు. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు

## ఒక్క మాట

చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం, ఎన్నోకేసులు అసలు పోలీసులదృష్టికే రాకుండా పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఆ అదృశ్యం అటునుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకుగురి చేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొన్నిప్రాంతాల్లో ముందుకు రావడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందనే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్నసంఘటనలు కోకొల్లలు. యువతిపోయి తిరిగి వచ్చినా, వివాహం, తదితర విషయాల్లో సమస్యలు ఎదురవుతాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు. ఇలా ఎన్నోకేసులు నమోదు కావడం లేదు. అయితే నమోదు అయిన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యావీటిపై దృష్టి సారించలేక పోతున్నారు. అసలే సిబ్బంది కొరతతోఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి వివిపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడం లేదు. అయితే వివిపిలోలేక వారి కుటుంబ సభ్యులు మిస్స్ అయినప్పుడు అప్పుడు మాత్రంకొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నట్టు కన్పించినా అంతగా ఫలితాలు రావడంలేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనువడు వికాస్ గతంలో అదృశ్య మైన కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ ఫలితం లేకుండాపోయింది. ట్రాన్స్ పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆయన కుటుంబసభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి పోలీసు అధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకీలేదు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికిఉన్నాడో లేడో చెప్పలేరు. హిందూసంప్రదాయం ప్రకారం కర్మకాండలు నిర్వహించాలో లేదో తెలియదు. ముత్తయిదువుగా ఉండాలో లేదోతెలియని అయోమయం. ఏ శుభకార్యాలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండురోజులు కాదు, వారం కాదు సంవత్సరాల తరబడి వేలాదికుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికి సంబంధించి వారసత్వ హక్కులు ధృవీకరణ పత్రంరాదు. పింఛన్ లాంటి అవకాశాలు అంత సులభం కాదు. చట్టం ప్రకారం ఏడు సంవత్స రాలు ఎదురుచూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత అప్పటికీ ఆచూకి తెలియకపోతే మరణించినట్లుగా భావించి పింఛన్ ఇతర సౌకర్యాలు ఆ కుటుంబంలోని వారసులకు ప్రభుత్వంఅందిస్తుంది. కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా ఒకవేళదొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్‌ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించిరికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగాతెలుస్తుంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధచూపాలి. అంతేకాని ఇది రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతఅని కేంద్ర పెద్దలు తోసివేయడం ఏమాత్రం న్యాయంకాదు. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యవ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది. ●

# మేనిఫెస్టోలు, సంక్షేమ పథకాలకే ఓట్లు రాలవు!

తిరుమలశెట్టి సాంబశివరావు

మన తెలుగు రాష్ట్రాల్లో జనాకర్షక పథకాలతో గెలుపొందవచ్చని కొందరునేతలు భావిస్తున్నారు. ఎన్ని పథకాలు పెట్టి, వరాలు ప్రకటించినా ప్రజలుమాత్రం ఆనాటి ప్రభుత్వపనితీరు, అవినీతి, అక్రమాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారని గత ఎన్నికలు నిరూపిస్తూనే ఉన్నాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గతంలో త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటి వారు 20 సంవత్సరాలకుపైగా ఏకధాటిగా అధికారంలో ఉండటానికి కారణం వారి నిజాయితీ, నిరాడంబర పాలనేగాని పంచుడు పథకాలు కావు. ఇక 2014సంవత్సరం ఎన్నికల్లో పరిపాలనాదక్షుడు, హైటెక్ ముఖ్యమంత్రిగా పేరొందిన చంద్రబాబుని గెలిపిస్తే తానూ సంక్షేమ పథకాల మాయలోపడి, గతంలో వలె పరిపాలనపై దృష్టిపెట్టకుండా కుల, మత, ఉద్యోగ వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు కల్పించినా ఓడిపోయాడు. అంటే లబ్ధిదారులు కూడా అధికశాతం ఓట్లు వేయలేదు. బాధ్యతారాహిత్యం, తాగుడు, గంజాయి వంటి మత్తుపదార్థాలు, అక్రమాలను పెంచుతున్న ఈ జనాకర్షక పథకాలని, చైతన్యవంతులు హర్షించరు. పాలాభిషేకాలు, పాదపూజలు చేసే వారికంటే ఈ సైలెంట్ ఓటర్ల సంఖ్య వారి ప్రభావం కూడా ఎక్కువే. ఎన్నికల్లో ముంచేది, తేల్చేది వారే. మన ప్రభుత్వ పెద్దలు నిజాయితీ, నిరాడంబరంగా ఉంటే ప్రజానీకం కూడా ఉచితాలు ఆశించరు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాల్లోకి దిగి సొంత ఆస్తులు, పొలాలు పోగొట్టుకునే వారు అధికంగానే ఉన్నారు. అయితేనేటి విలాస సంస్కృతిలో, నేతలు మేస్తుంటే మనమెందుకు గట్టున ఉండాలనే ధోరణి కొంత పెరిగి స్థితిపరులు కూడా వృద్ధాప్యపు పింఛన్ల వంటి ప్రలోభాలకు లొంగిపోతుంటే సమాజం క్రమంగా అవినీతి మయమైపోతుంది. అందుకే విద్యుత్, పెట్రోల్, గ్యాస్ వంటి పన్నుపోట్లను రాజకీయనాయకుల అవినీతి, అక్రమాలను గట్టిగా వ్యతిరేకించలేని రాజీధోరణిలోకిపోతున్నారు. కొందరు నేతలు కోరేది కూడా అదే. క్రమశిక్షణ లేని జాతి పునాది లేని భవనం వంటిది. ఈ జనాకర్షక పథకాలతో ఒక విపక్షనేత చెప్పినట్లు చాక్లెట్ ఇచ్చి చైన్ లాక్కున్న విధంగా మన వద్ద నుండి పన్నుపోట్లతో రెట్టింపు లాక్కుంటున్నారు. సక్రమ పరిపాలన, పురపాలన లేక అవినీతి, అరాచకాలు పెరిగిపోతున్నాయి. గుడిలో గోల చేయకపోతే గుగ్గిలం వేసినంత పుణ్యం అనే సామెతలా, సమర్థత కలిగిన నేతలైనా నిజాయితీ పాలనతో దుబారా తగ్గించి అవసరమైన సంక్షేమ పథకాలను పేదలకే అందిస్తూ పెంచిన పన్నుల భారం తగ్గించి బీహార్, కేరళలో వలె మద్యపాన నిషేధం విధిస్తామని హామీలిస్తే సమాజం మొత్తానికి ప్రయోజనం గనుక ప్రజలు ముఖ్యంగా మహిళలు తప్పక ఆదరిస్తారు. ఇక ఎన్నికల పొత్తు విషయానికొస్తే టిడిపి పార్టీ కొంత ఊగిసలాటలోఉన్నా, జనసేన, వామపక్షాలతో పొత్తుపెట్టుకుంటే మంచిది. గతంలోవలె బిజెపితో శత్రుత్వం, ఇప్పుడు స్నేహంగాని అవసరంలేదు. అప్పుడు బిజెపిపై విద్యావంతులు, ప్రజానీకంలో ఇంత వ్యతిరేకత లేదు. గోలగోవింద స్వామి ముడుపులు వెంకటేశ్వర స్వామికి అనే సామెతలా అభివృద్ధి, దేశభక్తి, నిజాయితీ అని గోలచేస్తూ పేద, సామాన్య ప్రజానీకం, అద్వానీ బాట వీడి కార్పొరేట్ పెద్దలకు నిజాయితీగా ప్రజాసంపద, ప్రకృతి సంపదలను చౌకగా కట్టబెట్టుతుందనే అపఖ్యాతి వచ్చింది. బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ పోయి వెస్ట్ ఇండియా కంపెనీల హవా పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులపై ఇంత పన్నుల భారం లేదు. ఓట్లుపోతాయనే భయంతో ఉచిత విద్యుత్, ప్రత్యేకహోదా, ప్రత్యేకప్యాకేజీ వంటి వాటిపై యూటర్న్‌లతో టిడిపి దెబ్బతిన్నది. మళ్లీ యూటర్న్ సమంజసంకాదు. నిర్ణయాలు మంచివైతే, సహేతుకంగా వివరిస్తే ప్రజలు క్రమంగా గ్రహిస్తారు. తాత్కాలిక ప్రయోజనాలకంటే శాశ్వత ప్రయోజనాలే ముఖ్యం. నాయకుని వెంట ప్రజలు నడవాలి గాని, ప్రజల వెంట నాయకుడు కాదు. చివరిగా మన ప్రతిపక్షనేతలు కూడాబాధ్యతగా మాట్లాడాలి. అధికారం కొరకు ఎన్నికల వేళ నేతలు మేనిఫెస్టోల్లో ఎన్నో చెబుతారు. ప్రజలు వాటిని నమ్మిగుడ్డిగా ఓట్లు వేయరు. ఇప్పటికే రాష్ట్రంపై 12లక్షల కోట్లరూపాయల అప్పులభారంఉన్నదని విపక్షాలే ఆరోపించాయి. అన్నీ అమలుచేయాలంటే ఆభారం మళ్లీ ప్రజలే గదామోసేది. లేకపోతే కొన్ని పథకాలైనా రద్దు చేయాలి. కనుక ఇకనైనా మన నేతలు అనుచిత పథకాల వల్ల పెరుగుతున్న దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యపరచాలి. ●

# అంతరిస్తున్న పులులను రక్షించుకోలేమా?



రుద్రరాజు

అటవీ ఆవరణ వ్యవస్థకే పులి ఒక శిఖరాయమానం. పర్యావరణ వ్యవస్థ శ్రేయస్సుకు పులులు ఎంతో కీలకం. అనేక జీవరాశుల మనుగడకు పులులు మూలం. అడవులు మన గలగాలన్నా, ఆవరణ వ్యవస్థ సమతౌల్యంగా ఉండాలన్న పులులు ఉండాల్సిందే. ముఖ్యంగా ఆహారగొలుసులో పులుల స్థానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహార గొలుసులో సమతుల్యలతను స్థిరంగా ఉంచుతూ వాతావరణ పరిరక్షణలో పులులు కీలకపాత్ర పోషిస్తాయి. పులుల సంఖ్య తగ్గితే శాకాహార జంతువులు పెరిగి అవన్నీ చెట్లను అతిగా మేయవచ్చు. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే పులులను సంరక్షించడం అత్యావశ్యకం. అంటే పులులు ఉంటేనే అడవులు బాగుంటాయి. అడవులు బాగుంటేనే జంతుజాలం బాగుంటుంది. పులులు ఆరోగ్యకరమైన జీవావరణ వ్యవస్థకు సూచికలు. పులి చూపే గాంభీర్యం దాని నడక ఒక రాజసం. వన్యప్రాణి పులి మన జాతీయ జంతువు కూడా. అంతేకాదు ప్రపంచంలోనే పులుల జనాభాలో మనదేశానిదే అగ్రస్థానం. వందేళ్లక్రితం వరకు ఈభూమి మీద పులిరాజ్యాలు ఉండేవి. పులులు గణనీయంగా ఉండేవి. అటువంటి పులుల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. దీనికి పులుల ఆవాసాల ఆక్రమణ, ప్రకృతి విపత్తులు వలన పులుల ఆవాసాలు దెబ్బతినడం, విచక్షణరహితంగా పులులను వేటాడటం, అడవుల నరికివేత, మానవ-వన్యప్రాణి సంఘర్షణ, ఆహార లభ్యత తగ్గడం. అడవుల్లో అగ్నిప్రమాదాలు, పశువుల మేతను నియంత్రించకపోవడం, కలపేతర అటవీఉత్పత్తులను అధికంగా సాగుచేయడం, గనుల తవ్వకం, మౌలిక వసతుల విస్తరణతోపాటు పులి చర్మం, పులి ఎముకలు, గోర్లు, వెంట్రుకలు ఇలా దాని శరీరంలోని అన్ని భాగాలకూ అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో వాటిని విశృంఖలంగా వేటాడుతున్నారు. వీటన్నింటి ఫలితంగానే పులుల జనాభా క్షీణించడం ఆరంభమై క్రమేపి అవి అంతరించిపోయే జాతుల జాబితాకు చేరిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా1913లో దాదాపు లక్షవరకు పులులు ఉండేవి. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య 3200గా మారిపోయింది. ఈ వందేళ్ల కాలంలో దాదాపు 93శాతం పులులు అంతరించిపోయాయి. ఈ కారణంగానే 1986లోనే పులిని అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. ఈనేపథ్యంలో పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 2020 నుంచి యేటా జులై 29న గ్లోబల్ టైగర్ డేగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో పులులు ఉన్నాయి. ఈ దేశాల్లోని



మొత్తం పులుల్లో 75 శాతం భారత్‌లోనే ఉన్నాయి. బంగ్లాదేశ్, భూటాన్, కంబోడియా, చైనా, ఇండోనేషియా, మలేసియా, మయన్మార్ వంటి దేశాల్లో పులులు బాగా కనిపిస్తాయి. 2010లో ప్రపంచవ్యాప్తంగా 3200పులులు ఉండగా 2020 ఆనాటికి ఆ సంఖ్య 3,900కి చేరింది. పులుల జనాభాలో పెరుగుదల సుమారు 22శాతం ఉందని గణాంకాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రపంచంలో 690 పులులు పెరగగా, ఒక్క భారత్‌లోనే వాటిసంఖ్య 500 పెరగడం విశేషం. జాతీయ జంతువైన పులి 1947లో 15వేల వరకూ ఉండగా 1972 నాటికి వీటి సంఖ్య 1827కు పడిపోయింది. ఈ సమయంలో పర్యావరణ పిరమిడ్‌లో పెద్దపులిని అగ్రసూచిగా భారత్ గుర్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం 'ప్రాజెక్టు టైగర్'ను ప్రారంభించింది. ప్రాజెక్టులో భాగంగా పులులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఇతర జంతువుల వధపై నిషేధాన్ని దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చారు. దానిని ఉల్లంఘించినవారికి జైలు శిక్షలు, పెద్ద మొత్తాలలో జరిమానాలు విధించారు. 1970సంవత్సరం వరకు పులుల వేటకు వ్యతిరేకంగా ఎటువంటి చట్టాలులేవు. దీంతో వివిధ కారణాల కోసం వేలల్లో వాటిని మట్టుపెట్టారు. 1940లో 40వేల పులులుండగా 1970ప్రారంభం ప్రాంతంలో వాటిసంఖ్య1800కు చేరింది. దాంతో కేంద్రప్రభుత్వం 1971లో పులులను వేటాడటంపై జాతీయస్థాయిలో నిషేధం విధించారు. పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యతకి పులులు ఎంత ముఖ్యమో గ్రహించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1973 ఏప్రిల్ 1న ఈ ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టింది. అప్పట్లో అంతరించడానికి సిద్ధంగా ఉన్న జాబితాలో పులులు చేరిపోయాయి. తొలిదశలో 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వ్‌లుఉండేవి. ప్రస్తుతం 75 వేల చదరపు కిలోమీటర్ల (దేశ భౌగోళిక విస్తీర్ణంలో 2.4 శాతం) విస్తీర్ణంలో 53కిపైగా టైగర్ రిజర్వులున్నాయి. పులుల సంఖ్యలో అన్ని రాష్ట్రాల కంటే మధ్యప్రదేశ్ ముందుంది. 2018 గణాంకాల ప్రకారం మధ్యప్రదేశ్ భూభాగంలో 526 పులులు ఉన్నాయి. కర్ణాటక 524 పులులతో రెండవస్థానంలో ఉండగా, ఉత్తరాఖండ్ 444 పులులతో మూడవస్థానంలో నిలిచింది. ప్రపంచంలో మొత్తం పులుల్లో మనదేశంలో 70 శాతం ఉన్నాయంటే ఈ టైగర్ ప్రాజెక్టు ఎంత విజయాన్ని సాధించిందో తెలుస్తోంది. భారత్‌లో పులులసంఖ్య పెరుగుతుందా లేదా అనేది తెలుసుకుని సంరక్షణ చర్యలు చేపట్టడానికి పులుల గణనఅనేది 2006 నుంచి ప్రతి నాలుగేళ్లకోసారి లెక్కిస్తున్నారు. సుమారు ఐదులక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ గణన సాగుతుంది. సృష్టిలోని ప్రతి జీవి విలువైనదే. ప్రతిదాని వల్ల అవసరం. ప్రయోజనం ఉన్నాయన్నది సత్యం. అన్ని జీవరాసులతోపాటు పులులను కూడా సంరక్షించుకోవాలి. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వాలు ప్రజలుకలిసి సాగాలి. దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకునే పులుల దినోత్సవం జరపడం జరుగుతూఉంది. ఇది పులులసహజ ఆవాసాలను సంరక్షించడం, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ●

# ప్రజావాక్కు

## ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

**రాష్ట్రవ్యాప్తంగా** వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకు ఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్, జ్వరం, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలం రానే వచ్చింది. ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు మన ఇంటిని, పరిసరాలను సైతం అత్యంత శుభ్రంగా పెట్టుకోవాలి. ఎందుకంటే ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు ఆనవాలుగా మారడంతోపాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియావంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. చికిత్స సకాలంలో జరగకపోతే ప్రమాదం పొంచి ఉంటుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## గ్రామీణ వైద్యులను గుర్తించాలి

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్‌ఎంపి, పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణతరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి, వైద్యసేవలు అందించి సుమారు యాభైమంది ఆర్‌ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు. టిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ఎన్.రాజేష్, నిజామాబాద్‌జిల్లా

## భద్రతా మండలిని విస్తరించాలి

**ఐక్యరాజ్యసమితి** భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్‌పవర్ దేశాలు చేసుకోవచ్చు. వీటితోపాటు పదితాత్కాలిక సభ్య దేశాలు కూడా ఉంటాయి. వాటికి వీటోఅధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలు తమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

## ఎందుకిన్ని పార్టీలు!

**ఒకప్పుడు** కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉండేవి. ఆ పార్టీనాయకులు పదవులకోసం అధికారం కోసం పాకులాడే వారుకాదు. ప్రజలకోసం నిజాయితీగా పనిచేసేవారు. విలువలకు కట్టుబడి ఉండేవారు. కాని ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది. నాయకులకు అధికారదాహం, పదవీవ్యామోహం బాగా ఎక్కువయ్యాయి. వీటికోసం ఎవరు పడితే వారు రాజకీయాల్లోకి వస్తున్నారు. పార్టీలు పెట్టుకుంటున్నారు. తమ చేతులతో మాటలతో పాలన చేస్తున్న వారిని డిస్ట్రబ్ చేస్తున్నారు. ప్రజలను కన్‌ఫ్యూషన్‌లో పడేస్తున్నారు. ఏలికలపై ఉన్న కోపాన్ని అయిష్టతని అడుగడుగునా ప్రదర్శిస్తున్నారు. ముఖ్యమంత్రిని తిట్టడమే గొప్పని ఫీలైపోతున్నారు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో పార్టీ నాయకులు ఆలోచించుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## దళారుల చేతుల్లో నిరుద్యోగులు

**వివిధ** ప్రభుత్వ శాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వలవేస్తున్నారు. పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

## ఇళ్ల స్థలాల పంపిణీ మాటలకేనా?

**ఇళ్ల స్థలాల** పంపిణీకి రాష్ట్రపాలకులు కుటిల ఆలోచనలతో ప్రజాధనం వృధాతప్ప ఎటువంటి ప్రయోజనంలేదు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలుడబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటిఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసంఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

29-07Pg5:Layout 1 1/1/02 6:32 AM Page 1



# మణిపూర్, అవిశ్వాసంపై చర్చకు విపక్షాల పట్టు

## వారమైనా అదే వాయిదాల పర్వం!

**న్యూఢిల్లీ, జులై 28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలై వారమైనా ఉభయసభల్లో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు జరగడం లేదు. మణిపూర్ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్లు, అధికార పక్షం ప్రతివాదనలతో వాయిదాల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం లోక్‌సభ మొదలైన వెంటనే, అవిశ్వాస తీర్మానంపై



తక్షణమే చర్చ జరపాలని డిమాండ్‌చేస్తూ విపక్ష సభ్యులు నిరసన చేపట్టారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ఎంతో కీలకమైన ప్రశ్నోత్తరాలను అనుమతించాలని కోరుకోవడం లేదా? అని సభ్యులను ప్రశ్నించారు. ఈ సమయంలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధురి మాట్లాడుతూ 1978 మే 10న పెట్టిన అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ అనుమతించిన వెంటనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దీనికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బదులిస్తూ, అన్నీ నిబంధనల ప్రకాకరమే జరుగుతున్నాయని, 10 రోజుల్లోపు అవిశ్వాసంపై ఎప్పుడైనా చర్చించవచ్చన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యుల నిరసన కొనసాగడంతో తొలుత మధ్యాహ్నం 12 గంటలకు,ఆ తర్వాత కొద్దిసేపు చర్చ అనంతరం సభను స్పీకర్ సోమవారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలోనూ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఎంపి డెరెక్ ఒబ్రియన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్ష పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. వారి పేర్లను చదివి వినిపించిన ధన్‌ఖడ్, దీనిపై స్వల్ప చర్చకు అంగీకరిస్తున్నానని అన్నారు. దీనిపై సభ్యుల అభిప్రాయాన్ని చెప్పాలని కోరారు. విపక్ష సభ్యులు అనేక నోటీసులు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ, ప్రశ్నోత్తరాలు కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ క్రమంలోనే తృణమూల్ నేత డెరెక్ ఒబ్రియన్ కలుగుజేసుకొని, ఆ విషయాలు 'తమకు తెలుసు'నని, విపక్షాలు ఇచ్చిన నోటీసులపై చర్చ జరగాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఒబ్రెయిన్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు. జులై 20న వర్షాకాల సమావేశాలు మొదలైన తొలిరోజు నుంచి మణిపుర్ అంశంపై లోక్‌సభ, రాజ్యసభలు విపక్షాల నినాదాలతో హోరెత్తుతున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రకటన చేయడంతో పాటు ఆ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇలా అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉభయసభలు మరోసారి వాయిదా పడ్డాయి.

# అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు

# ఇస్రో ముందడుగు

- పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో నాలుగో దశ మరింత కిందికి
- ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్
- అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన
- రేపే షార్ నుంచి రాకెట్ ప్రయోగం
- ఏడు సింగపూర్ ఉపగ్రహాలతో రోదసి పయనం
- నేటి ఉదయం 5 గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం



**శ్రీహరికోట (తడ), జులై 28 ప్రభాతవార్త**

అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త పరిశోధనకు సిద్ధమైంది. ఆదివారం ఉదయం జరగనున్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో డీఆర్బిటింగ్ ఎక్స్ పెరిమెంట్ చేస్తున్నారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇటీవల అంతరిక్షంలో వ్యర్థాల సమస్య ప్రపంచ శాస్త్రవేత్తలకు సైతం ఇబ్బంది కలిగిస్తోంది. ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత అదే ప్రాంతంలో నాలుగో దశ పరిభ్రమిస్తుండటం వల్ల లేదా ఒకచోటే ఉండటం వల్ల ఆ మార్గంలో తిరిగే ఉపగ్రహాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఫలితంగా అంతరిక్షంలోనే కొన్నిసార్లు ఢీకొనడం, ఉపగ్రహాల కాలపరిమితి ముందే తీరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీన్ని కొంత అడ్డుకునేందుకు అంతరిక్ష పరిశోధకులు కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మన పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ నాలుగో దశ పని పూర్తయిన తర్వాత కిందికి తీసుకొచ్చి భూమికి ఎటుచూసినా 300 కిలోమీటర్ల దూరంలో చేరేలా పరిశోధన చేస్తున్నారు. వృత్తాకార కక్ష్యలో ఇది ఆ స్థానంలో పరిభ్రమిస్తుంది. భూమి ఆకర్షణ శక్తికి దగ్గరగా ఉండటం వల్ల కొద్దిరోజులు తిరిగి పడిపోయే అవకాశం కూడా ఉంది. దీనివల్ల ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌లో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను వారు కోరుకున్న నిర్ణీత కక్ష్యలోకి చేర్చడం ద్వారా ఇస్రో వాణిజ్య లాభాలను ఆర్జించనుంది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 422.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువు గల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 58వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో 17వ ప్రయోగం. ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్-ఎస్ఎఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రిపగలు కూడా స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగల ఈ ఉపగ్రహం సింగపూర్ దేశానికి సుదీర్ఘకాలం సేవలు అందిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఉపగ్రహం బరువు 352 కిలోలు కాగా, దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో డిఎస్‌సార్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను ఒకే కక్ష్యలో చేరుస్తున్నారు. ఇందులో నాన్‌యంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్‌ఎఎం, స్కూబ్-2 అనే ఉపగ్రహాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎలైనా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఓఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాషియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శనివారం ఉదయం ఐదు గంటలకు ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియలో రెండవ దశ, నాలుగవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. రెండవ దశలో 41 టన్నులు, నాలుగవ దశలో 1.6 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపడంతో పాటు రాకెట్‌లోని అన్ని వ్యవస్థలను సరి చూసుకొని ప్రయోగాన్ని చేపడతారు. పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లోని మొదటి దశ 139 టన్నుల ఘన ఇంధనంతో, మూడవ దశ 7.65 టన్నుల ఘన ఇంధనంతో ఇప్పటికే నింపి ఉన్నారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు కలిగి ఉంది. ప్రయోగం జరిగిన తర్వాత 535 సెకన్ల వ్యవధిలో ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఇస్రో ప్రయోగిస్తున్న ఈ రాకెట్ పూర్తిగా కమర్షియల్ అయినప్పటికీ మన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పడానికి డీఆర్బిటింగ్ ఎక్స్ పెరిమెంట్ చేస్తోంది. ఈ పరిశోధనలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు విజయం సాధించాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 52

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 52 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,486కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,116మంది కోలుకోగా 1455 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,109కి చేరగా,80,21,487మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,099కి చేరింది.అందులో 68,34,141మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు.

# 19 సంవత్సరాల తరువాత మొదటి సారి ఓ మహిళకు సింగపూర్‌లో ఉరిశిక్ష అమలు!

**సింగపూర్, జులై 28:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఓ మహిళను సింగపూర్ ఉరితీసింది. స్థానికంగా ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం దాదాపు 20 ఏళ్లలో ఇది తొలిసారి కావడం గమనార్హం. ఈ విషయంలో హక్కుల సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ ప్రభుత్వం ఈ శిక్షను అమలు చేసింది. సారిదేవి దామని (45)కి విధించిన ఉరిశిక్ష శుక్రవారం అమలయింది అని సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో ఓ ప్రకటనలో తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. నేరారోపణలు, శిక్షకు వ్యతిరేకంగా ఆమె అప్పీల్ చేసుకున్నప్పటికీ 2022 అక్టోబర్‌లో కోర్టు దాన్ని కొట్టివేసింది. అధ్యక్షుడు సైతం ఆమె క్షమాభిక్ష అభ్యర్థనను తిరస్కరించారు. అంతకుముందు 2004లో యెన్ మే వూయెన్ (36) అనే మహిళకు ఇదే తరహా కేసులో ఉరిశిక్ష అమలయింది. ఇదిలా ఉండగా సింగపూర్‌లో ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మాదకద్రవ్యాల నిరోధక చట్టాలు అమలులో ఉన్నాయి. 500 గ్రాములకు మించి గంజాయి, 15 గ్రాములకుపైగా హెరాయిన్‌ను రవాణా చేస్తూ పట్టుబడితే మరణశిక్ష విధించవచ్చు. అనేక దేశాలు ఉరిశిక్ష విషయంలో వెనక్కి తగ్గినప్పటికీ సింగపూర్ మాత్రం మానవ హక్కులను కాలరాస్తూ డ్రగ్స్ సంబంధిత నేరాల్లో దోషులను ఉరితీస్తోంది అని హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. అయితే మరణశిక్షల అమలు సింగపూర్‌ను ఆసియాలోని సురక్షితమైన దేశాల్లో ఒకటిగా నిలుపుతోందని ప్రభుత్వం వాదిస్తోంది. డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో మరో దోషిని ఆగస్టు 3న ఉరితీసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.



# నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి ఎంపిల బృందం

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపూర్ అంశంపై పార్లమెంట్ ఉభయసభలు అట్టుడుకుతున్నాయి. ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబట్టడంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈశాన్యరాష్ట్రమైన మణిపూర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానవీయ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కల్లోలిత మణిపూర్‌లో పర్యటించేందుకు విపక్ష పార్టీల కూటమి ఇండియా నేతలు సిద్ధమయ్యారు. జులై 29న 20 మంది ఎంపిలతో కూడిన ప్రతినిధి బృందం విమానంలో మణిపూర్ బయల్దేరి వెళ్లనుంది. తొలిరోజు పునరావాస శిబిరాలను సందర్శించి అక్కడి బాధితులతో మాట్లాడనున్నారు. జులై 30న గవర్నర్‌ను కలవనున్నారు. ఈ మేరకు ఇప్పటికే అపాయింట్‌మెంట్ తీసుకున్నట్లు సమాచారం. మణిపుర్‌కు వెళ్లే ఎంపిలు, అధిర్ రంజన్ చౌధురి, గౌరవ్ గగోయ్, రాజీవ్ రంజన్‌సింగ్, సుస్మితాదేవ్, కణిమొళి, సంతోష్ కుమార్, ఎ.ఎ.రహీం, మనోజ్‌కుమార్ ఝా, జావేద్ అలీ ఖాన్, మహువా మజి, పిపి మహమద్ ఫైజల్, అనిల్ ప్రసాద్ హెగ్డే, ఇ.టి.మహ్మద్ బషీర్, ఎన్.కె.పేమ్‌చంద్రన్, సుశీల్‌గుప్తా, అర్వింద్ సావంత్, డి.రవికుమార్, తిరుమవలన్, జయంత్‌సింగ్, పూలోదేవినేతం తదితరులున్నారు.

## ప్రకృతి ఎంతో ఇస్తోంది.. అలాగని మన బాధ్యతలను మరవద్దు

# జి20 సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 28:** నదులు తమ నీటిని తాగవు, చెట్లు తమ పండ్లను తినవు. మేఘాలు కూడా తమ నీటి ద్వారా ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలను తినవు. ప్రకృతి మనకు ఎంతో అందిస్తుంది. మనం కూడా ప్రకృతికి ఎంతో కొంత అందించాలి అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మాతృభూమిని రక్షించడం, సంరక్షించడం మన ప్రాథమిక బాధ్యత. ఇవాళ్టి వాతావరణ పరిస్థితులు ఇవే చెబుతున్నాయి. ఎందుకంటే ఈ బాధ్యతను చాలా మంది విస్మరించారు. విప త్తుల లాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. పర్యావరణ పరి రక్షణ తప్పనిసరి అంటూ ప్రధాని మోడీ మరోసారి గుర్తుచేశారు. శుక్రవారం చెన్నై వేదికగా పర్యావరణం, వాతా వరణ సుస్థిరతపై జి20 మంత్రుల సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. చరిత్ర, గొప్ప సంస్కృతితో కూడిన చెన్నైకి విచ్చేసిన జి20 మంత్రులకు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ మామల్లపురంని అన్వేషించడానికి కొంత సమయం లభిస్తుందని ఆశిస్తున్నానని అక్కడున్న రాతి శిల్పాలు, గొప్పకళలను తప్పక సందర్శించాలని జి20 ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం రాసిన తిరుకురల్ నుంచి ఉటంకిస్తూ సాధువు తిరువల్లువర్ గ్రంథంలో చెప్పిన విషయానలు ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. జలాలను పైకి లాగిన మేఘం వర్షం రూపంలో తిరిగి ఇవ్వకపోతే మహాసముద్రాలు కూడా కుంచించుకుపోతాయి అని పేర్కొన్నారు. భారతదేశంలో సాంప్రదాయ జ్ఞానం ఆధారంగా, వాతావరణ చర్య తప్పనిసరిగా అంత్యోదయను అనుసరించాలని మోడీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ముఖ్యంగా వాతావరణ మార్పు, పర్యావరణ సమస్యలవల్ల ప్రభావితమ వుతాయి. యుఎన్ క్లైమేట్ కన్వెన్షన్, పారిస్ ఒప్పందం కింద ఉన్న కట్టుబాట్లపై మెరుగైన చర్య అవసరం అని ప్రధాని గుర్తుచేశారు. భారతదేశం తన ప్రతిష్టాత్మకమైన విధానాల వైపు పయనిస్తుందని నిర్దేశించిన 2030 లక్ష్యానికి తొమ్మిదేళ్ల ముందుగా శిలాజ రహిత ఇంధన వనరుల నుంచి దాని వ్యవ స్థాపించిన విద్యుత్ సామర్థ్యాన్ని సాధించిందని ప్రధాని మోడీ తెలిపారు. నేడు, వ్యవస్థాపించిన పునరుత్పాదక ఇంధన సామ ర్థ్యం పరంగా ప్రపంచంలోని మొదటి 5దేశాలలో భారతదేశం ఒకటని, 2070 నాటికి నెట్ జీరో సాధించాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించుకున్నామని మోడీ తెలిపారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, సిడిఆర్ఐ, లీడర్‌షిప్ గ్రూప్ ఫర్ ఇండస్ట్రీ ట్రాన్సి షన్‌తో సహ భాగస్వామ్యం ద్వారా తమ భాగస్వామ్య దేశాలతో కలిసి పని చేస్తూనే ఉన్నా మన్నారు.



భారత దేశం ఒక పెద్ద వైవిధ్య దేశమని, జీవ వైవిధ్య పరి రక్షణ, రక్షణ, పునరు ద్ధరణ, సుసం పన్న తపై చర్యలు తీసుకోడంలో దేశం నిలకడగా ముం దంజలో ఉందని మోడీ పేర్కొ న్నారు. గాంధీనగర్ ఇంప్లి మెంటేషన్ రోడ్‌మ్యాప్ , ప్లాట్‌ఫారమ్ ద్వారా అడవుల్లో మంటలు, మైనింగ్ కారణంగా ప్రభావతమైన ప్రాధాన్యతా ప్రకృతి దృశ్యాలలో పునరుద్ధరణను గుర్తిస్తు న్నందుకు సంతోషిస్తున్నానన్నారు. మన గ్రహంలోని ఏడు పెద్దపులి జాతుల సంరక్షణ కోసం భారతదేశం ఇటీవల ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రారం భించిందన్నారు. ఇది ప్రాజెక్ట్ టైగర్ నుంచి ఒక మార్గదర్శక పరిరక్షణ చొరవ అని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్ టైగర్ ఫలితంగా నేడు ప్రపంచంలోని 70 శాతం పులులు భారత దేశంలోనే ఉన్నాయి. ప్రాజెక్ట్ లయన్ ప్రాజెక్ట్ డాల్ఫిన్ కోసం పనిచేస్తున్నామని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిషన్ అమృత్‌సరోవర్ నీటి సంరక్షణ కార్యక్రమం గురించి కూడా వివరించారు. ఈ మిషన్ కింద, కేవలం ఒక సంవత్సరంలోనే అరవై మూడువేలకు పైగా నీటి వనరులను అభివృద్ధి చేశారని తెలిపారు. పరస్పర సహకారం, బాగ స్వామ్యం ద్వారా సాంకేతికత సహాయంతో అమలు గురించి మోడీ వివరించారు. ప్రకృతి తల్లిపటబాధ్యతలను మరచి పోకూడదని పునరు ద్ఘాటించిన ప్రధాని తల్లి స్వభావం విచ్చి న్నమైన విధానాన్ని ఇష్టపడదని తెలిపారు. వసుదైవ కుటుం బకం ఒకభూమి, ఒక కుటుంబం, ఒకేరకమైన భవిష్యత్తును భూతల్లి ఇష్టపడుతుందని, ఈ సమావేశం విజయవంతం కావాలంటూ మోడీ ఆకాక్షించారు.

# ఇండో-పసిఫిక్‌లో భారత్ విడదీయలేని భాగస్వామి: జపాన్



**టోక్యో, జులై28:** ఇండో-పసిఫిక్ జపాన్‌కు భారత్ విడదీయలేని భాగస్వామి అని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి యోషిమస హయషి పేర్కొన్నారు. ఆయన రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఢిల్లీకి చేరుకొన్నారు. శుక్రవారం ఇండియా-జపాన్ ఫోరమ్‌లో ప్రసంగించారు. భవిష్యత్తులో భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని చెప్పారు. ఇండో-పసిఫిక్ క్షేత్రంలో యధాతథ పరిస్థితిని బలవంతంగా మార్చేందుకు యత్నిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. హిరోషిమాలో మేలో జరిగిన జీ-7 సదస్సులో సభ్యదేశాల నాయకులు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ జీ-20 నాయకత్వాన్ని విజయవంతం చేసేందుకు కలిసి పనిచేయడానికి జపాన్ చాలా ఉత్సాహంగా ఉందని హయషి పేర్కొన్నారు. తాము త్వరలో జరగనున్న ఇంటర్ గవర్నమెంటల్ ఫోరమ్‌పై దృష్టిపెట్టామన్నారు. గ్లోబల్ సౌత్‌గా అభివర్ణించే పేద దేశాల సమస్యలను తీర్చకపోతే అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలనే పిలుపు కేవలం నినాదంగా ఉండిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ, భారత్‌కు జపాన్ సహజమిత్ర దేశమని అభివర్ణించారు. క్వాడ్ విషయంలో తాను ఆశాభావంతో ఉన్నట్లు వెల్లడించారు.ప్రతి క్వాడ్ సమావేశం అజెండా ఆధారంగానే జరుగుతుంది. మేము వివిధ అంశాలపై పనిచేసేలా చేస్తుంది. మేం ఎటు పయనిస్తున్నామన్న దానిపై చాలా ఆచోచనలున్నాయి. 1945-50 మధ్యలో పుట్టుకొచ్చిన అలయన్స్ వంటి మార్గంలో వెళ్లడంలేదు. మేం క్వాడ్‌ను 2017లో పునరుద్ధరించాం.

# గవర్నర్‌ను వదిలేసి వెళ్లిపోయిన విమానం ఎయిర్ ఏసియా క్షమాపణ



**బెంగళూరు, జులై 28:** బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 నుంచి కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్‌ను ఎక్కించుకోకుండానే ఎయిర్ ఏసియా విమానం హైదరాబాద్‌కు బయలుచేరింది. ఈ ఘటన జులై 27 మధ్యాహ్నం చోటు చేసుకుంది. గవర్నర్ టెర్మినల్‌కు చేరుకోవడంలో ఆలస్యమైందని ఎయిర్‌లైన్స్ చెబుతుండగా, గవర్నర్ విమానాశ్రయ లాంజ్‌లో వేచి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. గవర్నర్‌ను ఎక్కించుకోకుండా విమానయాన సంస్థ ప్రోటోకాల్‌ను ఉల్లంగించిందని అధికారులు అన్నారు. గెహ్లోట్ హైదరాబాద్ వెళ్లడానికి ఆ రోజు మధ్యాహ్నం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన లగేజీని కూడా ఎయిర్ ఏసియాలో ఎక్కించారు. విఐపి లాంజ్ నుంచి ఆయన టెర్మినల్ 2కు చేరుకునేలోపు విమానం టేకాఫ్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. గవర్నర్ టెర్మినల్ వరద్ద బోర్డింగ్ గేట్‌కు చేరుకోవడం ఆలస్యం కావడం వల్ల విమానం వెళ్లిపోయిందన్నారు. గవర్నర్ ప్రోటోకాల్ టీమ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, గవర్నర్ సమయానికి ముందవే వివిఐపి లాంజ్‌కు చేరుకుని వేచి ఉన్నారు. గవర్నర్ మధ్యాహ్నం 1.30గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారని, టెర్మినల్ 1 లోని వివిఐపి లాంజ్‌లో వేచి ఉన్నారని, ఆయన రాక గురించి ఎయిర్‌లైన్ గ్రౌండ్ సిబ్బందికి కూడా సమాచారం అందించామని ప్రోటోకాల్ ప్రకారం గవర్నర్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అధికారి తెలిపారు. విమానం 15972, మధ్యాహ్నరం 2.05 గంటలకు టేకాఫ్ కావాల్సి ఉంది. గవర్నర్ మధ్యాహ్నం 2.06 గంటలకు టెర్నిరల్ 12 నుంచి టెర్మినల్ 2 కి చేరుకున్నారు. అయితే ఆలస్యమని పేర్కొంటూ ఎయిర్‌లైన్ సిబ్బంది ఆయన బోర్డింగ్‌ను అనుమ తించడానికి నిరాకరించినట్లు అధికారి చెప్పారు. ప్రోటోకాల్ ఆఫీసర్ కథనం ప్రకారం, విమానం మధ్యాహ్నం 2.27గంటలకు బయలుదేరింది. గవర్నర్‌ను అక్కడే వదిలేసి విమానం టేకాఫ్ అయింది. 90 నిమిషాల అనంతరం మరో విమానంలో గవర్నర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్ ఏసియా సిబ్బంది నిర్వాకంపై గవర్నర్ ప్రోటోకాల్ అధికారులు విమానాశ్రయంలో ఫిర్యాదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. దీనికి సంబంధించి విచారణ జరుపుతున్నామని, తగిన చర్యలు తీసుకుంటామని ఎయిర్‌లైన్ సంస్థ ఓ ప్రకటనను విడుదలచేసింది. గవర్నర్‌కు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా మని, ఇందుకు క్షమాపణలు చెబుతున్నామని ఎయిర్ ఏసియా ప్రకటించింది. దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. వృత్తిపరంగా అత్యున్నత ప్రమా ణాలు, ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉండడానికే ప్రాధాన్యత నిస్తామని తెలిపింది. గవర్నర్ కార్యాలయంతో తమ సంబం ధాలను ఎప్పుడూ గౌరవిస్తామని, ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

# మణిపూర్‌లో హింసాత్మక ఘటనలపై ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయని సిబిఐ

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించిన ఆరు కేసులను దర్యాప్తు చేపట్టిన సిబిఐ ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని శుక్రవారం అధికారులు తెలిపారు. గత నెల రాష్ట్ర పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్‌లను తీసుకున్న సిబిఐ దర్యాప్తు మొదలెట్టిందని వారు అన్నారు. అయితే ఆ ఎఫ్ఐఆర్‌లను మళ్లీ నమోదు చేసుకుని నెల రోజులు కావస్తున్నప్పటికీ, సంబంధిత కేసుల సున్నిత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాటిని వివరాలను సిబిఐ బహిర్గతం చేయలేదు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి తమకు ఆ ఆరు కేసులను అప్పగించగా వాటిని దర్యాప్తు చేయడానికి గత జూన్‌లోనే డిఐజి ర్యాంకు అధికారి నేతృత్వంలో సిట్‌ను సిబిఐ ఏర్పాటు చేసిందని వారు అన్నారు. అయితే ఈ కేసులను క్లిష్టమైన పరిస్థితుల నడుమ సిట్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని అధికారులు తెలిపారు.


# కారు పార్కింగ్ కోసం..సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు



**బెంగళూరు, జులై 28:** మెట్రో నగరాల్లో కారు పార్కింగ్ బాధల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా బయటకు వెళ్లినప్పుడు కారు పార్క్ చేసేందుకు స్థలం దొరకడం పెద్ద సవాల్. ఇక విఐపిలు, సెలబ్రిటీలు నివసించే ప్రాంతాల్లో వారిని చూసేందుకు వచ్చే వారితో ఆ ప్రాంతం నిత్యం బిజీగా ఉంటుంది. పలు సందర్భాల్లో చుట్టుపక్కల నివసించే వారికి కూడా ఇబ్బందులు తప్పవు. సరిగ్గా ఇలాంటి పరిస్థితే ఎదురై, విసిగిపోయిన ఓ పెద్దాయన ఏకంగా సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు. మీ కోసం వచ్చే వారితో ఈ ప్రాంతంలో పార్కింగ్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిఎంకు ఫిర్యాదుచేశాడు. బెంగళూరులో సిఎం సిద్ధరామయ్య ఇంటికి ఎదురుగా నరోత్తమ్ అనే వృద్ధుడు నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం సిఎం ఇంటి నుంచి వస్తున్న కాన్వాయ్‌ను అతడు అడ్డుకున్నారు. ఈ ఘటనతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే తాను సిఎంతో మాట్లాడాలని కోరడంతో అధికారులు అనుమతించారు. సిఎం ఉన్న కారు వద్దకు వెళ్లిన అతడు, మిమ్మల్ని చూసేందుకు వచ్చే వారు వాహనాలు ఇష్టం వచ్చినట్లు పార్క్ చేయడం వల్ల నేను నా కుటుంబసభ్యులు మా కార్లను బయటికి తీయలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో మాకు కారు పార్కింగ్ కోసం స్థంల దొరకడం లేదు. గత ఐదేళ్లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇకపై మేం దీన్ని భరించలేం అని చెప్పడంతో పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశిం చారు. కర్ణాటక సిఎంగా ఎన్నికైన తర్వాత సిద్ధరామయ్య, తన అధికారిక నివాసానికి మారలేదు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయన నివాసం ఉంటున్న ఇంటినే ఇప్పటికే ఉపయోగిస్తునాన్రరు. కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సిఎం అధికారిక బంగ్లాను ఖాళీ చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలిసింది.

యడియూరప్ప త్వర లోనే అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారని, ఆగస్టులో సిద్ధరామయ్య అందులోకి మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# చాలించండి నాటక ప్రదర్శనలు, టిఎంసి ఎంపిపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, జులై28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమై నప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపచేస్తు న్నాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆప్ తదితర పార్టీల ఎంపిలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ ఘర్షణలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖడ్ మధ్య వాడివేడి సంభాషణ జరిగింది. చివరికి సభ అర్థాం తరంగా వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలా పాలను వాయిదా వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చిం చాలని కాంగ్రెస్, వామపక్షాలు, టిఎంసి, ఎస్పీ, ఆప్, ఎన్సీపి, డిఎంకె పార్టీలకు చెందిన 47 మంది ఎంపిలు శుక్రవారం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. నోటీసులిచ్చిన ఎంపిల పేర్లను రాజ్యసభ చైర్మన్ ధనఖడ్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా స్వల్పకాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ప్రతిరోజు ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించారని, ఈ సమాచారం చాలా బాధా కరంగా ఉందని చెప్పారు. వరుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతిరోజూ రూల్267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏళ్లలో ఇలాంటి ఎన్ని నోటీసు లకు అనుమతి లభించిందో సభకు తెలుసన్నారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనది. ఎంపిలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదన్నారు. దీంతో డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ ఇదంతా మాకు తెలుసు అన్నారు. ఈ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతి పక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. ధనఖడ్ స్పందిస్తూ దీని గురించి మీకు తెలుసని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు. మీరు వింటే మీకు అర్థమవుతుంది అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధనఖడ్ కోరారు.

## బాలసాధన వసతిగృహంలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి

### జరిపిన నేషనల్ కంజ్యుమర్ రైట్స్ కమీషన్ టీమ్ సభ్యులు



చింతపల్లి, జూలై 28, ప్రభాతవార్త

దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి మండల కేంద్రములో ఉన్న బాల సాధన వసతి గృహంలో విద్యార్థులతో కలిసి అల్లూరి జిల్లా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ కమిటీ సభ్యులు దూనబోయిన రమణ జరిపారు. ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దూనబోయిన రమణ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా దేశం గర్వించుకునేలా ఆ పదవికే వన్నెతెచ్చారన్నారు. అబ్దుల్ కలాం మాట్లాడిన ప్రతి మాట ప్రేరణాత్మకమే, రామేశ్వరంలో రోజు వారీ పేపర్లు పంచుతూ జీవించే ఒక పిల్లావాడు దేశం గర్వించదగిన సైంటిస్టుగా మారడము ఊహించుకుంటేనే ప్రేరణ కలిగించే అంశం అందుకే ఆయన్ని దేశం మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియాగా కీర్తించిందని తెలిపారు. నేటి విద్యార్థులు ఆయన స్ఫూర్తిని తీసుకొని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండుగ శేఖర్, ఇమ్మంది మోదగిరి, ఈరెల్లి రాజేష్, గుత్తుల లోవరాజు, గంగల శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 3న, 2వ విడత ఆర్ఐటిఐ కౌన్సిలింగ్ : ఐటిఐ ప్రిన్సిపాల్ రాజారావు



చింతపల్లి, జూలై 28, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆర్ఐటిఐలో వచ్చే నెల 3న, 2వ విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని స్థానిక ఐటిఐ ప్రిన్సిపాల్ కె.రాజారావు శుక్రవారం పేర్కొన్నారు. అభ్యర్థులు ఐటిఐ.ఏపి.జివోవి.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 31 లోపల ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇది వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారిఅసలైన ధృవ పత్రాలతో వచ్చే నెల 1 లోపల ఏదైనా పనిదినాలతో స్థానిక ఐటిఐలో ధృవీకరించుకోవాలన్నారు. ధృవీకరణ పూర్తైన అభ్యర్థులు వచ్చే నెల 3న ధృవీకరణ పూర్తయిన అభ్యర్థులకు ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. కౌన్సిలింగ్‌నకు హాజరగు ప్రతిఒక్కరు విధిగా వారి అసలైన ధృవపత్రాలతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 9866108607, 9494377833 నెం.సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## ప్రాంతీయ వైద్యాలయంలో ఎముకల వైద్య నిపుణుగా సాయికృష్ణ నియామకం



చింతపల్లి, జూలై 28, ప్రభాతవార్త

ఎట్టకేలకు స్థానిక ప్రాంతీయ వైద్యాలయంలో ఎముకల వైద్య నిపుణుల కొరత తీరింది. శుక్రవారం ఇ.సాయికృష్ణ ఎముకల వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. వైద్య వృత్తి పూర్తి చేసుకున్న ఆయన మొట్టమొదటగా ప్రాంతీయ వైద్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఎముకలకు సంబంధించిన ఎక్స్‌రే ప్లాంట్ ఉన్నప్పటికీ ఎముకల వైద్య నిపుణులు లేక అది అలంకారప్రాయంగా మిగిలింది. నేటి నుంచి ఎక్స్ రే ప్లాంట్ వినియోగంలోనికి వచ్చింది.

## నేడే సీతం కళాశాలలో ప్రాంగణ నియామకాలు



మాధవధార, జూలై 28, ప్రభాతవార్త

స్థానిక గాజుల రేగ పరిధిలో వున్న సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రాంగణ నియామకాలు జరగనున్నయని కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషన్ రావు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్ తమ్మినా, డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీలు ఈ ప్రాంగణ నియామకాలు చేపట్టనున్నాయన్నారు. ఈ నియామకాలకు ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన ఆసక్తి ఉన్న విద్యార్థులు హాజరు కావాలని కోరారు. ఈ నియామకాలు శనివారం ఉదయం 10గం.ల నుండి సాయంత్రం వరకు జరగనున్నాయిన్నారు. ఈ నియామకాలకు సంబంధించి సహాయం కొరకు 94949 06561, 79814 44642, 8328550367 నంబర్‌లకు ఫోన్ చేసి సంప్రదించగలరని తెలిపారు.

## పోలవరం కాంటూరు 41 లిస్ట్‌లో కుమ్మూరు గ్రామాన్ని చేర్చాలి : ఆదివాసీ జేఏసీ డిమాండ్



దేవిపట్నం, జూలై 28, ప్రభాతవార్త

చింతూరు మండల పరిధిలోని కుమ్మూరు గ్రామాన్ని పోలవరం కాంటూరు 41 లిస్ట్‌లో చేర్చి శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అల్లూరి సీతారామ రాజు జిల్లా, రంపచోడవరం నియోజక వర్గం, చింతూరు మండల పరిధిలోని కుమ్మూరు గ్రామాన్ని పోలవరం కాటూరు 41లిస్ట్‌లో చేర్చాలని జలదీక్ష ద్వారా నిరసన తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ గోదావరి నదికి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో గోదావరి నదికి అనుకోని ఉన్న అనేక ఆదివాసీ గ్రామాలు 24 వేల కుటుంబాలకు అర్‌అండ్అర్ ప్యాకేజీ లేదు మరియు తరలింపు లేదు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ కోసం సర్వసం త్యాగం చేస్తే రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు వారాలుగా గోదావరి వరద నీటిలో చింతూరు, వి.అర్.పురం, కూనవరం, ఎటపాక మండలాల ప్రజలు, దేవీపట్నం మండల పరిధిలోని తాళ్లూరు గ్రామ ప్రజలు నేటికీ వరద నీటిలో ఉన్నారన్నారు. కేంద్రం నుండి పోలవరానికి నిధులు వరద వచ్చాయి అంటూ కాకి లెక్కలు చెబుతున్నారు తప్ప వాస్తవానికి ఏ ఒక్క నిర్వాసిత గ్రామానికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందిచలేదన్నారు. ఇప్పటికైన కాకి లెక్కలు మాని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్ట్ నిర్వాసితులందరికి శాస్త్రీయ సమగ పునరావాసం కల్పించాలి. అలాగే వరద బాధితులకు తక్షణమే నిత్యావసర వస్తువులు, చిన్న పిల్లలకు పాలు ప్యాకెట్లు, బరకాలు, కిరోసిన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మూరు గ్రామ పెద్దలు, మహిళలు, యువత యువకులు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఐకాసతో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టిన జెన్‌కో ఉద్యోగులు కార్మికులు

### పిఆర్సీని అమలు చేసి పెండింగ్‌లో ఉన్న డిఏలను తక్షణమే చెల్లించాలని డిమాండ్



గూడెంకొత్తవీధి, జూలై 28, ప్రభాతవార్త

మండలంలో సీలేరు కాంప్లెక్స్ పరిధిలో సీలేరు, డొంకరాయి ఏపీ జెన్‌కో ఇంజనీర్లు, కార్మికులు, కాంట్రాక్టు లేబర్ సర్వీస్ ఐకాస నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఐకాస రావలసిన పిఆర్సీని అమలు చేసి వెంటనే పెండింగ్‌లో ఉన్న డిఏలను తక్షణమే చెల్లించాలని కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఐకాస నాయకులు భవాని శంకర్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న తమ న్యాయమైన కోర్కెలు తీర్చడంలో ఏపీ జెన్ కో యాజమాన్యం, ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం తగదని దీంతో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు దశల వారీగా ఆందోళన చేపడుతున్నామని ఇందులో భాగంగానే తమ ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకాస నాయకులు సత్యనారాయణ, వైదరాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా వెలిసిన గోడ పత్రాలు

### గిరిజనుల అభివృద్ధికి అడ్డుపడే వారోత్సవాలు మాకొద్దంటూ అల్లూరి ఆదివాసి యువజన సంఘం పేరిట కరపత్రాలు




గూడెంకొత్తవీధి, జూలై 28, ప్రభాతవార్త

మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో, పెట్రోల్ బంకులలో, సీలేరు, దారకొండ ప్రాంతంలో మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా అల్లూరి ఆదివాసి యువజన సంఘం పేరిట గోడపత్రికలు వెలిశాయి. గిరిజనుల అభివృద్ధికి అడ్డుకొని ఇన్ఫార్మర్ల నెపంతో గిరిజనులను హత్యలు చేసి గిరిజనుల మౌలిక సదుపాయాలైన రహదారుల నిర్మాణాలకు ఉపయోగించే యంత్ర సామాగ్రిని ధ్వంసం చేస్తూ సెల్ టవర్లను పేల్చేయడం గిరిజనుల అభివృద్ధికి బ్రేకులు వేయడం సమంజసం కాదని మావోయిస్టులు ఎక్కడుంటే అక్కడ వినాశనమే జరుగుతుందని గిరిజన ప్రజల అభివృద్ధిని నాశనం చేసే మావోయిస్టు వారోత్సవాలు మాకొద్దంటూ అల్లూరి ఆదివాసి యువజన సంఘం ఆరోపిస్తూ వ్యతిరేకించింది.

## వాడి వేడిగా సాగిన సర్వసభ్య సమావేశం

### జగనన్న కాలనీకి రహదారి లేకుండా లేఅవుట్లు ఎలా వేస్తారని ప్రశ్నించిన ప్రత్యర్థులు



కోటవురట్ల, జూలై 28, ప్రభాతవార్త

జగనన్న కాలనీ రహదారి లేకుండా కాలనీ లేఅవుట్లను ఏ విధంగా వేశారు అంటూ కోటవురట్ల ఎంపీటీసీ పుట్టేటి సూర్యారావు మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను ప్రశ్నించారు. కోటవురట్ల ఎంపీపీ అప్పలనాయుడు అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం అధికారులు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సూర్యారావు మాట్లాడుతూ కోటవురట్ల పెట్రోల్ బంక్ వెనుక గల జగనన్న లేఅవుట్‌కు రహదారి లేకుండా 167 ఇల్లు మంజూరు చేశారని, కనీసం కాలనీలో అంతర్గత రహదారులు కూడా లేవని లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని దీనిపై సమాధానం చెప్పాలంటూ హౌసింగ్ ఏఇని ప్రశ్నించారు. దీనిపై ఏఇ స్పందిస్తూ రహదారి నిమిత్తం ఆరు లక్షల రూపాయలు మంజూరు అయిందని కాని భూ సమస్య మూలంగా రహదారి కల్పించలేకపోయామని, దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయాలంటూ సభ్యులకు సూచించారు. కోటవురట్ల జడ్పిటిసి ఉమాదేవి మాట్లాడుతూ ఇండేన్ గ్యాస్ డీలర్ అక్రమాలపై ఏ చర్యలు తీసుకున్నారని తహశీల్దార్ జానకమ్మను ప్రశ్నించారు. అన్యాయంగా గ్యాస్ వినియోదాల నుండి సుమారు పది లక్షల పైగా గ్యాస్ తనిఖీ పేరట వసూలు చేశారని తాము ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వసూలు చేసిన డబ్బులు వెనక్కి ఇవ్వలేదంటూ సభ ముఖంగా తెలిపారు. దీనిపై తహశీల్దారు జానకమ్మ స్పందిస్తూ తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు జిసిసి అధికారులకు తెలియజేశామని, దీనిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జానకమ్మ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## మావోయిస్టుల వారోత్సవాలను భగ్నం చేసేందుకు పోలీస్ యంత్రాంగం చర్యలు

### అణువణువు గాలిస్తూ అనుమానితులను ఆరా తీస్తున్నాం: సిఐ అశోక్ కుమార్ ఎస్ఐ అప్పలసూరి



గూడెంకొత్తవీధి, జూలై 28, ప్రభాతవార్త

మండలంలో మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు మావోయిస్టులు పత్రిక ప్రకటన విడుదల చేయగా దాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు కసరత్తులు చేస్తున్నారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ ఎస్సై అప్పలసూరి ఆధ్వర్యంలో పలుచోట్ల తనిఖీలు చేపట్టారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ ఆరాతీస్తున్నారు. ప్రత్యేక సిఆర్పి బలగాలతో మారుమూల ప్రాంతాలలో రహదారులలో తనిఖీలు నిర్వహిస్తూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ మొత్తాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ వారోత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నారు. మావోయిస్టులకు గిరిజనులెవరు సహకరించవద్దని సిఐ అశోక్ కుమార్ అన్నారు.

## కాలేయం-హెపటైటిస్ ఇన్ఫెక్షన్లపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, జూలై 28, ప్రభాతవార్త

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో చాలామందిని హెపటైటిస్ వైరస్ ఇబ్బంది పెడుతుంది దీని ప్రభావం వ్యాధి పూర్తిగా ముదిరే వరకు తెలియక పోవడం వలన ఎంతోమందికి మరణానికి గురి అవుతున్నారు. మన శరీరంలో ఈ కాలేయం అతిపెద్ద అవయవం, అతిపెద్ద రసాయన కేంద్రం, దాదాపు అయిదు వందల రకాల పనులను నిర్వహిస్తుంది. ఆహారములో కొవ్వులను శక్తిగా మారుస్తుంది. జీర్ణశక్తికి అవసరమైన పైత్యరసమును ఈ కాలేయము నిరంతరము స్రవిస్తుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ కణాల నుండి మన శరీరానికి అవసరమైన ఇనుమును తయారు చేస్తుంది. శరీరావయవాలలో ఏర్పడిన హానికర పదార్థాలను విసర్జిస్తూ మనకు రక్షక కవచంలా పనిచేస్తుంది. ఇంతటి క్రియాశీలకమైన ఈ కాలేయానికి నేడు హెపటైటిస్ ఇన్ఫెక్షన్లు అతిపెద్ద విపత్తుగా పరిణమిస్తున్నాయి. కాలేయానికి వచ్చే హెపటైటిస్ వ్యాధి కాలేయాన్ని పూర్తిగా పాడు చేసి మళ్లీ బాగా చేయలేనంత స్థితి వరకు వచ్చి లివర్ సిరోసిస్ కలిగించి చివరకు లివర్ క్యాన్సర్‌గా మారును. అయితే ఈ కాలేయానికి వచ్చే హెపటైటిస్ వైరస్‌లు ఏబిసిడి ఈ అని 5 రకాలు ఉన్నాయి. కాలేయానికి వచ్చే వాపును హెపటైటిస్ అంటారు. అయితే హెపటైటిస్-ఏ, ఈ ఇన్ఫెక్షన్లు వాటంతట అవే తగ్గిపోతాయి. దీనినే మామూలు భాషలో పచ్చకామెర్లు అంటారు. అయితే బి,సి వైరస్లు మాత్రము చాలా ప్రమాదకరమైనవి, చాలా విచిత్రమైన విషయం ఏమిటంటే హెపటైటిస్ వ్యాధి బారిన పడిన వారికి నూటికి 80 మందికి ఈ విషయం తెలియక పోవడం వల్ల జబ్బులు బాగా ముదిరి తెలిసే సమయానికి ఏమీ చేయలేని స్థితికి చేరుకుంటుంది. సంవత్సరానికి పది లక్షల మంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. ఈ వ్యాధి ఒక నిశ్శబ్ద శత్రువుగా ఉంటుంది. లక్షణాలు ఏమనగా- కామెర్లు, పొట్టలో నీరు చేరడం, కాళ్లవాపులు, మత్తుగా ఉండడం, వాంతులు, వికారము, విరోచనాలు, ఆకలి లేకపోవడం, శక్తి తగ్గడం, కడుపు నొప్పి, నీరసించిపోవడం, బిపి షుగర్ ఉన్న వారిలో ఈ వ్యాధి లక్షణాలు మరింత తీవ్రంగా ఉంటాయి. కారణాలు ఏమనగా జీవనశైలి మార్పులు, వ్యసనాలు అనగా పొగాకు చుట్ట బీడీ సిగరెట్ కాల్చడం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం, కలుషిత నీరు కలుషిత ఆహారం తీసుకోవడం వలన, వ్యాధి ఉన్నవారికి సూదులతో పొడిచిన పచ్చబొట్లు ఇతరులకు వాడినప్పుడు చెవులు ముక్కులు కుట్టించు కున్నప్పుడు, కలుషిత రక్తం మార్పిడి వలన సూదులు స్టెరిలైజ్ చేయకపోవడం వలన కాలేయంలో ఎక్కువ కొవ్వు చేరడం వలన ఫ్యాటి లివర్ డిసీజ్ వస్తుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా లివర్ ఫంక్షన్ టెస్ట్, కడుపు అల్ట్రా సౌండ్ స్కానింగ్, కడుపు సి.టి స్కాన్, లివర్ ఎంజాయ్ం వైరల్ లోడ్ పరీక్షలు, పీసీఆర్ టెస్ట్ లు, జీర్ణాశయ ఎండోస్కోపీ టెస్ట్‌లు, ఫైబ్రో స్కాన్, నివారణ- వ్యక్తిగత - పరిసరాల పరిశుభ్రత అతి ముఖ్యము, కలుషిత నీరు ఆహారము తీసుకోకూడదు. ఈ వ్యాధి గర్భిణీ నుండి బిడ్డకు కూడా సంక్రమించును. ఈ వ్యాధికి వ్యాక్సిన్ కూడా ఉంది జనరల్‌గా మూడుసార్లు ఇస్తారు. బిడ్డ పుట్టినప్పుడు తర్వాత ఆరు నెలలకు ఒకసారి ఈ టీకా ఇస్తారు. ఈ వ్యాధికి బలవర్థకమైన ఆహారం ఇవ్వాలి ప్రోటీన్ విటమిన్స్ ఉన్న ఆహారం ఇవ్వాలి. వైద్యుని సంప్రదిస్తే ఇది పెద్ద సమస్య ఏమీ కాదు, హెపటైటిస్ దీర్ఘకాలంగా ఉంటుంది కానీ ఎటువంటి లక్షణాలు చూపించకపోవడం ఉన్న వ్యాధి ముదిరి లివర్ సిర్రోసిస్‌గా మారి చివరకు లివర్ క్యాన్సర్గా మారి మరణమునకు దారితీయునని పై విధంగా ప్రపంచ హెపటైటిస్ దినం సందర్భంగా కాలేయ వ్యాధులపై ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు హెపటైటిస్ ఎలా వస్తుంది ఎటువంటి లక్షణాలు ఉంటాయి కారణాలు నివారణ వ్యాధి చికిత్స వ్యాధి పరీక్షలపై అవగాహన కలిగించారు.

## అధిక శ్రావణ మాసం రెండవ శుక్రవారం భక్తులతో కిటకిటలాడిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం



పీఎం పాలెం, జూలై 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో అధిక శ్రావణ మాసం రెండవ శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు జరిపించడం జరిగింది, సాయంత్రం అమ్మవారికి సుగంధ ద్రవ్య పంచామృత జలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, హరి చరణ్ శర్మ, శాస్త్రోక్తంగా జరిపించి అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నీరాజన మంత్రపుష్పం సమర్పించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. కొమ్మాది జంక్షన్ వాస్తవ్యులు శ్రీను, నూకరత్నం కుటుంబ సభ్యులు ధన సహాయంతో ఆలయంలో పులిహోర ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్లా శ్రీనివాసరావు, పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూడేల రాజు, కేశనకుర్తి అప్పారావు, మరుపిల్లి ఆనంద్, పి.వెంకటరమణ, పిళ్లా అప్పన్న, యస్.రమేష్, శ్రీను, పిళ్లా రాజు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో హైక్వాలిటీ ఎస్ఎస్-ఓసీటీ పరికరం ప్రారంభం



పీఎం పాలెం, జూలై 28, ప్రభాతవార్త

శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, నాయుడుతోట మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణలు, చికిత్సా ఎంపికలతో ఈ ప్రాంతంలో అంధత్వ నివారణలో ప్రధాన పాత్ర పోషిస్తూ, రోగులకు అధిక నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించడంలో భాగంగా అత్యాధునిక పరికరం ఎస్ఎస్-ఓసిటి (స్వెప్ట్ సోర్స్ ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ)ను కొనుగోలు చేశారు. ఈ పరికరం కంటి నిర్మాణాన్ని, ముఖ్యంగా కోరాయిడ్ (కంటి యొక్క లోతైన పొర), రెటీనా, కార్నియా మొదలైన వాటిని ఇమేజింగ్ చేయడానికి ఉపయోగిస్తున్నారు. కంటి జబ్బులను గుర్తించడంలో రోగులను లోతుగా పరీక్షించడానికి, రోగనిర్ధారణ చేయుటకు ఈ పరికరం చాలా ఉపయోగపడుతోందని ఆసుపత్రి సీనియర్ డాక్టర్ జగన్నాథ్ కుమార్ చల్లా తెలిపారు. శంకర్ ఫౌండేషన్ సీనియర్ డాక్టర్ జగన్నాథ్ కుమార్ చల్లా, విట్రియో రెటీనా సర్జన్ ఈ కొత్త పరికరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా.టి.రవీంద్ర, డా.నస్రీన్, డా.శిరీష, డా.లక్ష్మి, డా.కృష్ణతేజ, డా.అన్నాజీరావు, డా.శ్రావ్య, కె.రాధాకృష్ణన్ జీ.ఎం.(అడ్మిన్ అండ్ పరేషన్స్), కె.బంగార్ రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్ అండ్ లైజన్), వి.రమేష్ కుమార్, డిజిఎం, ధరణి పాల్గొన్నారు.

## కొత్త గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, జూలై 28, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్త గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. స్పెషలిస్ట్ డాక్టర్ సేవలకు విడిగా ఓపీ రిజిస్టర్ మైంటైన్ చెయ్యవలెనని తెలియచేశారు. ఫీవర్ సర్వే, ఈహెచ్ఆర్ ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలన్నారు. ఎఎన్ఎంలు, ఎన్‌సిడి సిడి సర్వే శత శాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు ఆభా ఐడిస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. తదుపరి ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. తదుపరి చంద్రానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం, కొత్తగా నిర్మించిన దువ్వాడ పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించారు. ఈ సందర్భనలో డా.ఎన్.రమారెడ్డి, డిపిఎం, ఎన్‌హెచ్ఎం ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓలు పాల్గొన్నారు.

## 30,31న పని చేయనున్న విద్యుత్ బిల్లులు వసూళ్ల కౌంటర్లు

పీఎం పాలెం, జూలై 28, ప్రభాతవార్త

తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ జోన్-3 డివిజన్‌లోని గల అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్ బిల్లులు వసూళ్ల కౌంటర్లు ఈనెల 30,31న కూడ పని చేస్తాయని, విద్యుత్ వినియోగదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. బిల్లులు చెల్లించుట కొరకు గూగుల్ ప్లే స్టోర్‌లో ఈస్ట్రన్ పవర్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఏపీ ఈస్ట్రర్న్ పావర్.కవమ్ ద్వారా పేబిల్ అనే ఆప్షన్ ద్వారా ఆన్లైన్‌లో బిల్లు చెల్లించగలరు. వినియోగదారులకు తమ విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్ విధానం ద్వారా చెల్లించుటకు ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ భీమ్ యాప్, పేటిఎం, ఫోన్‌పే, గూగల్ పే, నెఫ్ట్/ఆర్‌టిజిఎస్, బిల్ డెస్క్, పే యూ వెబ్ తదితర అనేక విధానాలను అందుబాటులోనికి తీసుకొని వచ్చిందన్నారు. ఎ.పి.ఈ. పి.డి.సి.ఎల్ సాయంత్రం 5గం.లు తరువాత నుండి ఉదయం 8గం.లు మధ్యలో బిల్లు చెల్లించని కారణంగా వినియోగదారుల విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయరని, విద్యుత్ బిల్లులను చెల్లుంపులకై ఎవరికి ఎవరి బ్యాంక్ ఖాతా వివరములను పంపించదని ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ విద్యుత్ బిల్లులను చెల్లుంపులకై ఎవరికి ఏవిధమైన చెల్లింపుల లింకు పంపించదని వినియోగదారులకు ఎల్లప్పుడు తమ విద్యుత్ బిల్లులను పైన తెలిపిన యాప్స్ ద్వారా మాత్రమే చెల్లించమని చెబుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. జోన్-3 డివిజన్ విశాఖపట్టణం-48 తెలిపారు.

## దిగుడుపుట్టులో రచ్చబండ నిర్మాణానికి నిధులు మంజూరు



హుకుంపేట, జూలై 28, ప్రభాతవార్త

హుకుంపేట గ్రామపంచాయతీ దిగుడుపుట్టు గ్రామంలో రచ్చబండ నిర్మాణానికి మూడు లక్షల 50 వేల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని సర్పంచ్ వెంకటపూర్ణిమ తెలిపారు. శుక్రవారం ఎంపీపీ కూడా రాజబాబు, జడ్పిటిసి రేగం మత్యాలింగం చేతుల మీదుగా సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మండలం పరిషత్ నుండి నిధులు కేటాయించడంపై పంచాయితీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు విశ్వేశ్వరరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నైని సత్తిబాబు నాయకులు అనిల్ సూరిబాబు అవార్డు మెంబర్ స్వరూప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మావోయిస్టు బాధిత కుటుంబాల యువత ర్యాలీ



చింతపల్లి, జూలై 28, ప్రభాతవార్త

సెల్ సిగ్నల్స్, చదువు, రహదారులు ఉండకూడదనేది మావోయిస్టుల సిద్ధాంతం. ప్రభుత్వం మాకు(గిరిజనులకు) ద్రోహం చేస్తుందని మాయమాటలు చెబుతున్నారు మావోయిస్టులు. యువతను తప్పుదోవ పట్టించడానికి ఈ వారోత్సవాలు అంటూ మండల కేంద్రము లో మావోయిస్టు బాధిత కుటుంబాలు, యువత మావోయిస్టుల వారోత్సవాలకు వ్యతిరేకంగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మావోయిస్టుల వలన నష్టపోయిన బాధిత కుటుంబాల వారు ర్యాలీలో మావోయిజము వద్దు... అభివృద్దే ముద్దు అంటూ వినాదాలు చేశారు. ఈ నెల 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ వారోత్సవాలు ఏ అభివృద్ధికి ఉపయోగపడుతుంది? కనీసం గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రహదారులు, ఆసుపత్రి, గర్భిణులను ఆస్పత్రికి తీసుకువెళ్లాలంటే 108కి ఫోన్ చేయాలంటే సెల్ టవర్ సిగ్నల్ ఉండాలి. ఇటువంటి మౌళిక సదుపాయాలు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో పోరాటం చేయాలంటే జనజీవన స్రవంతిలోకి వచ్చి పోరాటం చేయాలన్నారు. మావోయిస్టులు ఆలోచించి ఉద్యోగ, ఉపాధి, రహదారులు, సెల్ టవర్ల కోసం పోరాటం చేయండి... ప్రజలను చెడు మార్గంలో నడపకండి... మావోయిస్టులు వద్దని మేము ఎందుకు అంటున్నామంటే వాళ్ల వల్ల అభివృద్ధి లేదు అని మావోయిస్టుల వలన నష్టపోయిన బాధిత కుటుంబాల వారు ఆరోపించారు.

## పోలవరం ప్రాజెక్ట్ త్యాగధనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత నిర్లక్షమా..?

### జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి



వి.ఆర్.పురం, జూలై 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయినటువంటి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఉన్నఊరు, పొలం, పుట్ర, సంస్కృతి, సాంప్రదాయాలు అన్ని త్యాగం చేస్తున్న, త్యాగధనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత నిర్లక్షం తగదని జడ్‌పిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి అన్నారు. శుక్రవారం టిడిపి, సిపిఎం నాయకుల బృందం రేఖపల్లిలోని గోదావరి వరద బాధితుల పునరావాస కేంద్రాలను సందర్శించారు. గుడారాల్లో ఆశ్రయం పొందుతున్న వరద బాదితులను వారు పరామర్శించి, వారి సాదక బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు తమకు ఇంత వరకు గుడారాలపై కప్పుకోవటానికి పరదాలు, కిరోసిన్, కూరగాయలు లాంటివి ఏమి అందివ్వలేదని, గడిచిన పది రోజుల నుండి పునరావాస కేంద్రాలు (గుడారాల్లో) ఉంటు నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వరద బాదితులను ఉద్దేశించి, జడ్‌పిటిసి రంగారెడ్డి, మాజీ జడ్‌పిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణలు మాట్లాడారు. వరద బాధితుల పట్ల ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం అవలంభిస్తున్న ఇంత నిర్లక్షం గతంలో ఎన్నడు చూడలేదన్నారు. మండల కేంద్రంలో ఉన్న వరద బాదితుల గోడే ఈ విధంగా ఉంటే, మారుమూల ప్రాంతాల్లో, గోదావరి మార్గంలో గుట్టలపై, అడవుల్లో ఆశ్రయం పొందుతున్న వరద బాదితుల కష్టాలు వర్ణించలేమన్నారు. తక్షణమే ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల పట్ల సహృదయంతో ఆలోచించి, అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## చినమ్మటపల్లి పంచాయితీ పరిధిలోని బాధితులకు నిత్యావసరాల పంపిణీ



వి.ఆర్.పురం, జూలై 28, ప్రభాతవార్త

మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని, సున్నంవారిగూడెం, చిన్నమట్టపల్లి, కన్నాయిగూడెం, చింతరేవుపల్లి, గుండుగూడెం, ప్రత్తిపాక, తృష్టివారిగూడెం ప్రత్తిపాక, వెంకంపాలెం గ్రామాల్లోని 263 కుటుంబాల వరద బాధితులకు శుక్రవారం ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన కంది పప్పు, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, క్యబేజి నిత్యావసరాలను సర్పంచ్ పిట్టా రామారావు, ఎంపిటిసి సభ్యులు పూనెం ప్రతీఫ్ కుమార్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారం సుజాత, వి.ఆర్.ఒ వినోద్ కుమార్, సరియం రవి, గంగరాజు, మహిళ కానిస్టేబుల్ పొడియం దీప, కో-ఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు ముత్యాల మురళి, వాలెంటీర్స్ పండా చుకమ్మ, మడకం మీనా, పైదా కోటేష్, పైదా రుక్మిణి పాల్గొన్నారు.

## పదిరోజులుగా గోదావరి వరద దోబూచులాట


### వరద గుప్పిట్లో జనం, నీట నానుతున్న గ్రామాలు



వి.ఆర్.పురం, జూలై 28, ప్రభాతవార్త

గోదావరినది వరదలు గడిచిన పది రోజులుగా దోబూచులాడుతున్నాయి. భద్రాచలం వద్ద గురువారం తగ్గుముఖం పట్టిన గోదావరి, శుక్రవారం తిరిగి ఉప్పొంగి 52అడుగుల మేర ప్రవహించింది. గోదావరికి వరద మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. దీంతో గోదావరి, శభరి నదుల లోతట్టు ప్రాంతాలైన, పోలవరం ప్రాజక్ట్ ముంపు మండలాలు వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక మండలాల్లోని అనేక గ్రామాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. అనేక గ్రామాల్లో వరద పోటెత్తి, ఊర్లను ముంచేసింది. చాలా చోట్ల రోడ్లన్నీ నీట మునిగాయి. ఫలితంగా రవాణ ఎక్కడిక క్కడ స్తంభించింది. మండల కేంద్రాలకు సమీపంలో ఉన్న ముంపు గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉన్నప్పటికి, మారుమూల గ్రామాల్లోని వరద బాధితుల పరిస్థితి మరింత దయానీయంగా తయారైంది. వరద గుప్పిట్లో చిక్కుకున్న ముపు గ్రామాల ప్రజలు తమకు అవసరమైన నిత్యావసరాలు, అత్యవసరాల కోసం మండల కేంద్రాలకు రాలేని భయానక పరిస్థితి నెలకొంది. రోడ్డు మార్గాల్లోని వరద ముంపు గ్రామాల పరిస్థితే ఈ విధంగా ఉంటే, గోదావరినది పరివాహంలోని రహదారి సౌకర్యంలేని, తుమ్మిలేరు, కొండేపుడి, కొల్లూరు, గొందూరు గ్రామాల్లోని వరద బాధితుల పరిస్థితి మరింత దయానీయంగా తయారైంది. దీనికి ప్రధాన కారణం సంబంధిత గ్రామాల వైపు పోలవరం ప్రాజక్ట్ బ్యాక్ వాటర్ ప్రమాదకర స్దాయిలో సుడులు తిరుగుతూ పోటెత్తటమేనని, ఆ ప్రాంత వాసులు చెప్తున్నారు. ఈ పరిణామంతో సంబంధిత గ్రామాల వైపు వెళ్ళేందుకు గాని, అక్కడి వారు ఈ వైపుకు వచ్చేందుకు గాని ఎవరు సహాసించటం లేదు. దీంతో అక్కడి ప్రజలు నిత్యావసర సరుకులు, అత్యవసర సేవలు, వైద్యం లాంటి వాటికి నోచుకోక నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితులు ఇంకెన్నాళ్ళు చవిచూడాల్సి వస్తుందోనని తలుచుకొని ముంపు ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు.

## ఇంకుడు గుంతలు ఏర్పాటుచేయాలి : వైస్ ఎంపీపీ వీసం నానాజీ



నక్కపల్లి, జూలై 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లిలో వున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పటిష్టవంతమైన ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని వైస్ ఎంపీపీ వీసం నానాజీ సూచించారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో సీతారామరాజు, ఈవోపీఆర్డీ వెంకట నారాయణ తదితరులు ఉపాధి పథకం సిబ్బందికి పలు సూచనలు చేశారు. భూగర్భ జలాల పరిరక్షణ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నీరు నిల్వలేకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నక్కపల్లి 50 పడకల ఆస్పత్రి వద్ద కూడా దీనిని ఏర్పాటు చేయాలన్నారు. తదుపరి మండలంలోని అన్ని గ్రామాల్లో వున్న పాఠశాలలు, ప్రభుత్వ భవనాల వద్ద కూడా వీటిని ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో ఏపీవో భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 4న ఆ రోడ్డుపై ప్రయాణాలు బంద్



ఎస్.రాయవరం, జూలై 28, ప్రభాతవార్త

వచ్చే నెల 4న అడ్డురోడ్డు నుండి నర్సీ పట్నం వెళ్ళే రోడ్డును దిగ్బంధనం చేయ నున్నట్లు సిపిఎం పార్టీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం అడ్డురోడ్డులో తమ శ్రేణులతో కలసి ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. అడ్డురోడ్డు నుండి నర్సీపట్నం వెళ్ళే ప్రధాన రహదారి కోటవురట్ల మండలం అల్లుమియ్య పాలెం జంక్షన్ వరకు పెద్ద ఎత్తున గోతులు పడి, రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఈనెల 12న ప్రయాణికులు చేత సంతకాలు పెట్టించి, ఈ నెల 17న గౌరవ అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి స్పందనలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయినా నేటికీ రోడ్డు మరమ్మతులు చేపట్టలేదు దీనిని నిరసిస్తూ వారంరోజులలోగా అనగా ఆగష్టు 3 లోపుగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని లేని పక్షంలో ఆగష్టు 4న ఈ రోడ్డు దిగ్బంధిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పల రాజు తెలిపారు. ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం చేపడుతున్నామని దీనిని ప్రజలు అర్థం చేసుకొని ఆగష్టు 4న అడ్డురోడ్డు నుండి నర్సీపట్నం వెళ్ళే రోడ్డుపై ప్రయాణాలు పెట్టుకో వద్దని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ ఎం.సత్యనారాయణ, కె.సుబ్బాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి రాక



విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జ్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శనివారం విశాఖపట్నం రైల్వేస్టేషన్‌కు ఉదయం 3.50 గంటలకు చేరుకుంటారని నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వైసీపీ శ్రేణులు కోరారు.




11లో

# సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించండి

-ప్రతి శుక్రవారం డ్రై- డే పాటించండి

-నుయ్యిలో గంబూసియా చేపలు వదిలిన నగర మేయర్


విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

శనివారం, 29 జూలై 2023

7


# చిన్నమ్మా! మరిది మాయలో పడకమ్మా!

-మాయల్ ఫకీర్ మరిది ఇచ్చిన స్క్రిప్ చదివి రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు - మీ తండ్రీ పార్టీని స్వాధీనపరుచుకుని రాజకీయాల చేసుకో!

-ఖర్చు పెడుతున్న ప్రతి పైసాకు ప్రభుత్వం లెక్క చెపుతుంది

: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి మంత్రి అమర్నాథ్ సెటైర్లు



విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ తాజా వ్యాఖ్యలపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు రాష్ట్రం అప్పులు ఊబిలో ఉందని నిధులు దుర్వినియోగం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు తప్పు చెఉతోందని పురంధేశ్వరి చేసి వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు శుక్రవారం స్థానిక సర్క్యూట్ హోస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురందేశ్వరి బిజెపి అధ్యక్షురాలిగా మాట్లాడటం లేదని బాబు జనతా పార్టీ అధ్యక్షురాలుగా మాట్లాడుతోందని వ్యాఖ్యానించారు. మరిది ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ ఆమె రాష్ట్ర ప్రభుత్వంపై అర్ధం పర్ధం లేదని హెచ్చరించారు. మీ తండ్రి మిగతా 11లో

# ఆగస్టు 1న ఇనార్బిట్ మాల్‌కు సీఎం శంకుస్థాపన

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్





11లో

# విశాఖలో పురంధేశ్వరికి ఘనస్వాగతం

గజమాలలు, పూలమాలలతో స్వాగతించిన బీజేపీ శ్రేణులు, అభిమానులు



11లో

# టిడిపిలో నాయకత్వ పక్షవాతం

## ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 28, ప్రభాతవార్త

టిడిపి పార్టీలో నాయకత్వ పక్షవాతం నెలకొందని, వారి నిర్ణయాల్లో అస్పష్టత, విశ్వాస లోపం స్పష్టంగా కనిపిస్తుందని రాజ్యసభ సభ్యులు,వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలను తనదైన శైలిలో స్పందించారు. టిడిపి వ్యవహారశైలి రెండు ముక్కల్లో చెప్పాలంటే వారు ఏమి ఆలోచిస్తారో అది చేయరు. ఏమి చేస్తారో అది ఆలోచించకుండా చేస్తారని అన్నారు. తెలుగుదేశంపార్టీ ఎన్డీఎలో చేరాలనుకుం టున్నప్పటికి అస్పష్టత, విశ్వాసలోపంతో ఎటూ తేల్చుకోలేకపోతుందన్నారు.

# కేంద్రం నిధులన్నీ దుర్వినియోగం చేస్తున్న వైసీపీ

-ఏపీకి బీజేపి ఏమీ చేయలేదని దుష్ప్రచారం -అన్ని రంగాల్లోనూ అధ్వానం

-ఉత్తమ విధానంలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు కార్మికుల సంక్షేమం

: బీజేపి ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి




విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అందిస్తున్న నిధులను వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నారని తిరిగి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి మండిపడ్డారు. శుక్రవారం నగరానికి విచ్చేసిన ఆమె లాసన్స్ బే కాలనీలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం 21 వేల ఇల్లు మాత్రమే నిర్మాణాలు చేశామని వెల్లడించారని దీనిపై వైసీపీ శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రూ. 18.40 కోట్లతో రైల్వే కొత్తవలస డబ్లింగ్ ఏర్పాటు చేశామన్నారు. రూ.వెయ్యి మిగతా 11లో

# ప్రాజెక్టుల కోసం చంద్రబాబు చేసిందేమి లేదు

## ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 28, ప్రభాతవార్త

టిడిపి ప్రోజెక్టుల దగ్గరే నిద్రపోయా అని చంద్రబాబు చెబుతున్న అవుకు, తోటపల్లి రిజర్వాయర్ల ఆధునీకరణ పనులు వైఎస్సార్ హయాంలోనే మొదల య్యాయని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి గుర్తుచేసారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాతే 4 టిఎంసిల అవుకు జలాశయం పూర్తయ్యిందని తెలిపారు. మధ్యలో బాబుగారు చేసింది పనులు కొనసాగింపేనని చేసిందేమి లేదని అన్నారు.మదనపల్లె బహుదా మైనర్ ప్రాజెక్ట్ 1978లోనే పూర్తయ్యిందని, చంద్రబాబు నిద్రపోయింది ఎక్కడో, ఏ ప్రాజెక్ట్ వద్దో మిగతా 11లో

## రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్టా

# ప్రజలు అప్రమత్తంగా వుండాలి

ఏపీఈపీడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్



విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్టా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ సూచించారు. ఈ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలను పర్యవేక్షిం చడానికి జిల్లా కేంద్రాల్లో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయంలో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్నికల్ నియంత్రణలో ఈ పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వున్న టోల్ ఫ్రీ నెంబర్ 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫాను లేదా అధిక వర్షాల వలన విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలకు సంబంధించి అన్ని పనులు పూర్తయ్యే వరకు 24 ఇన్‌టు 7 ఈ పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తాయి అన్నారు. ప్రజలు తమ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మిగతా 11లో

# మాటలు చెప్పి చేతులు ఊపి వెళ్లిపోవడానికి రాలేదు..

-సమస్యల పరిష్కార ధ్యేయమే గడప గడపకు మన కార్యక్రమం - ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం -వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



11లో

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను

-నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటాను

-పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను, నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటానని పశ్చిమనియోజకవర్గం సమన్వకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మిగతా 11లో

# విశాఖ ఉత్తర నియోజక వర్గంలో టిడ్కో గృహాలు పట్టాలు పంపిణీ పండుగ

ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్

పేదవాడి సొంతింటి కల సాకారం కావాలి : కెకెరాజు



8లో

# నరవ ఎస్టిపిని సందర్శించిన జివిఎంసీ కమిషనర్



11లో

# టీడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

-జోగి రమేష్ మంత్రి వర్గం నుంచి తొలగించాలి

: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు




విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

జోగి రమేష్‌ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని జిల్లా తెలుగుదేశం అధ్యకులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై మంత్రి జోగి రమేష్ విమర్శలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం గాంధీ విగ్రహం దగ్గర పల్లా అధ్యక్షతన నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మిగతా 11లో

# విశాఖలో బ్రో బ్లాక్ దందా...!

- టికెట్ రూ. 500 నుంచి రూ. 1000 వరకు

- ప్రేక్షకుల జేబులకు చిల్లు



11లో

# గోవా నుంచి విశాఖకు అక్రమ మద్యం

- నిఘా వేసిన స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు

- ముగ్గురు అరెస్ట్... 290 మద్యం బాటిళ్లు స్వాధీనం



10లో

## సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన

యలమంచిలి, జూలై 28 ప్రభాతవార్త



గతకొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై విద్యుత్ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో 2వరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సిబ్బంది నల్లబాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూ భోజన విరామసమయంలో యలమంచిలి ఆఫీసువద్ద యలమంచిలి సెక్షన్ సిబ్బంది నిరసన తెలియచేసారు. పొరుగుసేవల సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఎనర్జీ అసిస్టెంట్లు సర్వీసును క్రమబద్ధీకరించాలని వేతనసవరణ చేయాలని పలుడిమాండ్లపై నిరసన తెలియచేసారు.

## వై.రామవరంలో విలీనం చేయండి మహాప్రభో!

### ఎం.భీమవరం, యు.చీడిపాలెం పంచాయితీ గిరిజనుల మొర

కొయ్యూరు, జూలై28, ప్రభాతవార్త

మండలకేంద్రానికి సుదూరంగా, అభివృద్ధికి ఆమడదూరంగా ఉన్న తమ గ్రామపంచాయితీలను దగ్గరలోని వై.రామవరం మండలంలో విలీనంచేయాలంటూ మండలంలోని మారుమూల ఎం.భీమవరం, యు.చీడిపాలెం పంచాయితీలకు చెందిన గిరిజనులు కోరుతున్నారు. ఈమేరకు జిల్లాకలెక్టర్, పాడేరు సబ్‌కలెక్టర్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, అరకుఎంపి గొడ్డేటిమాధవిలకు వినతులు అందించనున్నట్లు ఆ పంచాయితీల గిరిజనులు తెలిపారు. తమ పంచాయితీ గ్రామాలకు మండలకేంద్రానికి వెళ్లాలంటే బస్‌రూట్‌లో అయితే సుమారు 170కి.మీ.లు, అడ్డదారిలో అయితే సుమారు 100కి.మీ.లదూరంమేర ప్రయాణించాల్సి ఉంటుందని, దీనితో తామంతా మండలకేంద్రానికి వెళ్లాలంటే సమయాన్ని వెచ్చించలేక, ఆర్థికభారం భరించలేక ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు వాపోతున్నారు. తమకు దగ్గరలోఉన్న వై.రామవరం మండలంలో విలీనం చేయాలన్న డిమాండ్ గతకొన్ని సంవత్సరాలనుండి ఉన్నప్పటికీ అప్పట్లో జిల్లాలు వేరుకావడంతో విలీనం అంతసులభతరం కాలేదని, అయితే ఇప్పుడు వై.రామవరం మండలం కూడా అల్లూరిసీతారామరాజు జిల్లాలోనే ఉన్నందున విలీనప్రక్రియ సులభతరమవుతుందని గిరిజనులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వకార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రమే తమగ్రామాలకు అధికారులు విచ్చేస్తారని, సాధారణ సమయంలో తమ గ్రామాలను కన్నెత్తిచూసే నాధుడే లేరని గిరిజనులు వాపోతున్నారు. కనీసం సరైనరోడ్డు సదుపాయాలు కూడా లేని తమ పంచాయితీలను వై.రామవరం మండలంలో విలీనం చేయడంవలన తమకు తొంభైశాతంమేర కష్టాలు తగ్గుతాయని గిరిజనులు అభిప్రాయపడుతున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయమై స్పందించి తమకు న్యాయంచేయాలని ఈ రెండు పంచాయితీల గిరిజనులు కోరుతున్నారు.

## జిసిసి నిల్వ గిడ్డంగిని తనిఖీ చేసిన పివో

### బియ్యం-పప్పు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం

చింతూరు జూలై28 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరె శుక్రవారం చింతూరులో ఉన్న జిసిసి నిల్వ గిడ్డంగిలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జిసిసి అధికారులతో మాట్లాడుతూ వరద సహాయక చర్యల్లో భాగంగా బియ్యం,పప్పు వివిధరకాల సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని ఆయన జిసిసి అధికారులను ఆదేశించారు. చింతూరు మండలానికి 155 మెట్రిక్ టన్నుల బియ్యం,5000కేజిల పప్పు,వి.ఆర్.పురం మండలానికి 152 మెట్రిక్ టన్నుల బియ్యం,కూనవరం మండలానికి 139 మెట్రిక్ టన్నుల బియ్యం,5400కేజిల పప్పు,ఎటపాక మండలానికి 110 మెట్రిక్ టన్నుల బియ్యం,1000కేజిల పప్పు చేరవేటం జరిగిందని,నాలుగు మండలాల్లో వరదల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని శాఖల అధికారులు,సిబ్బంది విధులు నిర్వహించాలని ఆయన కోరారు.

## ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను మోడరన్ ఫెర్టిలైజర్ రిటైల్ షాపులుగా రూపాంతరం

నక్కపల్లి, జూలై 28 ప్రభాతవార్త



భారతదేశప్రధానమంత్రి నరేంద్రమోది కిసాన్ సేవా కేంద్రాలను ఎరువుల రిటైల్ షాపులుగా మార్చుతున్నారు. దేశంలో ఉన్న 8కోట్లషాపులను కిసాన్ సమృద్ధికేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. మొదటి విడతగా 1.25లక్షల షాపులను ప్రారంభించినట్లు అనకాపల్లి జిల్లా వైస్‌ప్రెసిడెంట్ పొల్నాటి నానాజి నక్కపల్లిమండలం ఉపాధ్యక్షులు గట్టెంనానాజీ అన్నారు. ఈషాపుల్లో యూరియా రైతులకు అందుబాటులోనికి తెస్తున్నట్లు తెలిపారు. అలాగే తక్కువధరలకు విత్తనాలు ఎరువులు వ్యవసాయ పనిముట్లు యంత్రాలను రైతులకు సబ్సిడిపై అందిస్తున్నట్లు తెలిపారు. వేంపాడు పిఏసిఎస్ వద్ద జరిగిన ఈకార్యక్రమంలో ఎరాజు, రామకృష్ణ, వేంపాడుగ్రామవైస్‌ప్రెసిడెంట్ అయినంపూడి అప్పలరాజు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దను పరిశీలించిన ఎంఈవో నరేష్

నక్కపల్లి, జూలై 28 ప్రభాతవార్త



నక్కపల్లి బిసి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని స్థానిక మండల విద్యాశాఖాధికారి నరేష్ పరిశీలించారు. మెనూప్రకారం వండుతున్నారా లేదా అన్న విషయంపట్ల విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తంచేసారు. అనంతరం పాఠశాలలో అమలు చేస్తున్న టరల్ అభ్యసనా సామర్థ్యాలను అంచనావేసే రికార్డులను పరిశీలించారు. అన్నిపాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రణాళికలు సిద్ధంగా ఉంచాలన్నారు. పఠనానైపుణ్యం పెంపొందించాలని అభ్యసనావార్త్యాంతో బోధన చేయాలన్నారు. జిల్లాఉన్నతాధికారులు పాఠశాలలు సందర్శన సమయంలో ప్రతి విద్యార్థియొక్క వెనుకబడిన విద్యార్థుల కోసం అమలుచేస్తున్న అంశాలను తెలియచెయ్యాలని ఎంఈవో నరేష్ పేర్కొన్నారు.

## పెదగుమ్ములూరులో పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం

నక్కపల్లి, జూలై 28 ప్రభాతవార్త



ఎస్రాయవరం మండలం పెదగుమ్ములూరు గ్రామంలో ఇక్కడ ఆర్బికె కేంద్రంలో భారత దేశప్రధానమంత్రి నరేంద్రమోడీ రాజస్థాన్లో రైతుసంక్షేమ కార్యక్రమాలను విడుదలచేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈకార్యక్రమంలో భాగంగా రైతులకు సబ్సిడీలు తదితర అంశాలను విధివిధానాలను రైతులకు అవగాహన కలుగచేసారు. 8.5కోట్లమంది రైతులకు 14వవిడత పిఎం కిసాన్‌సమ్మాన్ నిధి రైతులఖాతాలో జమచేసినట్లు వివరించారు. బిజెపికిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజిల్లా కన్వీనర్ పాకలపాటిరమేశ్‌రాజు. నాయకులు సూర్యారావు, జిరయ్య, వైజాపాలనాయకులు ఎలమజిరాజు, వైకుంఠకుమార్‌రాజు, వైజ్ఞను పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండండి!!

### మోసగాళ్ళ ఉచ్చులోపడి మోసపోకండి!! : పేట సిఐ అప్పలరాజు

పాయకరావుపేటరూరల్, జూలై 28 ప్రభాతవార్త



సైబర్‌నేరాలు జరుగుతున్న ప్రస్తుత కాలంలో మోసగాళ్ళ ఉచ్చులో పడి వారి మాయ మాటలకు మోసపోరాదని పాయకరావుపేట సిఐ అప్పలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీప్రకాష్ కాలేజీలో సైబర్‌నేరాళ్ళ ఉచ్చులో పడి యువత మోసపోరాదంటూ అవగాహ నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ అప్పలరాజు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో సైబర్‌నేరగాళ్ళు పలురూపాలలో వినియోగించి మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వాట్సప్ గ్రూపులలో అమ్మాయిల ఆడవాళ్ళు ఫోటోలు పెట్టి తద్వారా లోబరుచుకుని బ్లాక్‌మెయిల్ పాల్పడుతున్నట్లు తెలిపారు. మొబైల్‌ఫోన్లలో లింక్ ఓపెన్‌చేసి ఈప్రక్రియలో ఓటిపి చెప్పమని అడగడం ఓటిపి చెప్పడంతో అకౌంట్లలో సొమ్ములు కాజెయ్యడం అలాగే క్రెడిట్‌కార్డు లిమిట్లు పెంచుతామని చెప్పి డబ్బులు అకౌంట్లలోనుండి దోచెయ్యడంలో సైబర్ నేరగాళ్ళు పెచ్చుమీరిపోయారని ఈవిషయంలో వాళ్ళమాటలు విశ్వసించకుండా యువత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆన్‌లైన్ షాపింగ్‌కి క్రాకర్స్ 12లక్షలు అలాగే 30లక్షలు మీకు లక్కీ డ్రా వచ్చిందని దానికోసం ముందుగా మీరు సొమ్ములు చెల్లించాలని చెప్పడంలో సైబర్‌నేరగాళ్ళు సిద్దహస్తులని ఏమాత్రం వారి మాటలను యువత నమ్మరాదన్నారు. సైబర్‌నేరగాళ్ళు ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నందువల్లనే అతిజాగ్రత్తగా వ్యవహరించాలని సిఐ అప్పలరాజు యువతకు ఈకార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.

## తుపాకి నీడలో ఆంధ్రా ఒడిశా బోర్డర్

### ప్రారంభమైన 'మావో'వారోత్సవాలు- కూంబింగ్‌లో పోలీసు బలగాలు

కొయ్యూరు, జూలై 28, ప్రభాతవార్త



ఆంధ్రా, ఒడిశా బోర్డర్(ఎఒబి)లో శుక్రవారం నుంచి మావోయిస్టు వారోత్సవాలు ప్రారంభమవడంతో పోలీసులు ముందు జాగ్రత్తగా అప్రమత్తమయ్యారు. ప్రతిఏడాది మావోయిస్టులు ఎఒబిలో జూలై28 నుండి ఆగస్టు3 వరకు వారోత్సవాలు నిర్వహించడం పరిపాటే. ఈ వారోత్సవాలు హింసాత్మకసంఘటనలకు పాల్పడటంద్వారా తమ ఉనికిని చాటుకోవడం మావోయిస్టులకు అలవాటు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుండి వారోత్సవాలు ప్రారంభమైరందున ఎటువంటి హింసాత్మకసంఘటనకు జరగకుండా నిరోధించేందుకు పోలీసుశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఏజన్సీలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో సిఐ,ఎస్ఐల నేతృత్వంలో ముమ్మరకూంబింగ్ నిర్వహిస్తున్నారు. వాహనతనిఖీలు నిర్వహిస్తూ అనుమానితులను ప్రశ్నించి విడిచిపెడుతున్నారు. అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీచేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా శుక్రవారం మంప పోలీసుస్టేషన్ పరిధిలోని బూదరాళ్లరోడ్డులో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ నేతృత్వంలో ఎపిఎస్పీ బలగాలు కూంబింగ్ నిర్వహించడంతోపాటు , వాహనతనిఖీలు చేపట్టారు. సంఘవిద్రోహశక్తులకు సహకరించవద్దని, అనుమానితులు గ్రామాల్లోనికి ప్రవేశిస్తే తమకు సమాచారమివ్వాలని, ఎటువంటి హింసాత్మకసంఘటనలు జరక్కుండా ప్రశాంతవాతావరణం ఉండటానికి ప్రజలు తమకు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు.

## విద్యార్థులకు 'మెనూ'ను సక్రమంగా అందించాలి!

### యు.చీడిపాలెం ఆశ్రమపాఠశాలను తనిఖీచేసిన ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్

కొయ్యూరు, జూలై28, ప్రభాతవార్త



ఆశ్రమపాఠశాలలు, వసతిగృహాల్లోని విద్యార్థులకు మెనూను సక్రమంగా అందించాలని ఎటిడబ్ల్యుఓ పి. క్రాంతికుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని మారుమూల యు.చీడిపాలెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేసారు. విద్యార్థులతో కలిసి భోజనంచేసారు. ప్రతిరోజూ విద్యార్థులకు అందుతున్న మెనూ తీరును విద్యార్థులవద్ద వాకబుచేసారు. పాఠశాల నిర్వహణ, వసతిసౌకర్యాలు, జెవికెకిట్లుపంపిణీ తదితర అంశాలగూర్చి సిబ్బందిని ఆరాతీసారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శతశాతం ఉండటంపై ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్ సంతృప్తి వ్యక్తంచేసారు. మెనూ అమలుపట్ల, వసతిసౌకర్యాల నిర్వహణపట్ల సిబ్బందికి తగుసూచనలు,సలహాలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం మిరియాలరాజుబాబు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలే జగన్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష

### పాలన తెలుసుకోండి,జగన్‌నే ఆశీర్వదించండి-యువనేత గొడ్డేటిమహేష్

కొయ్యూరు, జూలై28, ప్రభాతవార్త



సిఎం జగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వానికి సంక్షేమపథకాలే శ్రీరామరక్ష అని వైసిపి జిల్లాగ్రీవెన్‌సెల్ అధ్యక్షుడు, అరకుఎంపి గొడ్డేటిమాధవి సోదరుడు గొడ్డేటిమహేష్ అభివర్ణిం చారు. శుక్రవారం ఆయన మండలం లోని అంతాడ పంచాయితీ, ఎద్దు మామిడిగ్రామంలో పర్యటించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఎటువంటి వివక్షకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకుని అందరికీ సంక్షేమపథకాలను ఆందిస్తున్న ఘనత దేశంలో ఒక్క సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పాలనలో ఎటువంటి కుల,మత, రాజకీయ,వర్గ,వర్ణ విబేధాలకు తావులేకుండా ప్రజలందరినీ సమానంగా చూడటం ఒక్క జగన్‌కే చెల్లిందన్నారు. గతంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి కూడా ప్రస్తుతం జగన్ అమలుచేసినన్ని సంక్షేమపథకాలను అమలుచేయలేదన్నారు. మరలా రానున్న సార్వత్రిఎ ఎన్నికల్లోనూ సంక్షేమముఖ్యమంత్రి జగన్‌నే ఆశీర్వదించాలని గొడ్డేటిమహేష్ కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుర్లా చంద్రరావు, వైసిపినేతలు సెగ్గెబాలరాజు, సెగ్గెనూకరాజు, భీమరాజు, సత్య,పవన్, వాలంటీర్లు, గృహసారథులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జెడ్డంగి ఎస్ఐ బదిలీ

రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ బదిలీ అయ్యారని సిఐ షేక్‌బాజీలాల్ తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయానికి రిపోర్ట్ ఇవ్వాలని ఎస్ఐ అన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి ఎస్ఐ టి.రఘునాద్‌రావు జెడ్డంగి ఎస్ఐగా బదిలీపై రానున్నారని సిఐ అన్నారు. 2021 సం.డిసెంబర్ 29 తేదీన జెడ్డంగి ఎస్ఐగా షరీఫ్ గంగవరం పోలీస్‌స్టేషన్ (అల్లూరిజిల్లా) నుండి బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. గంగవరం, జెడ్డంగి పోలీస్‌స్టేషన్లు కలిపి 4సం.లు పాటు ఎస్ఐగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసినట్లు షరీఫ్ తెలిపారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన

రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త



విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఎపిఇపిడిసియల్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేసారు. జెఏపి నాయకులు సురేష్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సిఐటియు నాయకులు పుట్టా రామరాజు సంఘీబావం తెలిపారు. ఈసందర్భంగా రామరాజు మాట్లాడుతూ వినియోగదారులను విద్యుత్ సమస్యలను అహర్నిషలు శ్రమిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమానపనికి సమానవేతనం అంటూ పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే 10 తేదీనుండి సమ్మెకు దిగుతామని జెఏసి నాయకులు సురేష్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్, రాంబాబు, చిట్టిబాబుదొర, కిరణ్, చిట్టిబాబు, దొర, ప్రసాద్,రాఘవ, శివ, లోవప్రసాద్, గణేష్ పాల్గొన్నారు.

## ఏలేశ్వరం..జె.అన్నవరం రోడ్డు పరిస్థితిపై టోల్ ఫ్రీ నెంబరుకి ఫిర్యాదు

### మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ

రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త



కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి జె.అన్నవరం వరకూ ఉన్న ఆర్అండ్‌బి రోడ్డు పరిస్థితిపై శుక్రవారం 1902 టోల్‌ఫ్రీ నెంబరు ఫోన్ చేసి సమస్యను తెలిపినట్లు రాజవొమ్మంగి మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ తెలిపారు. ఈరహదారి ఆదారంగా అల్లూరి జిల్లాలో గల అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి, కొయ్యూరు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతాలకు ఏలేశ్వరం, నర్సీపట్నం, రాజమహేంద్రవరం డిపోలకు చెందిన బస్సు సర్వీసులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయని అన్నారు. గోతులులో వాహనాల దిగితే మరమ్మత్తులకు గురౌతున్నాయన్నారు. అత్యవసర వైద్యసేవలకు కాకినాడ, రాజమహేంద్రవరం వెళ్ళాలన్నా ఇదే రహదారి అని అన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరినట్లు వెంకటరమణ తెలిపారు.

## సమస్యలపై విద్యుత్‌శాఖ ఉద్యోగుల నిరసన

పాయకరావుపేట, జూలై 28 ప్రభాతవార్త



విద్యుత్‌శాఖ ఉద్యోగులు సమస్యలపై విద్యుత్ ఉద్యోగుల జేఏసి ఇచ్చిన పిలుపుమేరకు పాయకరావుపేటలో విద్యుత్‌శాఖ సిబ్బంది విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయం వద్ద నల్లబేడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగుల జీతాలు పెంచాలని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా రాత్రిపగలు తేడాలేకుండా ఉద్యోగాలు నిర్వహిస్తూ వర్షాల సమయంలో వరదల్లో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విదులు నిర్వహించే మాకు జీతాలు కూడా కష్టానికి తగినంతగా ఇచ్చి ఆదుకోవాలన్నారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగభద్రత కల్పించి ఆదుకోవాలని సిబ్బంది కోరారు. పెరిగిన పనికి భారానికి తగ్గట్టుగా పోస్టులు భర్తీచేయాలని కోరారు. విద్యుత్‌శాఖలో ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్‌చేసారు. బకాయి పడిన కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జెఏసి నాయకులు ఎల్‌నూకరాజు, సిహెచ్‌వి సత్యనారాయణ, ఎన్‌సత్యనారాయణ, వైరాజయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

## జోలాపుట్టు నుంచి 2వేల క్యూసెక్కుల నీరు విడుదల

ముంచంగిపుట్టు, జూలై 28, ప్రభాతవార్త



ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రానికి నీరు అందించే ప్రధాన జోలాపుట్టు జలాశయంలో రోజు రోజుకు నీటి స్థాయి పెరుగుతూ ఉండడంతో జలాశయ అధికారులు అప్రమత్తం అయ్యారు. జలాశయం నుంచి రెండు పవర్ స్లేసి గేట్లు ఎత్తి 2వేల క్యూసెక్కుల నీటిని దిగువన డుడుమ జలాశయంలోకి విడుదల చేస్తున్నారు. జోలాపుట్టు జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 2750 అడుగులు కాగా శుక్రవారం ఉదయం నాటికి 2704 అడుగులగా నీటి మట్టం నమోదు అయ్యింది. గత ఏడాది ఇదే రోజుకు 2697 అడుగుల నీటి మట్టం ఉండేది. గత ఏడాదితో పోలిస్తే 7 అడుగుల నీటి మట్టం అధికంగా ఉంది. దిగువనున్న డుడుమ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 2590 అడుగులు కాగా ప్రస్తుతం 2581.20 అడుగుల నీటి మట్టం ఉంది. సరిహద్దులో గత కొన్ని రోజులుగా విస్తరంగాకురుస్తున్న వర్షాలతో జలాశయ అధికారులు ప్రాజెక్టు ఉన్నత అధికారుల ఆదేశాలతో నిరంతరం నీటి మట్టం అంచనా వేస్తూ పర్యవేక్షిస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అరకులోయ, జూలై 28, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ కే.పద్మలత, పట్టాసి చలపతిరావు, ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, అధ్యాపకులు, ఒప్పంద అధ్యాపకులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించి వారి కళలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిజం చేశారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా పదివేల మందికి పైగా ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయ తలపెట్టిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఒప్పంద అధ్యాపకులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలా ఉండగా ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జీవోను వచ్చే నెల 7 న ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భారతీరత్నం, వైసిపి నాయకులు అరకు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ కిలో రాజా రమేష్ బోస్, అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గెడ్డం నరసింగరావు, ఎంపీటీసీ, ఎల్బి భీమరాజు, నరసింగరావు, ఎం.బాలరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనల పై సిపిఎం పార్టీ నిరసన... మతోన్మాదం దిష్టిబొమ్మ దగ్ధం

అరకులోయ, జూలై 28 ప్రభాతవార్త



మణిపూర్ ఆదివాసి మహిళలపై జరిగిన అత్యాచారానికి వ్యతిరేకంగా అరకులోయ నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా నాయకులు మతోన్మాదం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మతోన్మాద కార్పొరేట్ శక్తుల ప్రయోజనం కోసం బిజెపి, ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం మే మణిపూర్ కుక్కి నాగి ఆదివాసి మహిళలను నగ్నంగా రోడ్డుమీద ఊరేగించి చిత్రహింసలు చేసి, రాక్షసుల్లాగా ప్రవర్తించి, ప్రాణాలు తీసి సభ్య సమాజానికి తలదించేలాగా చేశారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న బిజెపి బిరణ్ సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతకాని పరిపాలన వలనే ఆదివాసుల పైన నిత్యం దాడులు జరుగుతున్నాయని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలపై రోజురోజుకీ అల్లరి మూకల దాడి పెరుగుతున్నాయని అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమం కేవలం మైతిలకు, కుక్కిలకు మధ్య మత ఘర్షణలు కాదని, మణిపూర్‌లో ఉన్న ప్రత్యేక అటవీ సంపదను బడా కార్పొరేట్ శక్తులైన అంబానీ, అధానిలకు కట్టబెట్టడానికి జరుగుతున్న కుట్ర అని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అండదండలతో దేశమంతా మత విసాన్ని నింపి మత ఉన్మాదని, సృష్టిస్తూ హింసాత్మకమైన ఘటనలు సృష్టించి, అధికార దాహం తీర్చుకుంటుందన్నారు. ఈ దేశాన్ని డబుల్ ఇంజన్ పరిపాలిస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆదివాసి చట్టాలపై, హక్కులపై తీవ్రంగా దాడులు జరుగుతున్నాయని చెప్పారు. మహిళలకు భద్రత లేదని, మణిపూర్ రాష్ట్రంలో శాంతి, భద్రతలు లోపించాయని, గత రెండు నెలలుగా కుక్కి, నాగి ఆదివాసి మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు బహిరంగ జరిగినప్పటికీ ఎటువంటి సమాచారం బయటకు వెళ్ళనివ్వకుండా సెల్ సిగ్నల్ బంద్ చేసి క్రూరమైన సంఘటనలకు పాల్పడ్డారాన్నారని అన్నారు. మణిపూర్‌లో జరిగిన అమాయనుషమైన ఘటనలు యావత్ ప్రపంచానికి తెలిసి భారతదేశ పరిపాలన అభివృద్ధిపై నవ్వుకుంటున్నారన్నారు ఇటువంటి సంఘటనలు జరగడానికి కారణమైన మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ని తక్షణమే భర్త రఫ్ చేసి, శాంతి భద్రతలు నెలకొల్పాల్సిన అవసరం ఉందని అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమం, హింసకాండలకు వ్యతిరేకంగా పార్లమెంట్లో కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలు అవిశ్వాస తీర్మానం పెడితే, మన రాష్ట్రంలో ఉన్న వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, టిడిపి పార్టీ మాత్రం సంపూర్ణంగా బిజెపికి మద్దతు ఇచ్చేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.లోకనాథం, అల్లూరి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి పాచిపెంట అప్పల నరసయ్య, అనంతగిరి జెడ్పిటిసి దిశరి గంగ రాజు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిలో సురేంద్ర, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బీ.చిన్నయ్య పడాల్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు, పి.బాలదేవ్, పి.సురేష్, సుంకరమెట్ట సర్పంచ్ గెమ్మెలి చినబాబు, సిహెచ్ గురుమూర్తి, పాంగి మగ్గన్న, పద్మాపురం పంచాయితీ ఉపసర్పంచ్ జన్ని భగత్ రామ్, కె.బుజ్జి బాబు, పాంగి నానిబాబు, పాంగి రామన్న, సిహెచ్ గురుమూర్తి, కె.మగ్గన్న, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తాం


యలమంచిలి, జూలై 28, ప్రభాతవార్త



స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డిడి ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీవోస్ హోమ్‌లో సర్వసభ సమావేశం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ యూనిట్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పెన్షనర్ల అనేక సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. పెన్షనర్ల, ఫ్యామిలీ పెన్షనర్లకు అన్ని విధాల అసోసియేషన్ ఆదుకుంటుందని వెల్లడించారు. అనంతరం 14 మంది 75సం.లు నిండిన విశ్రాంతి ఉద్యోగులకు సన్మాన నిర్వహించారు. జిల్లా కార్యదర్శి టి.కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి డి.ఎస్.ఎన్ మూర్తి, జిల్లా సంయుక్త కార్యదర్శి టివి రవణమూర్తి, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష.. జనులకు సర్వదా రక్షా : విప్ ధర్మశ్రీ

చోడవరం, జూలై 28, ప్రభాతవార్త



ప్రజలకు ఎటువంటి ఇబ్బందులేకుండా సకాలంలో ఇంటి వద్దకే చేరుస్తున్న జగనన్న సురక్ష జనులకు సర్వదా రక్షగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చోడవరం మండలం కండిపల్లి, జన్నవరం, బుచ్చయ్యపేట మండలం పెదపూడి భీమ వరం గ్రామాల్లో నిర్వహించిన సురక్ష కార్యక్రమాల్లో పాల్గొని సుమారు 3000 మందికి సురక్ష పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవా లని కోరారు. గతంలో ఈ పత్రాలు పొందాలంటే అనేక ఇబ్బందులు పడేవారిని, వ్యయ ప్రయాసాలకు గురయ్యే వారిని అటువంటి పరిస్థితుల్లో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 11 రకాల సురక్ష పత్రాలు నేరుగా అందించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో టిడ్కో గృహాలు పట్టాలు పంపిణీ పండుగ..

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు ఎఎస్సార్ నగర్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 45వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో టిడ్కో గృహాలకు సంబంధించిన 280 మంది లబ్ధిదారులకు శుక్రవారం పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరై పలువురికి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటికల సాకారం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధికి పెద్ద పేట వేసిన ముఖ్యమంత్రి పేదవాడు సొంత ఇల్లు కలిగివుండే విధంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేసారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబ్బు కట్టించుకొని లబ్ధిదారులకు ఇల్లు కట్టి ఇవ్వడంలో విఫలమయ్యారని మా ప్రభుత్వంలో వారి నగదును వారికి తిరిగి వాపసు చేయడమే కాకుండా లబ్ధిదారులు అందరికీ ఉచితంగా టిడ్కో గృహాలు కట్టి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 45వార్డు అధ్యక్షులు పైడి రమణ, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, జోనల్ కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ, యుసిడి పిడి పాపునాయుడు, ఏపిడి పద్మావతి, ఇతర అధికారులు, 45వార్డు నాయకులు హరిపట్నాయక్, ఆది లక్ష్మీ, నాయుడు, నేపాల్ శ్రీను, సన్నీ, బాబూరావు, రాజు, దుర్గా, గణపతి, మాత ఇసు, మహేష్, సతీష్, గౌరీష్, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వెరిఫికేషన్‌లో బిఎల్వోలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

బుద్ద నాగ జగదీష్



అనకాపల్లి, జూలై 28, (ప్రభాతవార్త)

స్థానిక చిన్న రాజుపేట వడ్డీల వీధి, పిల్లా వారి వీధికు ఎర్రవారి వీధి 194, 195 బూతుల వాటర్ వెరిఫికేషన్ను బిఎల్ఓ ఆఫీసర్ పద్మ సురేష్ పరిశీలిస్తుండగా ఆరితోపాటు మాజీ కౌన్సిలర్ కుప్పిలి జగన్‌మోహన్ రావు పిల్ల తారకేష్, కాండ్రుగుల జగదీష్, రేబాక వరం కోటిని సన్యాసమ్మ బోడి వెంకట్రావు కోటి రామకృష్ణ మల్ల శివన్నారాయణ సుగ్గు రామారావు, కర్రి కృష్ణ దూళి శివ నాగుల మానేళ్ళ తదితరులతో పాటు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రత్యేకంగా ఈ బృందంతో బుద్ద నాగజగదీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అవ్వాలని దొంగఓట్లు నివారించే బాధ్యత అన్ని రాజకీయ పార్టీలతో పాటు బిఎల్వోలు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని చనిపోయిన వారు 46గురు డబల్ ఎంట్రీలు ఒకే ఓటర్ లిస్టులో 21పేర్లు నమోదయ్యాయన్నా ఈ ప్రాంతం నుండి 133 మంది ఓటర్లు వెళ్లిపోయారని ఇటువంటి వారి లిస్ట్ నమోదులు గమనించారని ప్రాంతం నుంచి వేరు ప్రాంతాలకు వలస వెళ్లిపోవడం పోయిన వారిని వాటర్ జాబితానుంచి తొలగించాలన్న విషయాన్ని కూడా బిఎల్ఓ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని నాగజగదీష్ హితవు పలికారు.

## వృధా చేసిన ఆహారం నుంచి పంటలకు కంపోస్ట్ తయారీ

### ఉత్తరాంధ్ర రైతులకు గీతంలో శిక్షణ



విశాఖపట్నం, జూలై 28, (ప్రభాతవార్త)

గృహాల్లో, హోటళ్ళు విందు కార్యక్రమాలలో వృధాగా పారవేసే ఆహార పదార్ధాల నుంచి వ్యవసాయ రంగానికి మేలు చేసేవిధంగా కంపోస్ట్ తయారు చేసుకుని పంటల దిగుబడి ఏవిధంగా పెంచవచ్చో తెలియజేస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్రవిభాగం చేపట్టిన ప్రాజెక్టు సత్ఫలితాలను ఇస్తోందని ప్రాజెక్టు ప్రధాన నిర్వహణ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ తెలియజేశారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) మంజూరు చేసిన ప్రాజెక్టు సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డవలప్మెంట్ (సీడ్)లో భాగంగా శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాలలోని రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వ్యర్థంగా వదిలేసే ఆహారంలో ఉన్న పోషక విలువలను గుర్తించి వాటిని చిన్న చిన్న గుళికలుగా మార్చి వ్యవసాయ రంగంలో రైతులు వాడటం వంట దిగుబడులను పెంచుతున్నట్లు తాము గుర్తించామని ఆయన తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా గీతం ప్రాంగణంలో కంపోస్ట్ తయారీకేంద్రం నెలకొల్పామని, ప్రయోగాత్మకంగా 250 మంది రైతులకు అందించామన్నారు. కంపోస్ట్ తయారీపై 100 మంది పైగా రైతులకు దశలవారీగా శిక్షణ ఇచ్చామన్నారు. సింథటిక్ ఎరువుల వాడకం వల్ల నేలలో సారం దెబ్బతింటుందని వాటి స్థానంలో తాము సూచించే కంపోస్ట్‌ను రైతులు పెద్ద వ్యయం లేకుండా తయారు చేసుకుని పంటలకు వాడి ప్రొఫెసర్ డాక్టర్ కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏటా 67 మిలియన్ టన్నుల ఆహారం వృధా అవుతోందని తద్వారా పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. గీతం ప్రాజెక్టు రైతులకు మేలుతో పాటు ఆహార వ్యర్థాలను ప్రయోజనకరంగా మార్చడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ ఐ.బంగారు రాజు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ఎస్ఐని సమున్నత స్థానంలో నిలుపుతాం

### నూతన కార్యవర్గం వెల్లడి



విశాఖపట్నం, జూలై 28, (ప్రభాతవార్త)

ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల ప్రజాసంబంధాల అధికారుల సభ్యులుగా గల భారత ప్రజా సంబంధాల సంఘం కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రజో పయోగ కార్యక్ర మాలు నిర్వహణ వివిధ సామాజిక అంశాలపై చైతన్యపరిచే సదస్సులను నిర్వహించడం ద్వారా జాతీయ కార్యవర్గంలో విశాఖకు చెందిన పిఆర్ఎస్ఐని సమున్నత స్థానంలో నిలుపుతామని జాతీయ కార్యదర్శి డాక్టర్ పిఎల్‌కె మూర్తి ఉపాధ్యక్షుడు యుఎస్ శర్మ, విశాఖ చాపర్ నూతన ఛైర్మన్ ఎమ్ కెవిఎల్ నరసింహం పేర్కొన్నారు. జాతీయ కార్యవర్గానికి ఎన్నికైన సందర్భంగా విశాఖ వచ్చిన వారు శుక్రవారం పిఆర్ఎస్ ఐ విశాఖ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి ఎల్ కె మూర్తి మాట్లాడుతూ ఈ ఏడాది నవంబర్ నెలలో న్యూఢిల్లీలో జాతీయ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షుడు యుఎస్ శర్మ మాట్లాడుతూ ప్రజా సంబంధాల నిర్మాణంలో పిఆర్ఎస్ఐ విశాఖ శాఖ 60 సంవత్సరాల నుంచి విశాఖలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. విశాఖ శాఖ ఛైర్మన్ ఎమ్ కెవిఎల్ నరసింహం మాట్లాడుతూ జాతీయ కార్యవర్గ ఆదేశాలను అనుగుణంగా విశాఖతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి డాక్టర్ పి ఎల్ కె మూర్తి ఉపాధ్యక్షుడు యు ఎస్ శర్మ, విశాఖ చాప్టర్ నూతన ఛైర్మన్ ఎమ్‌కెవిఎల్ నరసింహంలను విశాఖ శాఖ తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ విశాఖ శాఖ ఉపాధ్యక్షుడు శర్మ కార్యదర్శి ఎ గోవిందరావు, కోశాధికారి ఎన్ఎ నరసింహం వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల ప్రజాసంబంధాల అధికారులు సభ్యులు పాల్గొన్నారు.

## గులాబిరంగు కంటి కండ్లకలకపై అప్రమత్తంగా ఉండండి



ఆరిలోవ, జూలై 28, (ప్రభాతవార్త)

దేశవ్యాప్తంగా గులాబిరంగు కంటి కండ్లకలక.. ముఖ్యంగా ఫోలిక్యులర్ కండ్లకలక కేసులు పెరుగుదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్వీ ప్రసాద్ కార్నియా కన్సల్టెంట్ డా॥ మురళీధర రామప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా గులాబిరంగు కన్ను అని కూడా అనబడే కండ్లకలక కేసులు దేశవ్యాప్తంగా పెరుగుదలను చూస్తున్నామని, కంటి తెల్లభాగాన్ని మరియు కనురెప్పల లోపలి వైపును కప్పి ఉంచే పల్చటి శ్లేష్మపొర అయిన కన్జంక్టివా ఇన్ఫ్లమేషనును కండ్లకలక అని అంటారన్నారు. ఇది వైరల్, బాక్టీరియల ఇన్ఫెక్షన్లు, పారాసైట్లు, పీడనం, అలర్జీలు లేదా కొన్ని రసాయనాలకు గురికావడం వంటి అనేక కారకాలవలన జరుగుతుందని తెలిపారు. ఎవరికైతే కండ్ల కలక లక్షణాలు అనిపిస్తే, ఉపద్రవాలను నివారించడానికి వెంటనే వైద్య సంరక్షణ పొందడుకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ కళ్ళను సంక్రమించడానికి మరియు మీ చుట్టు పక్కల వారికి సంక్రమించడాన్ని నివారించడానికి మంచి పరిశుభ్రతను పాటిస్తూ, సూచించిన చికిత్సకు శ్రద్ధగా కట్టుబడాలన్నారు. కండ్ల కలక వ్యాప్తిని నివారించడానికి అదనపు జాగ్రత్తలు తరచుగా చేతులు కడుగుకోవడం, కళ్ళను ముట్టుకోకుండా ఉండటం అదే విధంగా వ్యక్తిగత వస్తువులను పంచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీలపై ప్రత్యేక శ్రద్ధతో

## పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

-జిల్లా ప్రత్యేక అధికారి జె నివాస్



అనకాపల్లి, జూలై 28, (ప్రభాతవార్త)

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించి సంతృప్తి స్థాయి పెరిగేందుకు చర్యలు చేపట్టాలని అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి వ్యవసాయ కుటుంబ సంక్షేమ సంచాలకులు జె నివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న కి చెబుదాం కార్యక్రమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అర్జీలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ అర్జీలపై సమీక్షిస్తూ ఏ ఒక అర్జీ కూడా ఎస్ఎల్ఏ దాటి వెళ్లకూడదని సూచించారు ప్రతి అర్జీని క్షుణ్ణంగాపరిశీలించి సంతృప్తి చెందేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో ట్రైని కలెక్టర్ స్మరన్ రాజ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, ఏఎస్పీ విజయభాస్కర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

-మాదక ద్రవ్యాల నిరోధంపై కరపత్రాల పంపిణి




జగదాంబ, జూలై 28, (ప్రభాతవార్త)

హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన సదస్సును స్థానిక ప్రేమసమాజం సమీపంలో గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో అసోసియేషన్ కార్యదర్శి టివిడి దాస్ అధ్యక్షతన నిర్వహించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మాదక ద్రవ్యాల నిరోధకంపై నగరంలో ప్రతి కళాశాలలలో తమ సంస్థ ఇటువంటివిఅవగాహన శిబిరాలు నిర్వహించి కరపత్రాలు పంపిణీచేయడం చాలా గొప్ప విషయమని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.పి.శివానందఅన్నారు.సరదాకోసం, స్నేహితుల మోహమాటంకోసం వారి ప్రోద్బలంతో ప్రారంభిస్తే అది వారి మెదడు మట్టుపెట్టుకుంటున్నాయన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు, గౌరవ అతిథిగా పాల్గొన్నఎస్.ఎస్.కిషోర్‌కుమార్ రిటైర్డ్ జడ్జి పైలా సన్యాసిబాబు, నరగడం సురేష్‌కుమార్,డ్రగ్స్‌కోసం యువత నేరాలుచేస్తున్నారని, స్కూల్స్ లో కూడా డ్రగ్స్‌వాడకం విచారకరమన్నారు.దీనికోసం యువత నేరాలకు పాల్పడుతున్నారన్నారు.దీని కోసం మరికొందరు నేరాల ప్రవృత్తిని చేపడుతున్నారన్నారు. ఈ సందర్భంగాహిమ ఫౌండర్ టివిడి దాస్ మాట్లాడుతూ విద్యార్థులతో మత్తుపదార్ధాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేయించారు. డ్రగ్స్ వాడే వారికిదూరంగా ఉంటామని తెలుపుతూ వారిని మంచిమార్గంలోకి నడిపిస్తామని చెప్పాలని ప్రతిజ్ఞచేయించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీకళాశాల డైరెక్టర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ కె.కుమార్ల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిమ హ్యూమానిటేరియన్ సంస్థ చైర్మన్ బి.ఎన్.మూర్తి, అధిక సంఖ్యలో విద్యార్థులు, కళాశాలసిబ్బంది,హిమ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అపుస్మా ఆధ్వర్యంలో టీచర్స్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రామ్

ఆరిలోవ, జూలై 28, (ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల సంఘం (అపుస్మా) విశాఖ జిల్లా వారి ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఏడి జంక్షన్ వద్దగల రామకృష్ణ స్కూల్లో శనివారం విశాఖ జిల్లా విద్యాశాఖ వారి సహకారంతో టీచర్స్ ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు అపుస్మా సంఘం రాష్ట్ర కోశాధికారి ఎం.వి. రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ట్రెయినింగ్ పొందిన అన్ని సబ్జెక్టులకు సంబంధించిన హై స్కూల్ రీ సోర్స్ పర్సన్స్ చే ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు తరగతులు మరియు సందేహ నివృత్తి జరుగుతుందన్నారు. ఈ యొక్క అవకాశాన్ని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఎం.వి. రావు కోరారు.

## బాలల హక్కుల పరిరక్షణకు ఎంఇఒ, సిఆర్ఎంటిలు కృషిచేయాలి



జగదాంబ, జూలై 28, (ప్రభాతవార్త)

బాలల హక్కుల పరిరక్షణలో మండల విద్యాశాఖాధికారులు, క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్లపాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల రిరక్షణ కమిషన్ సభ్యులు గొండుసీతారాం అన్నారు. విశాఖ నగర పర్యటనలో భాగంగా శు క్రవారం ఆయన అక్కయ్యపాలెమున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ పైభాగాన గల సీతమ్మధార ఎంఇఒ కార్యాలయంలో నగర ఎంఇఒలు, క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ల వ్యవస్థలపై ఎపిరాష్ట్ర బాలల హక్కులపరిరక్షణ కమిషన్ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోనిప్రభుత్వ, ప్రైవేటు, ఒరేటెడ్ స్కూళ్ళ వివరాలు అడిగి తెల్సుకున్నారాయా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలపైనా,క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ల సంఖ్య, విధి విధానాలపై ఆరా తీశారు.నగరంలోని అన్ని దల విద్యాశాఖాధికారులు వారి పరిధిలోని ప్రైవేటు, ఎయిడెడ్ స్కూళ్ళ నోటీసు బోర్డులో ఫీజులువివరాలు బహిర్గతం చేసేలా ఎటువంటి చర్యలు చేపట్టారో అడిగి తెల్సుకున్నారు.అలాగే ప్రతి పాఠశాలల్లోని విద్యార్థులు క్రీడ మైదానాల్లో ఆటలు ఆడేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి విద్యార్ధి వారి తల్లిదండ్రులు స్కూల్‌ఫీజుల వివరాలు తెల్సుకోవడం హక్కు అని వివరించారు.ప్రతి మండల విద్యాశాఖాధికారులు ఎవి పరిధిలోని అన్ని పాఠశాలలను సందర్శించి బాలల హక్కుల పరిరక్షణ బంధించిన అన్ని రూలు చేపట్టేలా రివిజాలిక బద్దంగా అడుగులు వేయాలని గొండుసీతారాం ఆదేశించారు.ఈ ఏడాది ఉచిత విద్య, నిర్బంధ విద్య హక్కు చట్టం ఆధారంగా భుత్వంకేటాయించిన సీటు వివరాలు నోటీసుబోర్డులో బహిరంగంగా ఉంచాలని ఆదేశించారు.ఎంఇఒలు, సిఆర్ఎం టీచర్ల భాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్నట్లు కమిషన్‌దృష్టి కొస్తే ఉన్నతాధికారులకు క్రమశిక్షణ చర్యలకు సిఫార్సులు చేయనున్నామని సీతారాం తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలోసీతమ్మధార మండల విద్యాశాఖాధికారి డి.రామారావు, ఎంఇఒ.2 బాలామణి, వివిధమండల విద్యాశాఖాధికారులు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రోజెక్ట్అధికారి శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలు, .శేఖర్, కె.ఎల్లయ్య, వకుళ, ఎం.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ సంఘటనలపై రాష్ట్రపతి పాలన విధించాలి: -న్యాయవాదుల నిరసన ప్రదర్శన

జగదాంబ, జూలై 28, (ప్రభాతవార్త)



మణిపూర్‌లో జరిగిన దుస్సంఘటనలను ని దృష్టిలో ఉంచుకుని ఆదివాసీలను చం పేయడం, వారిళ్లలను తగులబెట్టడం, మత పర సంఘటనలు, మహిళలను నగ్నంగా ఊరేగించి విషయాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రపతి పాలన, పునరావాసం ,శాంతిభద్రతలు రాజ్యాంగపరంగా కల్పిం చాలని కోరుతూ మణిపూర్ సంఘటన తీవ్రంగా నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించి, శాంతిభద్రతలను తక్షణమే పరిరక్షించాలని, మణిపూర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ ఐయస్సీ, యస్సీ,బీసి , మైనార్టీ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు శుక్రవారంవిశాఖ జిల్లా ర్టు ఎదుట నిరసన ప్రదర్శన చేసారు. రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి, హోమ్ మినిస్టర్ భాధ్యత తీసుకుని శాంతిభద్రతలు కట్టుదిట్టం చేయాలని, మిలిటరీని దించి వెంటనే ఆమానుష చర్యలు కట్టడి చేసి అక్కడి వారికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈవిషయంలోఅక్కడి రాష్ట్రప్రభుత్వం ఫెయిల్ అయినందున రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బైపారుకుమార్, వాగుపల్లిచిన్నారావు,తిరుపల్లి బోసుబాబు, ఎం.ఆ.అష్రాఫ్, ఎంఎంఎం కృష్ణ,కె.నాగకుమారి, పి.ఈశ్వరి,రేనుకుమారి, గొల్లపల్లి సుబ్బారావు,జార్జి బంగారయ్య, కె.సైదితల్లినాయుడు,పలకా శ్రీనివాసరావు, శరత్‌బాబు,కెపి.దేశాయ్,భీమారమేష్ తదితర న్యాయవాదులు పాల్గొని ప్రసంగించారు.

## స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు నిరంతరం శ్రమిచటంతోనే ప్లాంట్ ప్రగతి

-పోర్ట్ షాప్ విభాగాధిపతి దుర్గాప్రసాద్

అగనంపూడి, జూలై 28, (ప్రభాతవార్త)



విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యో గులు నిరంతరం శ్రమించటం తోనే ప్లాంట్ ప్రగతి పథంలో పయనిస్తుందని పోర్ట్ షాప్ విభాగాధిపతి దుర్గాప్రసాద్ అన్నారు. పదవి విరమణ చేయున్న ఉద్యోగులు సి రామరాజు, కె బాబ్జిలను శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభాగం అన్ని విధాల అభివృద్ధి చెందిందని సీనియర్ ఉద్యోగులు ప్లాంట్ మరింత ప్రగతికి సహకారం అందించాలన్నారు. ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్లాంట్ ప్రగతికి ఇంటక్ సంపూర్ణ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డిజిఎం ఎస్ కె పాండే, ఎంకె మిత్రా, కార్మిక నాయకులు, గొండేశ అప్పారెడ్డి , బోసుబాబు, శ్రీనుబాబు, కారు రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంలో మామిడిపాలెంలో సంతోషం

అనకాపల్లి, జూలై 28, (ప్రభాతవార్త)

ఆ గ్రామంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పదకాలు దాదాపు అందాయి. సాధారణంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు వెళ్లినప్పుడు స్థానికులు సమస్యలను ఏకరవు పెట్టడం కనిపిస్తూ ఉంటుంది కానీ అనకాపల్లి మండలం మామిడి పాలెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలు దాదాపు అందరికీ అందడంతో పాటు స్థానికంగా ఉన్న అనేక సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపడంతో అక్కడి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మామిడిపాలెం గ్రామంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఇంటింటికి వెళ్లినప్పుడు లబ్ధిదారులు ఇళ్ల నుంచి బయటకు వచ్చి పథకాలు మంజూరు పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

## ప్రిజనర్ ఎస్కార్ట్‌లో ఆర్మ్ రిజర్వ్ పోలీసులు అప్రమత్తతో వ్యవహరించాలి

-జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ



అనకాపల్లి, జూలై 28, (ప్రభాతవార్త)

ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి నందు శుక్రవారం స్టాఫ్ పరేడ్ సందర్బంగా జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ ఆర్ డీఎస్పీ పి నాగేశ్వరరావు సారధ్యంలో పరేడ్ కమాండర్ రామకృష్ణరావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీ కి గౌరవ వందనం చేశారు. పరేడ్ ను పరిశీలించి సిబ్బందిని అభినందించారు ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వివిధ నేరాలకు పాల్పడిన అండర్ జిల్లా అంతర్రాష్ట్ర నిందితులను కోర్టు విచారణ చేయు సందర్భంగా జైలు నుంచి కోర్టుకు కోర్టు నుంచి జైలు కు ఎస్కార్ట్ గా వెళ్లే ఆర్మ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది నిందితుల నేరచరిత్రను దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంతో వ్యవహరించాలని నిందితులను తప్పించుకునే అవకాశం లేకుండా పగడ్బందీగా విధులు నిర్వహించాలని అదే విధంగా వీఐపి ఎస్కార్ట్ క్యాష్ ఎస్కార్ట్ ఇతర బందోబస్తు విధులలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకూడదన్నారు. నార్కోటిక్స్ శిక్షణ పూర్తి చేసుకొని కొత్తగా వస్తున్న రెండు డాగ్స్ కు వసతి కల్పించడం కోసం డాగ్ స్క్వాడ్ కెన్నెల్ స్థితిగతులు సమీక్షించారు దృఢంగా విదులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్మ్ రిజర్వ్‌డీఎస్పీ పి నాగేశ్వరరావు ఆదేశించారు. పోలీసు సిబ్బంది గ్రీవెన్స్ ఏమైనా ఉంటే నేరుగా వచ్చి కలవాలని తెలిపారు ఈకార్యక్రమంలో ఏ ఆర్ డిఎస్పీ పి నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, వెంకట్రావు, సతీష్, అరవింద్ కిషోర్ ఆర్ఎస్సైలు ఆదినారాయణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

విశాఖపట్నం, జూలై 28, (ప్రభాతవార్త)

జిల్లాలో అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలోని విద్యుత్ బిల్లుల వసూళ్ళ కౌంటర్లు శనివారం, మొహరమ్, ఆదివారం సెలవులు రోజున కూడా పనిచేస్తాయని వినియోగదారులు బిల్లులు చెల్లించవచ్చని ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షణ ఇంజనీరు ఎల్ మహేంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలతో పాటు సెక్షన్ కార్యాలయ వసూలు ఏటిపి కేంద్రాల్లోనూ చెల్లించవచ్చన్నారు.

## కృష్ణ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం



విశాఖపట్నం, జూలై 28, (ప్రభాతవార్త)

డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ , పిజి కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ప్రపంచ ప్రకృతి సంరక్షణపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో భాగంగా ప్రకృతిసంరక్షణను అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ విజయబాబు ప్రకృతి లోని ముఖ్య అంశాలైన అడవులు పరిరక్షణ తద్వారా రాబోయే తరాలకు ప్రకృతి పరిరో ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈకార్యక్రమంలో వృక్ష శాస్త్రం విభాగాధిపతి డా.బి చంద్రమౌళి, ఇతర వృక్ష శాస్త్ర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తారంగా డ్రంసీడర్ ద్వారా వరిసాగు



యలమంచిలి, జూలై 28 (ప్రభాతవార్త)

యలమంచిలి మండలంలో ఆయాగ్రామాలలో వరిసాగువిధానం డ్రంసీడర్ ద్వారా మళ్ళకొండబాబు పొలాలలో శుక్రవారం విత్తనాలు వేసారు. ఈసందర్భంగా మండలవ్యవసాయశాఖాధికారి పోలివేద మోహన్‌రావు మాట్లాడుతూ ఈవిధానం చేపట్టడం వలన పెట్టుబడితగ్గి దిగుబడి పెరుగుతుందని చెప్పారు. అలాగే రైతులు ఎవరైనా మండలంలో సాగుచేయాలనుకుంటే పరికరాలు అందచేస్తామని తెలిపారు. ఈవిధానంవల్ల నారుమడి అవసరంలేదని దీంతో పెట్టుబడి గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. ఈవిధానంలో వేసిన వెంటనే 2లేదా 3రోజులలో సాతిఅనే కలుపుమందులు వాడి గడ్డి నివారించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో మళ్ళకొండబాబుతో పాటుగా అరుణ, స్వాతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ (10561)
దత్ ఐల్యాండ్ ఎదురుగా, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-530003. ఫోన్: 0891-2546748

స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 03.05.2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి రూ. 48,72,433.48 (అక్షరాల నలభై ఎనిమిది లక్షల డబ్బై రెండు వేల నాలుగు వందల ముప్పై మూడు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు) + తేది 01.05.2023 నుండి వడ్డీ కలిపి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): M/s. ఆర్.కె. ప్రాజెక్ట్స్, డి.నెం.50-1-47/7, ఎఎస్ఆర్‌నగర్, ఖమ్మ సేవాసమితి, లిటిల్ జిగ్గిల్స్ స్కూల్ ఎదురుగా, సీతమ్మధార, విశాఖపట్నం-530013 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 24-07-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎయు క్యాంపస్ బ్రాంచ్, విశాఖపట్నం వారికి చెల్లించవలసిన బకాయి రూ. 48,72,433.48 (అక్షరాల నలభై ఎనిమిది లక్షల డబ్బై రెండు వేల నాలుగు వందల ముప్పై మూడు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు) + తేది 01.05.2023 నుండి వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు:
జివిఎమ్‌సి, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, రేసపువానిపాలెం గ్రామం, సీతమ్మధార, మున్సిపల్ ప్లాట్ నెం. 32 భాగం & 33 భాగం, ఎస్.నెం.2/23, మొత్తం 1151 చ.గ.లు లేదా 962.236 చ॥మీ॥ లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 74 చ.గలు లేదా 61.86 చ॥మీ॥ స్థలం వాటాతో "ఎలిగెంట్ ఎంపైర్ అపార్ట్‌మెంట్స్", 1వ అంతస్తులో 1700 చ॥అ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం.204 (రిజిష్టర్డు సేల్ డీడ్ సం: 472/2004 తేది. 05/02/2004). స్థలానికి హద్దులు: తూర్పు: 40 అ॥ రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 31, పడమర: ఫ్లాట్ నెం. 32 భాగం & 33 భాగం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 35. ఫ్లాట్ నెం. 204కు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా మరియు ఫ్లాట్ నెం. 203.

తేది: 24.07.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## రోడ్లపై ఉన్న దుకాణాల తొలగింపు

భీమునిపట్నం, జూలై 28, ప్రభాతవార్త

భీమునిపట్నం గంటస్తంభం పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 6గం.ల నుండి జోనల్ కమిషనర్ బి.రాము తమ సిబ్బందితో పర్యటించి రోడ్లపై ఉన్న దుకాణాలను తొలగించి మార్కెట్‌లోనికి తరలించారు. ఇకపై ఎవరైనా దుకాణాలను రోడ్లపై పెట్టి విక్రయాలు కొనసాగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గతంలో ఈ దుకాణాలను లోనికి తరలించమని ఎన్నో వినతి పత్రాలు స్పందనలో అందాయని కమిషనర్ రాము అన్నారు. శుక్రవారం తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా ఆ దుకాణాలను లోనికి తరలించామని ఈ విషయాన్ని స్థానిక స్టేషన్ అధికారి రమేష్ దృష్టిలో కూడా పెట్టామని వెంటనే ఆయన స్పందించి తమ సిబ్బందితో దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారని అన్నారు. ఈ దుకాణాల విషయమై ప్రజలు కూడా బాధ్యత వహించి ఎవరైనా రోడ్లపైకి వచ్చి విక్రయాలు సాగిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కమీషనర్ రాము చేపట్టిన చర్యలను స్థానికులు ప్రశంసించారు.

## గ్రామ వికాస కేంద్రాలుగా గ్రంథాలయాలు

భీమునిపట్నం, జూలై 28, ప్రభాతవార్త



విద్యతోనే భవిష్యత్ ప్రకాశవంతమైనదిగా ఉంటుందని, విద్య ఉన్నతమైన ఎదుగుదలకు నాంది అని బోయవీధి గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీదు, అరస విల్లి పోలిరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ డివిజన్‌లో ఉన్న మత్స్యకారుల గ్రామం బోయవీధిలో శుక్రవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రంథాలయం ప్రారంభించారు. జాలా రుల సంక్షేమ సంఘం సమక్షంలో ఏర్పాటు అయిన గ్రంథాలయంను ఉద్దేశించి గ్రామ పెద్దలు, జాలా రుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొక్కిరి నూకరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కదిరి ఎల్లాజి, వాడ మొదలు సత్యారావు తదితరులు మాట్లాడారు. బోయవీధి గ్రామంలో ఇంతమంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అని అన్నారు. భావి భారత పౌరుల ఆశయ సాధన కోసం గ్రామ స్తులందరూ నిధులు సమకూర్చుకొని గ్రంథాలయం అనే సరస్వతి నిలయానికి శ్రీకారం చుట్టడం గ్రామ ఐక్యతకు నాంది అని గ్రామ పెద్దలు అన్నారు. అందరూ సమిష్టి కృషితో అడుగులువేసి గ్రామంలో ఇంకా మంచి కార్యక్రమాలను చేస్తూ ఇరుగు పొరుగు గ్రామాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. ప్రతీ విద్యా వంతుడు, యువత ఈ గ్రంథాలయాన్ని ఆద్వినియోగం చేసుకొని మీ ఆశయ సాధనను విజయ వంతం చేసుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల అందరూ ఉదార స్వభావంతో విధేయులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభ్యులు కాసరపు నాగరాజు, వాడమొదలు సత్యారావు, కాసరపు నర్సింగరావు, కాసరపు ఎల్లాజీ, వాడమొదలు క్రిష్ణ, తెడ్డు సింహాద్రి, తెడ్డు గొల్లబాబు, తెడ్డు రామాదాసు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, అరసవిల్లి అనిల్, వాడమొదలు చిన్న ఆదెప్ప, కాసరపు అచ్చిరాజు, కదిరి ఎల్లయ్య, తెడ్డు పోతురాజు, కాసరపు అప్పన్న, కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

## ప్రతి మనిషి ఆదాయంలో 10 శాతం సమాజసేవకు ఉపయోగించాలి : శ్రావణ చైతన్య నంద చిన్నస్వామి



భీమునిపట్నం, జూలై 28, ప్రభాతవార్త

ప్రతి మనిషి ఆదాయంలో పది శాతం సమాజ సేవకు ఉపయోగించి దేవుడు కావాలని ఉత్తర పీఠాధిపతులు నెల్లిమర్ల దుర్గా మహాపీఠం స్వామి శ్రావణ చైతన్య నంద చిన్న స్వామి అన్నారు. శుక్రవారం భీమిలి మం డలం, గొల్లల తాళ్లవలసలో లిటిల్ హగ్స్ అనాథ శరణాలయాన్ని ఆయన ప్రారంభించారు. లిటిల్ హగ్స్ వ్యవస్థాపకుడు అట్టాడ అవినాష్ ఆధ్వర్యంలో స్వామి లిటిల్ హగ్స్ ఆశ్రమం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా స్వామి మాట్లాడుతూ దేవుడు హుండీలో డబ్బులు వేస్తే భక్తుడు అంటారు. కష్టం ఉన్నవారికి అదే డబ్బులు సహాయం చేస్తే దేవుడు అంటారన్నారు. మనకు మానవ జన్మ లభించినందుకు సమాజ బాధ్యత వహించాలన్నారు. చిన్న వయస్సులో అవినాష్ తల్లిదండ్రులు లేని పిల్లలకు అంతా తానే సంరక్షణ బాధ్య త వహించడం అభినందనీయం అన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు అట్టాడ అవినాష్ మాట్లాడుతూ తల్లి దండ్రులు లేని పిల్లలు బాధ చాలా భయంకర విషయం అని తెలుసుకొని అలాంటి పిల్లలను ఎంతో అభిమానంగా కుటుంబంలో ఒక్కరిగా చూడాలని సంస్థ స్థాపించానని చెప్పారు. 20 మంది విద్యార్థు లకు ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి మంచి చదువులు చదివిస్తానని చెప్పారు. సంస్థ సభ్యులు భల్ల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, అక్రమాని సంధ్య, వెంపాడ పద్మ, కమల పాల్గొన్నారు. సంఘ సేవకుడు డాక్టర్ వెంపాడ శ్రీనివాస రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. భరోసా గ్రూప్ పరంగా సమాజంలో 20 మంది పిల్లలను తీసుకొని వారిని సమాజంలో ప్రయోజకులుగా చేస్తామని అవినాష్ చెప్పారు. టిడిపి నాయకులు కోరాడ రమణ, అక్రమాని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ



ఎస్.రాయవరం, జూలై 28, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఎస్.రాయవరం గ్రామంలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం పురస్కరించుకొని అవగా హనా ర్యాలీ నిర్వహించామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్-ఎస్వి శక్తిప్రియ తెలిపారు. శుక్రవారం ఉదయం రాయ వరంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్‌కు హాజరైన గర్భిణులు, బాలింతలు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల అయిన బి.పి, సుగర్, థైరాయిడ్, ఫిట్స్, గుండెజబ్బులు, పక్షవాతం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి సూచ నలు సలహాలు అందించి మందులు అందజేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ఎస్వి శక్తి ప్రియ తెలి పారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం, జూలై 28న ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. తీవ్రమైన హెపటైటిస్ మొదట్లో అలసట, వికారం, వాంతులు, ఆకలి లేకపోవడం, శరీర నొప్పులు వంటి ఫ్లూ లక్షణాలతో అనారోగ్యంగా ఉంటుంది. కొన్ని వారాల తరువాత, కామెర్లు, ముదురు రంగు మూత్రం, కడుపు నొప్పి, బాధాకరంగా విస్తరించిన కాలేయం పెద్దదవడం వల్ల కలిగే అసౌకర్యం కలిగి ఉంటుందని తెలిపారు. పి.హెచ్. ఎన్.ఎం.రత్నసఖి పర్యవేక్షణలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వై.అనుష, జి.కొండబాబు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు, మలేరియా ఇన్‌ఛార్జి నోడల్ అధికారి పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీలు పి.నూకరత్నం, పి.శ్రీరాములు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడమెట్టపాలెం గ్రామం ప్రభుత్వ భూమిలో అనాధికారంగా రోడ్డు నిర్మాణం



భీమునిపట్నం, జూలై 28, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలంలోని గల బోడమెట్టపాలెం రెవెన్యూ గ్రామ పంచాయితీలోని సర్వే నెంబర్ 2/16లో గల ప్రభుత్వ భూమిలో నుండి అనధికారికంగా ఎటువంటి అనుమతు లు లేకుండా భీమునిపట్నం మండల వైఎస్సార్ సీపీ పెద్ద నాయకులు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని తారు రోడ్డును నిర్మించారు. దీనిపైన గత కొన్ని రోజుల క్రితం వార్తా పత్రికలలో వచ్చిన కథనాలకు అనుగుణంగా భీమునిపట్నం మండల రెవిన్యూ అధికారులు, బోడమెట్టపాలెం గ్రామ సర్పంచ్ దగ్గరుండి రోడ్డును తవ్వించారు. అయితే దీనికి గాను మండల వైఎస్సార్ సీపీ నాయకులు కొంతమంది గ్రామ సర్పంచ్‌కి ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. భీమునిపట్నం మండలంలో చాలా గ్రామాల్లో అధికార వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు దౌర్జన్యంగా దందాలు చేస్తూ భూములను, కొండలను ఆక్రమిస్తున్నారు. ప్రశ్నించిన వారిపైన దౌర్జన్యాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బోడమెట్ట పాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్‌కి తెలియకుండా లే అవుట్లు వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసుకొని భీమునిపట్నం మండలంలోని పెద్ద నాయకులు తారురోడ్డు వేశారని గ్రామ సర్పంచ్ రెండు రోజులు క్రితం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సంబంధిత అధికారు లకి ఆదేశాలు ఇచ్చినారు. శుక్రవారం రోడ్డుకి అడ్డంగా గొయ్యి తవ్వినారు. దీనిపైన ప్రజలు గొయ్యి తవ్వడముకాదు మొత్తం రోడ్డును తవ్వి తీసేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా భీమునిపట్నం మండల వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, దాకమర్రి గ్రామానికి చెందిన నాయకులు దౌర్జన్యముగా దగ్గరుండి మరల రోడ్డును తిరిగి కప్పేశారు. మండల రెవెన్యూ అధికారులు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా దౌర్జన్యంగా రోడ్డును కప్పేయడంపైన గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపైన అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్‌బాబు

పాడేరు, జూలై 28, ప్రభాతవార్త



ఇంటర్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు శుక్రవారం పిలుపునిచ్చింది. ఈ బంద్ పిలుపులో భాగంగా అల్లూరి జిల్లా పాడేరులో కూడా కళాశాలల బంద్ నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్ బాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అదే విధంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసలు పాఠ్య పుస్తకాలు లేకుండా విద్యార్థులకు ఏ విధంగా విద్యను బోధిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న 2 వేలకు పైగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వ నియమ నిబంధనల కు వ్యతిరేకంగా అధిక ఫీజుల వసూలు చేస్తున్న ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకొని ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. నీట్, ఎంసెట్, ఐఐటి కోచింగ్‌లను అనుభవం కలిగిన అధ్యాపకులతో ఏర్పాటు చెయ్యాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పాంగి ఉపేంద్ర, పాడేరు నగర కార్యదర్శి గిల్లియ నాగార్జున చింతపల్లి భాగ్ కన్వీనర్ పాంగి మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గిల్లియ బాబ్జి, భగీరయా, మహేష్ మాజీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు రణ, బాబూరావు బొండ హరి బిసాయి, రవి చందు దూరు బాబూజీ చందు, గబడు ఉదయ్, పాంగి ముకేశ్ తిరుపతి పాల్గొన్నారు.



## ఉపమాక సర్పంచ్ గొనగాల రాజీనామా

నక్కపల్లి, జూలై 28, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక అగ్రహారం సర్పంచ్ గొనగాల అప్పలనర్స తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం డీపీవో ఆర్.శిరీషారాణికి వైస్ ఎంపీపీ వీసం నానాజీ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కురందాసు నూకరాజు, జడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు, నక్కపల్లి, ఉపమాక ఉప సర్పంచ్లు వీసం రాజు, ప్రగడ వీరబాబు సమక్షంలో ఆమె రాజీనామా పత్రాన్ని అందజేశారు. తనకు ఆరోగ్యం సహకరించనందున, తరచూ సమావేశాలకు హాజరయ్యే అవకాశం లేనందున స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె పెద్దల సమక్షంలో స్పష్టం చేశారు. అనంతరం ఆమె రాజీనామా పత్రాన్ని వారందరు సమక్షంలో డిపిఓకు అందజేశారు. 2021 ఫిబ్రవరి 13న జరిగిన పంచాయితీ ఎన్నికల్లో ఉపమాక శివారు మనబాలవానిపాలెం గ్రామానికి చెందిన గొనగాల చిన్నారావు, ఇదే గ్రామానికి చెందిన మనబాల గంగాధర్పై సర్పంచ్గా గెలుపొందారు. చిన్నారావు సర్పంచ్ అయినా కొద్ది రోజులకే కొవిడ్ కారణంగా 2021 మే 5న ఆయన మరణించడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆ సమయంలో కొవిడ్ తీవ్రత, శాంతిభద్రతల సమస్యను దృష్టిలో వుంచుకుని పంచాయితీ పెద్దలు, మండలంలో వున్న అన్ని పార్టీల పెద్దల సమక్షంలో చర్చించిన మీదట నవంబరు 14న జరిగిన ఉప ఎన్నికల్లో చిన్నారావు తల్లి అప్పలనర్స ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమె సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆమె తన ఆరోగ్యం సహకరించనందున సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేయడంతో ఆ విషయాన్ని పెద్దల సమక్షంలో తెలియజేసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. అప్పల నరస రాజీనామాను డీపీవో శుక్రవారం ఆమోదించారు.

## సిగ్నల్ సెంటర్లు ఏర్పాటు చేయాలి : కొప్పిశెట్టి

నక్కపల్లి, జూలై 28, ప్రభాతవార్త



నక్కపల్లి కాంప్లెక్స్ వద్ద ఉన్న నాలుగు రోడ్ల సెంటర్లో సిగ్నల్ సెంటర్ ఏర్పాటు చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా పోలీసు అధికారు లను కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ సెంటర్ వద్ద ప్రతిరోజు పలు గ్రామాలకు రాకపోకలు కొనసాగిస్తారు. ఉదయం సాయంత్రం పాఠశాలకి వెళ్లే విద్యార్థులు రహదారి దాటి పరిస్థితి సిగ్నల్ పాయింట్ లేక వాహనాలు వేగం వల్ల భయాందోళన గురవుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతూనే వస్తున్నాయి. దీని దృష్టిలో ఉంచుకొని సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ కూడా నియంత్రిం చడానికి అవకాశం ఉంటుందని వెంకటేష్ అన్నారు. సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేస్తే గ్రామస్తులుగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా లైటింగ్ కూడా సెంటర్లో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతోపాటు టిడిపి వాణిజ్య విభాగపు నియోజకవర్గపు కన్వీనర్ కక్కిరాల సురేష్, టిడిపి నాయకులు కొప్పిశెట్టి వీరబాబు, పచ్చిపులుసు రమేష్, అల్లాడ తాతారావు తదితరులు ఉన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత



మాడుగుల, జూలై 28, ప్రభాతవార్త

అక్రమ రవాణా చేస్తున్న గంజాయిని మాడుగుల టెన్ ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు ఇందుకు సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి గంజాయితో పాటు కారు సెల్ఫోను సీజ్ చేశారు. ఈ మేరకు సింహాద్రి అందించిన వివరాలు ప్రకారం చీడికాడ మండలం సిరిజాం గ్రామంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు కారులో తరలిస్తున్న 84 కేజీల గంజాయితో పాటు మహారాష్ట్రకు చెందిన వివేక్ రంగనాథ్ త్రిపాటి అనే ముద్దాయిని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు సిఐ సింహాద్రి తెలిపారు. స్విఫ్ట్ డిజైర్ కారు ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న అల్లూరి జిల్లా ముంచింగి పుట్టు గ్రామానికి చెందిన గాంజాయ్ సప్లై చేసిన ఇద్దరు వ్యక్తులతో పాటు మహారాష్ట్రకు చెందిన సోను యాదవ్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఈబి అధికారులు తెలిపారు.

## వివాహిత అదృశ్యం



మాడుగుల, జూలై 28, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం తారువా గ్రామానికి చెందిన మలిరెడ్డి మహాలక్ష్మి నాయుడు భార్య కుమారి (51)సంవత్సరాలు అనే ఆమె మానసికస్థితి బాగోలేనందున ఈనెల 23న సుమారు మధ్యాహ్నం రెండు గంటలకు పొలం చూడా డానికి అని వెళ్ళి తిరిగి సాయంత్రం అయిన ఇంటికి తిరిగి రాకపోయేసరికి, చుట్టుపక్కల ఎక్కడ ఆమె ఆచూకీ కనిపించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె వెళ్లిపోయినప్పుడు పసుపు రంగు చీర కలిగి ఉన్నదని ఆమె భర్త మలిరెడ్డి మహాలక్ష్మినాయుడు దేవరాపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఈమె ఆచూకీ తెలిస్తే వెంటనే 9440796092కి ఫోన్ చేసి తెలియజేయవల సిందిగా ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.



## స్పందన 76 అర్జీలు


పాడేరు, జూలై 28, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వ హించిన స్పందనకు 76 అర్జీలు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు మంజూరు. సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, భూ సమస్యలపై అత్యధికంగా వినతిపత్రాలను అందాయి.

**స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు....**

2018 నుండి 2020 వరకు నిర్మించిన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయాలని ముంచంగిపుట్టు మండలం జర్జుల గ్రామ పంచాయితీ సర్పంచ్ డి.పార్తిమ వినతిపత్రం సమర్పించారు. బుర్జగుంట, కులబీరు, సిరగంపుట్టు, పెద తమ్మంగుల గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరారు. పాడేరు మండలం వర్తనాపల్లి కాలనీకి తాగునీటి సదుపాయం కల్పించాలని శస్తి కీర్తి వినతిపత్రం అందజేసారు. డుంబ్రిగుడ మండలం గుంటసీమ పంచాయితీ తడ్డ గ్రామస్తులు పి.నర్సయ్య తదితరులు తడ్డ గ్రామం నుండి తూటంగికి తూటంగి గ్రామం నుండి నేరేడు వలస గ్రామాలకు రోడ్లు నిర్మించాలని కోరారు. అరకు వ్యాలీ మండలం బొండాం పంచాయతీ పరిధిలోని నిన్నిమామిడి, రంగిని వలస గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని సర్పంచ్ దురియా భాస్కరరావు వినతి పత్రం సమర్పించారు. డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ బొడ్డపుట్టు గ్రామానికి సిసి రోడ్డు, డ్రైనేజీ మంజూరు చేయాలని సర్పంచ్ జి.కమల దరఖాస్తును అందజేసారు. వై.రామవరం మండల కేంద్రానికి చెందిన పల్లాల రవి కుమారి, తన కుమారుడు శశి కిరణ్ పేరును రేషన్ కార్డులో నమోదు చేయాలని దరఖాస్తును సమర్పించారు. కొయ్యూరు మండలం చిట్టింపాడు హైస్కూలు వెళ్లే మార్గంలో సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిసి రోడ్డు నిర్మించాలని గ్రామస్తుడు టి.రమణ బాబు కోరారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి.వి.ఆర్.ఎం.రాజు, కె.వేణు గోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, కాఫీ ఎడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2కోట్ల 51 లక్షల 85 వేల బ్యాంకు లింకేజీ పంపిణీ



పాడేరు, జూలై 28, ప్రభాతవార్త

175 స్వయం సహాయ సంఘాలకు రూ.2 కోట్ల 51 లక్షల 85 బ్యాంకు లింకేజీ చెక్కును జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పివి అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ చేతుల మీదుగా స్వయం సహాయక సం ఘాల సభ్యులకు పంపిణీ చేశారు. హుకుంపేట మండలంలోని 60 సంఘాలకు రూ.1కోటి, 28 లక్షల 85, ముంచంగిపుట్టు మండలంలోని 115 సంఘాలకు రూ.1కోటి 23 లక్షలు చెక్కును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డి ఏపిడి వి.మురళి, ఎపిఎంలు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## గోవా నుంచి విశాఖకు అక్రమ మద్యం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

గోవా నుంచి రైలులో గుట్టుచప్పుడు కాకుండా మద్య తరలిస్తున్న ముఠాను విశాఖపట్నం సెబ్ అధికారులు అరెస్ట్ చేశారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లాకు చెందిన పొది లాపు సత్యనారాయణ గోవాలో అక్కడి మద్యం షాపు నుంచి బాటిల్ రూ.26 లకు మద్యం కొనుగోలు చేస్తాడు. విశాఖపట్నం అమరావతి ట్రైన్‌లో తీసుకొస్తున్నాడు. విశాఖపట్నంలో ట్రైన్ దిగిన తర్వాత తన సహచరుడైన విజయనగరం జిల్లాకు చెందిన ధనుంజయకు బాటిల్ రూ.92లకు విక్రయిస్తుంటాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన గొర్లె లక్ష్మణ్‌కు రూ.100లకి చేరవేస్తుంటాడు. గొర్లె లక్ష్మీ నాయుడు వాటిని తన గ్రామంలో రూ.120లకు విక్రయిస్తుంటాడు. ఇలా అక్రమంగా మద్యాన్ని ఆంధ్రప్రదేశ్ తీసుకొచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ముఠాను విశాఖపట్నం ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు ఆధ్వర్యంలో మహారాణిపేట సెబ్ సీఐ జగదీశ్వర రావు బృందం దాడులు నిర్వహించి పట్టుకుంది. విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఎదురుగా ముఠా సభ్యులు సరుకు ఒకరికొకరు మార్చుకోవడం గమనించిన అధికారులు వారిని అదుపులో తీసుకున్నారు. వారి నుంచి 290 గోవా మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అరెస్టుం చేసి నిందితులను రిమాండ్ కి తరలించినట్లు విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ బాబ్జి రావు, జాయింట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు. అక్రమ మద్య రవాణాను అరికట్టేందుకు దాడులు చేస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. మహారాణిపేట స్టేషన్ పరిధిలోని దాడుల్లో పట్టుబడిన మద్యాన్ని శుక్రవారం అధికారులు ధ్వంసం చేశారు. నాలుగు వాహనాల వేలాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యమైన అక్రమ మద్య రవాణా, గంజాయి రవాణాను అరికట్టేందుకు విశాఖపట్నం సెబ్ అధికారులు బృందాలుగా ఏర్పడి నిరంతరం తనిఖీలు చేస్తున్నామని బి.శ్రీనివాసరావు తెలిపారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకర్రావు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు



పాడేరు, జూలై 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా చేయనున్న డివిజి శంకర్రావును పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి సీతా రామరాజు జిల్లా వైసిపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగరావు విజయవాడలో మర్యాదపూర్వ కంగా కలిసి పూల బోకెను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, జీసిసి ఛైర్పర్సన్ డా.శోభ స్వాతిరాణి తదితరులు పాల్గొన్నారు.

## ధృవపత్రాలు మంజూరు -2,561, పంపిణీ 2,263 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 28, ప్రభాతవార్త

శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 2,263 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రంపచోడవరం మండల పరిధిలోని 02 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 2,320 గృహల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 3,694 వినతులు రాగా, 5,033 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 2,561 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 2,263 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 01 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు

పాడేరు, జూలై 28, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్తగా నూతనంగా పున:నియమితులైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని పాడేరు ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగరావు శుక్రవారం విజయవాడలోని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకెను అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డితో చర్చించారు. అలాగే అల్లూరి జిల్లాలో పార్టీ పరిస్థితులను ఎమ్మెల్యే వివరించారు.

## పీహెచ్‌సి, ఐసిటీసిల్లో హెచ్‌ఐవి ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించాలి



పాడేరు,జూలై 28,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఐసిటీసీ సెంటర్లలో హెచ్ఐవి, ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించి వ్యాధి లక్షణాలు గల వ్యక్తికి, ఏఎన్సికి నిర్ధారణ జరగాలని అనంతరం యాప్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా.టి.విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నా రు. ఐసిటీసి, ఎల్‌టిలతో శుక్రవారం సమీక్ష సమావేశం డా.విశ్వేశ్వరనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో డా.విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ జిల్లాలో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఐసిటీసీ సెంటర్లలో హెచ్ఐవి, ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించి వ్యాధి లక్షణాలు గల వ్యక్తికి, ఏ ఎన్సికి నిర్ధా రణ జరగాలన్నారు. నిర్దిష్టమైన ఐడీలు క్రియేట్ చేయాలని ట్రీట్మెంట్ సకాలంలో అందించాలని శిక్షణ ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి డా.కామేశ్వర ప్రసాద్ జేడి, డా.రాజేంద్రప్రసాద్, ప్రిపేర్ కో-ఆర్డినేటర్ సుకుమార్, డబ్ల్యుహెచ్వో కోఆర్డినేటర్, శైలజ, డిపిఎండిఎపిసియు, బద్రి డిఎస్-డిఏపి సియు, ఎం.సంజీవ్ పాత్రుడు ఎంపీహెచ్ఎస్, జిల్లాలో గల అన్ని ఐసిటిసి, పిహెచ్సిల ల్యాబ్ టెక్నీషియన్, కౌన్సిలర్స్ ఈ శిక్షణ, సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## సీజ్ చేసిన బియ్యం వేలం : జేసి శివ శ్రీనివాసు

పాడేరు, జూలై 28,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లక్ష్యిత ప్రజా పంపిణి వ్యవస్థ (కంట్రోల్) ఆర్డర్, 2018 నిబంధనలు అతిక్రమించి ప్రజపంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యము అక్రమ రవాణా చేసిన వారి నుండి బియ్యం నిల్వలు సీజ్ చేయటం జరిగిందని, వారిపై నిత్యావసర వస్తువుల చట్టం, 1955 క్రింద 6ఎ కేసులు నమోదు చేయటం జరిగిందని సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ విధంగా సీజ్ చేసిన సరకు జిల్లాలో గల పాడేరు, జి.మాడుగుల, కొయ్యూరు, పెదబయలు, చింతూరు, రంపచోడవరం, రాజ వొమ్మంగి, అడ్డతీగల మండల స్థాయి గోదాములలో భద్ర పరచటం జరిగిందన్నారు. ఆయా గోదాముల్లో భద్రపరిచిన బియ్యంను యదతదా స్థితిలో ఆగష్టు పదవ తేదీ మధ్యాహ్నం 3గం.కు బహిరంగ వేలము వేయటం జరుగుతుందని జే.సి తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు కలెక్టర్ సిఎస్, అల్లూరి సీతారామరాజు జిల్లా వారి పేరున ఎస్‌బిఐ, బాకూరు ఎట్ పాడేరు బ్రాంచి నందు చెల్లుబాటు అగునట్లు డి.డి. తీయాలని సూచించారు. వేలంలో పాల్గొనదలచిన వ్యాపారి, రైస్ మిల్లర్‌కు తప్పనిసరిగా జి.ఎస్.టి ఉండాలన్నారు. వేలంకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు పాడేరు కలెక్టరేట్ ప్రాంగ ణంలోగల జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వేలం వేయు సరుకును కార్యా లయ పనిదినములలో, పనివేళలలో వేలం జరుపుటకు ముందు రోజైన ఆగష్టు తొమ్మిదవ తేదీ లోపు దానిని నిల్వ ఉంచిన ప్రదేశములైన మండల స్థాయి గోదాముల నందు స్వయముగా పరిశీలించుకొను టకు అవకాశం కల్పించటం జరిగిందని వివరించారు. బహిరంగ వేలంలో ఎక్కువ వేలం పాడిన వ్యాపారి, రైస్ మిల్లర్ రవాణా, హమాలి ఖర్చులను భరించి వేలం పాడిన రుసుమును చెల్లించిన నాటి నుండి 10 దినములలోగా విడతల వారిగా మండల స్టాక్ పాయింట్ల నుండి బియ్యం తరలించాలని, బహిరంగ వేలం జిల్లా సంయుక్త కలెక్టరు వారి తుది నిర్ణయానికి లోబడి ఉంటుందని జేసి పేర్కొన్నారు.

## వరదలకు మండల ప్రత్యేక అధికారులు

పాడేరు, జూలై 28,ప్రభాతవార్త

చింతూరు డివిజన్‌లో ప్రస్తుత వరద పరిస్థితి కారణంగా ఇద్దరు ప్రత్యేక ఉప కలెక్టర్లను మండల ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కూనవరం ప్రత్యేక ఉప కలెక్టర్ వి.వెంకటరమణను కూనవరం ప్రత్యేక అధికారిగాను, వి.ఆర్.పురం ప్రత్యేక ఉప కలెక్టర్ జి.లక్ష్మీపతిని వి.ఆర్.పురం ప్రత్యేకాధికారిగాను నియమించారు. ఈ ఇద్దరు ప్రత్యేక అధికారులు సంబంధి త మండలాల్లో మండల ప్రధాన కేంద్రంలో ఉండాలని, మండల తహశీల్దార్‌లతో సమన్వయం చేసుకుని నిత్యావసర సరుకుల పంపిణీ పర్యవేక్షించాలని, జిల్లా కలెక్టర్ అప్పగించిన విధులు నిర్వర్తించాలని ఆదే శించారు. అదేవిధంగా వరద సహాయక చర్యలు సజావుగా సాగేందుకు ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసుకోవాలని కూనవరం, వీఆర్ పురం తహశీల్దార్లు, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## వైవి సుబ్బారెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన తెడబారికి సురేష్ కుమార్

పాడేరు, జూలై 28, ప్రభాతవార్త



విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల అరకు, పాడేరు శాసనసభ స్థానాల వైఎస్సార్సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని శుక్రవారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అల్లూరి జిల్లా వైస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్, డా.వైఎస్సార్ టిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ తెడబారికి సురేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ వైసిపీ బలోపేతానికి కృషి చేయాలని వైవి సుబ్బారెడ్డి సూచించినట్టు సురేష్ కుమార్ తెలిపారు.

## కొనసాగుతున్న గోదావరి వరద ఉధృతి

### పునరావాసంలో తలదాచుకుంటున్న బాధితులు -పశువులు మేపడానికి వెళ్లిన గిరిజన మహిళ మృతి -ఐదు రోజులుగా గ్రామాలను విడిచి వెళ్లిన బాధితులు -వరద భయంతో కూనవరం ఖాళీ -వరద ప్రభావిత గ్రామాల్లో సహాయక చర్యలు చేపట్టాలి : సిపిఎం డిమాండ్



కూనవరం, జూలై 28, ప్రభాతవార్త

గోదావరి, శబరి నదులు వరద ఉధృతి కొన సాగుతూనే ఉంది. వరద భయంతో విలీన మం డలాల ప్రజలు బిక్కుబిక్కుమని కాలం గడుపు తున్నారు. గోదావరి వరద వారం రోజుల నుంచి దోబూచులాడు తోంది. విలీన మండలా ల్లో గ్రామానికి గ్రామానికి మధ్య వరద నీటితో రహ దారులు పూర్తిగా మూసుకుపోయాయి. జలదిగ్బంధంలో రవాణా వ్యవస్థ రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. భద్రాచలం వెళ్ళటానికి ప్రధాన రహదారులన్నీ వరద నీటితో ముంచెత్తుతున్నాయి. ఐదు రోజులుగా గ్రామాలను విడిచి వేరే గ్రామాల్లో ప్రజలు తలదాచుకుంటున్నారు. కూనవరం మండలం దూగట్ట గ్రామానికి చెందిన మడకం వెంకమ్మ(60) ఎడ్లు మేపడానికి వెళ్లి వాగు దిగుతుండగా నీట మునిగి మృతి చెందింది. గోదావరి వరద భద్రాచలంలో శుక్రవారం సాయంత్రం మూడవ ప్రమాద హెచ్చరిక చేరువలో 52 అడుగులకు చేరింది. కూనవరంలో కూడా మూడవ ప్రమాద హెచ్చరిక చేరువలో వరద కొనసాగుతుంది. వారం రోజులుగా వరద భయంతో కూనవరం ప్రజలు వివిధ గ్రామాలకు వెళ్ళటం, పునరావాస కేంద్రాల్లో తలదాచు కోవడం జరుగుతోంది. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉండే గ్రామం జనం లేక వెలవెలలాడుతోంది. అధికారు లు ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసి అప్రమత్తంగా ఉంటున్నారు. ఇదిలా ఉండగా వరద ప్రభావిత గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టాలని,నిత్యవసర వస్తువులు, టార్పాలియన్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని, సిపిఎం పార్టీ నాయకత్వం అధికారులకు వినతి పత్రం అందించారు. కోతుల గుట్ట వద్ద ఉన్న బాధితులకు మాత్రమే వాలంటీర్ల సహాయంతో కొన్ని మొక్కుబడిగా కూరగాయలు పంపిణీ చేశారు. అన్ని పునరావాస కేంద్రాల్లో వరద ప్రభావిత గ్రామాల్లో బియ్యం, నిత్యావసర వస్తువులు, టార్పాలియన్లు తక్షణం ప్రభుత్వం అందించాలనిసిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఏది ఏమైనా విలీన మండలాల్లోని వరద ప్రభావిత గ్రామాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని పలువురు కోరుతున్నారు.

# సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించండి

## -ప్రతి శుక్రవారం డ్రై- డే పాటించండి

## -నుయ్యిలో గంబూసియా చేపలు వదిలిన నగర మేయర్

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాప్తిని అరికట్టి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె 2వ జోన్ 11వ వార్డు పెద్దగాదిలిలోని శ్రీకాంత్ లే-ఆవుట్ వద్ద సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డెంగ్యూ, మలేరియా నివారణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని చర్యచలు తీసకుంటూన్నారని తెలిపారు. నిరంతరం మలేరియా అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ప్రతి ఇంటిని తనిఖీలు నిర్వహించి మలేరియా, డెంగ్యూ నకు కారణమైన దోమల వృద్ధిని ఆరికట్టేందుకు కృషి చేస్తున్నారని, ప్రతిచోట సీజనల్ వాధ్యులపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని దోమలు నియంత్రణకు మలేరియా సిబ్బంది ఫాగింగ్, ప్రస్పేయింగ్ చేయాలని ఆదేశించామన్నారు. డెంగ్యూకు కారణమయ్యే ఎడిస్ దోమలు మంచినీటిలోనే వృద్ధి చెందుతాయని అందుకు పరిసరాలలో కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు ఇంట్లో ఫ్రీజు వెనుక భాగంలో నీరు పూల కుండీలు, నీటి తొట్టెలలో నీరు నిలువ లేకుండా చూడాలని ప్రతి శుక్రవారం డ్రై-డే పాటించి ఇంట్లో పొడిగా ఉండే విధంగా చూడాలని తద్వారా దోమలను అరికట్టవచ్చు అన్నారు. చెరువులు, నుయ్యి, నీటి కుంటలలో దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని అందుకు శ్రీకాంత్ లేఅవుట్ వద్ద ఉన్న నుయ్యిలో గంబ ఊసియా చేపలు వదిలామని ఇవి దోమల లార్వాను తినేస్తాయని తద్వారా దోమలను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద, మలేరియా ప్రత్యేక అధికార్లు, సిబ్బంది, ఏఎన్ఎంలు, శానిటరీ కార్యదర్శులు శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న ఇనార్బిట్ మాల్‌కు సీఎం శంకుస్థాపన

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

స్థానిక పోర్ట్ హాస్పటల్ సమీపంలో సుమారు 600 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రహేజా గ్రూపునకు చెందిన ఇనార్బిట్ మాల్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చే నెల ఒకటో తేదీన శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడతుతూ సుమారు 17 ఎకరాలలో నిరి ్మంచనున్న ఈ ఇనార్బిట్ మాల్ రెంగు తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్దదని చెప్పారు. సుమారు 200కు పైగా మాల్స్ ఉంటాయని దీనికి అవసరమైన ప్రభుత్వాల అనుమతులన్నీ ఇప్పటికే రహేజా యాజమాన్యం తీసుకుందని చెప్పారు. ఈ మాల్‌లో సుమారు 5వేల మందికి ప్రత్యేక్షంగానూ పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు 24 నెలల్లో ఈ మాల్ నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన తెలియజేశారు. ఈ మాల్ అందుబాటులోకి వస్తే ఒడిశా, ఛత్తీస్‌గడ్ బెంగాల్ తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే పర్యాటకులు కూడా ఆకర్షిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే ఇదే ఆవరణలో ఒక ఐటి టవర్‌ను కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రహేజా గ్రూపును కోరారని అందుకు వారు సమ్మతించాలని చెప్పారు. విశాఖను పారిశ్రామికంగా పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని తెలియజేశారు. ఇదిలా ఉండగా అదే రోజున జీవీఎంసీకు చెందిన సుమారు 138 కోట్ల రూపాయలు విలువైన వివిధ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని అమర్నాథ్ చెప్పారు. మంత్రి అమర్నాథ్ వెంట వైఎస్ఆర్సీపీ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి కె కె రాజు డిసిసిబి చైర్మన్ కొలా గురువులు కార్పొరేటర్లు బాణాల శ్రీను, హనూక్ తదితరులు ఉన్నారు.

# చిన్నమ్మా! మరిది మాయలో పడకమ్మా!

7వ పేజీ తరువాయి

నెలకొల్పిన పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి వేర్వే పార్టీ నుంచి మమ్మల్ని తిట్టడం ఎందుకు? అదే పార్టీని మీరు సొంతం చేసుకుని మీరే రాజకీయం చేసుకోవచ్చు కదా! అని అమర్నాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా ఆదాయం సమకూరుతుందని దానిని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం ఖర్చులు చేస్తుందని నిబంధనల మేరకు అప్పులు చేస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తున్న నిధులు అన్ని సక్రమంగానే ఖర్చువుతున్నాయని, అవసరమైతే దీనికి సంబంధించిన చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కేంద్ర ఇచ్చిన నిధులకు లెక్కలు కనిపించడం లేదని పురందేశ్వరి చేసిన అరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. మీ మరిది ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అవకతవకలు గురించి మీరు అప్పుడు ఎందుకు మాట్లాడలేదు చంద్రబాబు హయాంలో విశాఖ నగరంలో వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని గీతం కాలేజీ 40 ఎకరాలు అక్రమించుకుంటే అప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదు? ఇదే విశాఖ నుంచి మీరు ఎంపీగా కేంద్రమంత్రిగా పని చేశారు. ఆ సమయంలో మీరు రైల్వే జోన్ గురించి ఎందుకు మాట్లాడలేదు? రైల్వే జోన్ గురించి మేము పదే పదే ప్రశ్నిస్తే రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇవ్వనందునే జోన్ ఇవ్వలేకపోతున్నామని మీరు సాకు చూపిస్తున్నారు. వాల్తేరు డివిజన్ తో కూడిన రైల్వే జోన్‌కు ఇవ్వడానికి మీరు సిద్ధంగా ఉంటే 24గంటల్లో ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన భూమి అప్పగిస్తాం అని మంత్రి సవాల్ విసిరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మీరు స్టీల్ ప్లాంట్ గురించి ఎందుకు మాట్లాడులేకపోతున్నారని మంత్రి అమర్నాథ్ పురందేశ్వరికి ప్రశ్నించారు. ఏపీకు 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని పేర్కొన్నారు. కానీ ఆ మాటలు చేతల్లోకి రాలేదు దాని గురించి మాట్లాడరేం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పేదవాడి జీవన విధానం మారాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఇక్కడ పథకాలను నీతి ఆయోగ్ కూడా అభినందించిందని ఆయన చెప్పారు. మీ మరిది మాయల ఫకీర్ ఉచ్చులో పడి మీ భర రాజకీయంగా నష్టపోయారు మీరు కూడా అటువంటి పరిస్థితులు తెచ్చుకోవద్దని మంత్రి హితవు పలికారు. ఇక రాష్ట్రానికి పరిశ్రమల రావడలేదని పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు హయాంలో నిర్వహించిన పారిశ్రామిక సదస్సుల వలన రాష్ట్రానికి జరిగిందేమీ లేదని ఆయన చెప్పారు. విశాఖలో నిర్వహించిన సదస్సుకు దేశ నలుమూలల నుంచి పారిశ్రామిక దిగ్గజాలు హాజరయ్యారని ఆయన చెప్పారు. అచ్యుతాపురంలో 1200 ఎకరాలలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఆసియా ఖండంలోని అతిపెద్ద డేటా ట్రాకెట్ కంపెనీ 16 వందల కోట్ల రూపాయలను పెట్టుబడితో ఇక్కడ ఏర్పాటు చేయనున్నదని అలాగే ఏపీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారిపోతుందని ఆయన తెలిపారు. విశాఖ నుంచి ఏటా రెండు బిలియన్‌డాలర్ల ఫార్మా ఎగుమతులను జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి పురందేశ్వరి మాట్లాడటం బాధాకరమని మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలకు ఆమె ఏం సమాధానం చెప్తారని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. బిజెపిలోని టిడిపి కోవర్టులు మీ మరిది చంద్రబాబు నాయుడు వగైరాలు అంతా కలిసి ఎన్ని కుట్రలు చేసినా 2024ఎన్నికల్లో వైసీపీ ఘన విజయాన్ని అడ్డుకోలేరని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఇకనైనా పురందేశ్వరి ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదవకుండా ఆమె హుందాతనాన్ని కాపాడుకోవాలని మంత్రి అమర్నాథ్ సూచించారు.

# కేంద్రం నిధులన్నీ దుర్వినియోగం చేస్తున్న వైసీపీ

7వ పేజీ తరువాయి

కోట్లతో విజయనగరం కూనేరు మూడవ లైన్, రూ. 1900 కోట్ల రూపాయలతో ఒడిశాలో మూడవ లైన్ నిర్మించామన్నారు. రూ. 6,300 కోట్లతో అరుకెల్ల రహదారులు భోగాపురం లైన్‌కి కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని రోడ్లు నిర్మించిందో ప్రకటించాలని ఆమె అన్నారు. రాష్ట్రానికి జాతీయ స్థాయి విద్యాసంస్థలు ఐఐఎం పెట్రోలియం గిరిజన యూనివర్సిటీ హెచ్‌పీసీఎల్ ఎక్స్‌టెన్షన్ ఇండస్ట్రియల్ కారిడార్ ఎలాంటి ఇవ్వడం జరిగిందని పురందేశ్వరి అన్నారు. ఆక్వాహబ్‌గా పెట్టుబడుల సమావేశం పెట్టిన రాష్ట్ర రచబాత్రం ఎంతవరకు సఫలీకృతం అయింతో చెప్పాలన్నారు. గ్రామాల్లో టూరిజం అభివృద్ధి జాడ లేదని స్థానిక భూములకు మక్కులు విమర్శించారు. అమృత పథకంలో భాగంగా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు అందించడానికి కోట్లు రూపాయలు కేటాయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని గాలికి వదిలేసిందని విమర్శించారు రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా తయారయ్యాయని మండిపడ్డారు. మహిళలపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచాలని ఇప్పుడు రూ. 18వేల 93 కోట్లు పేద ప్రజలపై భారం మోపారని విమర్శించారు. పవర్ కార్పొరేషన్ ద్వారా అప్పులు మద్యం ద్వారా డబ్బు సంపాదించడమే వైసీపీ పాలన తీరా అని మండిపడ్డారు.

### అందరి సహకారంతో పార్టీ పటిష్టతకు కృషి

అందరి సహాయ సహకారాలు తీసుకొని రాష్ట్రంలో పార్టీ పటిష్టత గురించేస్తానని పురంధేశ్వరి అన్నారు. బీజేపీ దేశం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే పార్టీ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యత అని అయితే ఏ విధానం లాభదాయకంగా ఉంటుందో అదేవిధంగా వెళ్లామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని నేతలు మేడపాటి రవీంద్రబాబు, సురేంద్రమోహన్ సుదర్శన్‌రెడ్డి గీత తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

7వ పేజీ తరువాయి

వల్లా మాట్లాడుతూ సీఎం సైకో అయితే మిగతా మంత్రులు కూడా సైకోలా మారుతున్నారని జోగి రమేష్ మాటలు బిసిల మనోహరాలు దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రజాస్వామ్యంలో బీసీల అండ అవసరం ఉందని అలాంటి బిసిలు బాదపడేలా జోగి రమేష్ మాట్లాడటం బిసిలు అంటే ఆ పార్టీకి ఉన్న గౌరవానికి అద్దం పడుతుంది అన్నారు. వెంటనే జోగి రమేష్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం బాధ్యులు గండిబాబ్జి లు మాట్లాడుతూ వైసీపీ రోజులు దగ్గర పడ్డాయని వెప్పుకొచ్చారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన జగన్‌కు ఇంటికి పంపడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. వైసీపీ నేతల అవినీతి దుర్మార్గాలకు రాష్ట్రానికి మరో బీహార్ లా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జి కోరాడ రాజబాబు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి చిక్కాల విజయబాబు రాష్ట్ర పార్టీ కార్యదర్శులు బొండా జగన్, గంట నూకరాజు, బుదుమూరి గోవింద, ఎర్రాకుల జగదీష్, కెవి స్వామి, నడిగట్ల శంకర్రావు మేక సత్యశేఖర్, సర్వసిద్ధి అనంతలక్ష్మి, ఈతలపాక సుజాత, గణగళ్ళ సత్య, తోట శ్రీదేవి, సీఎం రమణ, అనూష, టిడిపి రాజు, కోరాడ చిన్న అదిలక్ష్మి, చింతలపూడి సత్యనారాయణ బోయి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నరవ ఎస్టిపిని సందర్శించిన జివిఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

నరవలో ఉన్న మురుగునీటి శుద్ధి కర్మాగారంను 108 ఎంఎల్డితో అభివృద్ధి పరిచే పనులు వేగవంతం చేయాలని జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నగర పరిధిలోని నరవలో నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధి కర్మాగారం అమృత్ పథకంలో ఎంపిక కాబడిన నరవ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నరవలో నిర్మిస్తున్న 108 ఎంఎల్డి మురుగునీటి శుద్ధి ప్లాంట్ పనులు వేగవంతం చేయాలని ఇప్పటివరకు నిర్మిస్తున్న ఫేజ్-1 పనులు దాదాపు పూర్తియ్యాయని ఫేజ్ 2లో పనులు 50 శాతం పూర్తయినందున మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్లాంట్ పనిచేయు విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్ తిలకించి పెందుర్తి గాజువాక నుంచి గృహ వాణిజ్య పరిశ్రమల నుంచి వచ్చే ఘన ద్రవ వ్యర్థాలను ఈ ప్లాంట్లో శుద్ధి చేసి మరలా ఆ నీటిని హెచ్పీసీఎల్ స్టీల్‌ప్లాంట్‌కు వినియోగించడం కొరకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్లాంట్లో అంతర్భాగంగా రోడ్లు పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పిచ్చి మొక్కల తొలగింపు చేసి గ్రీనరిని పెంపొందించి ఈ ప్రాంతంలో ఎవరు సందర్శించినా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అనంతరం ప్లాంట్‌లో 10 మొక్కలను నాటారు తదుపరి అమృత్ పథకంలో ఎంపిక కాబడిన నరవ చెరువును సందర్శించి చెరువు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు వ్యర్థాలను తొలగించి చెరువుకు రక్షణ గోడ, ఆకర్షణీయమైన మొక్కలుతో పార్కును ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ కేవిఎన్ రవిని ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్ కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్ స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ టాటా కన్సల్టింగ్ మెంబర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను

7వ పేజీ తరువాయి

అన్నారు శుక్రవారం 61 వవార్డు కార్పొరేటర్ కోణతాల సుధా ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ ప్రియదర్శిని కాలనీలో జరిగిన గపడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా 400మంది లబ్ధిదారులకు జగనన్న బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. నిరంతరం అందుబాటులో వుంటూ సమస్య పరిష్కారానికి తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని అన్నారు ఈసందర్భంగా ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాఫన ఇండస్ట్రియల్ కాలనీలో రూ. 7,55లోలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో భవిష్యత్తులో మరిన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నానరు ఈకార ్యక్రమంలో వార్డు అధ్యక్షులు జీవీఎస్ఎన్ సత్యనారాయణ రాజు జేసిన కన్వీనర్ బోగవల్లి నాగభూషనం యూత్ లీడర్ సూరాడ అనుదీప్ కొల్లి నూకరెడ్డి, చట్టి నూకరాజు, దాసరి రవి, ఎల్లేటి విజయ్‌కుమార్ రవికుమార్, పాండు, కిషోర్, సుబ్రహ్మణ్యం, నమ్మి శ్రీను, ప్రకాష్, శంకర్‌మేస్త్రి, బాబురావు, శానిటరీ సిబ్బంది కన్వీనర్లు, ఇతర నాయుకులు, ఆర్పీలు వాలంటీర్లు కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాటలు చెప్పి చేతులు ఊపి వెళ్లిపోవడానికి రాలేదు..

## -సమస్యల పరిష్కార ధ్యేయమే గడప గడపకు మన కార్యక్రమం

## -ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

## -వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారమే ధ్యేయమే గడపగడపకు కార్యక్రమం ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం అని,మాటలు చెప్పి చేతులు ఊపి వెళ్లిపోవడానికి రాలేదని పశ్చిమనియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శుక్రవారం 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య, ఆధ్వర్యంలో ములగాడ గొందేసి వానిపాలెంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మంది లబ్ధిదారులకు జగనన్న బ్రోచర్స్‌ను అందజేశారు. సమస్యల పరిష్కార లక్ష్మమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఉద్దేశం అని ఆయన అన్నారు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇలా గపడగడపకు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరిచడమనేది ఇప్పటివరకు లేదని అభిప్రాయపడ్డారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని దానికి అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి సాగిస్తున్నారని దానికి అనుగుణంగా నియోజకవర్గం అభివృద్ధి కి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార ్యక్రమంలో గులివిందల కృష్ణ, జెసిఎస్ కన్వీనర్ పిల్ల కన్నబాబు, రమణీ, చుక్క వరలక్ష్మి, చిప్పల సంతోష్, బర్రి సంతోష్, అప్పలరెడ్డి వెంకటలక్ష్మి, సత్యనారాయణరెడ్డి, అప్పలరాజు, పంతులు శ్రీను, రాంబాబు, సత్యన్నారయణ, పెద్దాడ వెంకటరమణ, గుమ్మిడి సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్లు స్పందన బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి ఎన్.హెచ్ 30పై కొట్టుకొనిపోయిన కారు ముగ్గురిని రక్షించిన పోలీసులు

చింతూరు/ఎటపాక జూలై28 ప్రభాతవార్త

ఎటపాక మండలం రాయనపేట సమీపంలో జాతీయ రహదారిపై (యన్.హెచ్ 30) ప్రవహిస్తున్న వరద నీటిలో శుక్రవారం సాయంత్రం వ్యాగనార్ కారు కొట్టుకొని పోయింది.ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురిని అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు,గజితగాళ్ళు రక్షించారు.దాంతో వారు ముగ్గురు మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు.భద్రాచలంకు చెందిన ముగ్గురు వ్యక్తులు నెల్లిపాక వైపు నుంచి భద్రాచలం వెళ్ళే ప్రయత్నంలో రహదారిపై వరదనీరు పారుతున్నా మద్యం మత్తులో భారీ వాహనాలు వరదనీటిని దాటుతున్న సమయంలో వాటి వెనుకనే వరదనీటిని దాటే ప్రయత్నం చేశారు.వరద నీటి ఉధృతికి కారు కొట్టుకొని పోయింది.అక్కడ ఉన్న వాళ్ళు ముగ్గురిని రక్షించటంతో పెద్ద ముంపు తప్పింది.

# రాష్ట్రంలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్టా ప్రజలు అప్రమత్తంగా వుండాలి

7వ పేజీ తరువాయి

దెబ్బతినడం, ఇతర సరఫరా సంబంధిత సమస్యలు పరిష్కరించడానికి ఆయా సర్కిల్ పరిధిలో సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, ఏలూరు 9440812702, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం 9440812583 సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం 9440812487, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, విజయనగరం 9440812447, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్ శ్రీకాకుళం 9440812386. ఈ నెంబర్లను సంప్రదించవల్సిందిగా వినియోగదారులకు సూచించారు.

# ప్రాజెక్టుల కోసం చంద్రబాబు చేసిందేమి లేదు

7వ పేజీ తరువాయి

ఆయనకే తెలియాలని అన్నారు.

### యంకర్ గళంపై ఆధారపడ్డ యువగళం

తానుచేపట్టిన యువగళంకి స్పందన కరువవ్వడంతో తెలుగుదేశం పార్టీ యువనేత లోకేష్ యాంకర్ గళాన్ని జోడించాడని విజయసాయిరెడ్డి అన్నారు. ఎవరూ గాలానికి చిక్కడం లేదని ఎన్ని డ్రామాలు వేసినా, ఎన్ని పగటి కలలు కన్నా ప్రయోజనం మాత్రం శూన్యమని చంద్రబాబు తెల్సుకోవాలని అన్నారు.

# గింజర్తిలో పశువులకు జబ్బవాపు వ్యాక్సిన్ కార్యక్రమం



రాజవొమ్మంగి, జూలై 28, ప్రభాతవార్త

అల్లూరి సీతా రామరాజు జిల్లా రాజ వొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ గింజర్తి గ్రామంలో రాజ వొమ్మంగి పశు వైద్యాధికారి డా.తరుణ్ ఆదేశాలతో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అద్యక్షతన 47 పశువులకు జబ్బవాపు వ్యాధికి గురికాకుండా ముందస్తుగా బిక్యూన వ్యాక్సిన్ వేసినట్లు సచివాలయ పశువైద్యసహాయకులు సోముల కిషోర్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుబ్బలక్ష్మి, కిషోర్‌కుమార్, జె.కె.ట్రస్ట్ వలంటీర్స్ రాజేశ్వరి, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

### గొంతువాపు వ్యాక్సిన్ సిద్ధం : డా.తరుణ్

నల్లజాతి పశువులకు వచ్చే గొంతువాపు వ్యాధి నివారణకు 900 డోసులు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నట్లు రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్ తెలిపారు. గొంతు వాపుకు గురైన పశువులు మేత తినకపోవడం,కళ్ళు తెల్లగా మారడం, శరీరం నీరుపట్టడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నివారణకు హెచ్.యస్ వ్యాక్సిన్ ఉందని తెలిపారు. పశువు యొక్క స్థితిని సమీప సచివాలయ పశువైద్య సహాయకులకు చూపించాలని డా.తరుణ్ అన్నారు.

# బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, వార్డెన్ తీరుపై ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆగ్రహం

## స్టాక్ రూమ్‌లో కాలం చెల్లిన పెరుగు డబ్బాలు దర్శనం - పిఓ దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే





అరకులోయ, జూలై 28, ప్రభాతవార్త

అరకులోయ కంఠంబౌంసుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ తీరుపై స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆకస్మికంగా ఆశ్రమ పాఠశాలను, భోజన వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను, ఉపాధ్యాయుల హాజరు పట్టిని పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉన్నతాధికారులకు తెలియపరచకుండా సెలవు పెట్టడంపైన, అలాగే ఉపాధ్యాయుల బోధనకు సంబంధించి ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడినుండి తరగతి గదులకు వెళ్లిన ఎమ్మెల్యే కొద్దిసేపు ఉపాధ్యాయుని అవతారమెత్తి విద్యార్థులకు విద్యకు, జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన ప్రశ్నలను అడిగారు. అయితే వారి నుండి సరైన సమాధానాలు రాకపోవడంతో ఉపాధ్యాయుల బోధనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వసతి గృహానికి సంబంధించిన మెనూ చార్ట్‌ను, స్టాక్ రూమ్‌లో ఉన్న రికార్డును, సరుకులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ రూమ్‌లో రికార్డుల్లో ఉన్న వివరాలకు సరుకులకు తేడా రావడం, అలాగే కాలం చెల్లిన పెరుగు డబ్బాలు దర్శనం ఇవ్వడంతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల నిర్వహణ, మెనూ, స్టాక్ రూమ్‌లో ఉన్న కాలం చెల్లిన పెరుగు డబ్బాలు తదితర వాటిపై పాడేరు ఐటిడిఏ పిఓకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గిరిజన విద్యార్థుల ఉన్నతి కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుంటే, నిర్వాహకుల మాత్రం విధి నిర్వహణలో చిత్తశుద్ధి చూపకపోవడం, నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. కాలంచెల్లిన సరుకులను వినియోగిస్తే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అక్కడనుండి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ కూడా విద్యార్థులతో కాసేపు మాట్లాడి, వారి విద్యా ఉన్నతపై ఆరా తీశారు. అలాగే మరమ్మతులకు గురైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనమును పరిశీలించారు. తెచ్చిలూడుతున్న కళాశాల తరగతి గదులను సకాలంలో మరమ్మతులు చేయడానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుండి కొంత మొత్తంతో కళాశాల తరగతి గదులను మరమ్మతులు చేస్తానని విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంఈఓ భారతీరత్నం, వైసిపి నాయకులు అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిలో రాజా రమేష్ బోస్, అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగరావు, ఎంపీటీసీ ఎల్.బి భీమరాజు, ఎం.బాలరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా అడ్డుకట్టు వేసేందుకు ప్రత్యేక కార్యచరణ

మాడుగుల, జూలై 28, ప్రభాతవార్త

ఆదేశాల మేరకు ఆపరేషన్ పరివర్తనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే కార్యక్రమంలో భాగంగా అక్రమ గంజాయి రవాణా అడ్డుకట్ట వేసేందుకు అనకాపల్లి జిల్లా పోలీసు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లాలో నాలుగు పర్మనెంట్ చెక్ పోస్టలను, 11 డైనమిక్ చెక్ పోస్టలతో నిఘా పెంచడం జరిగింది. గంజాయి నెట్వర్క్‌ను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి కేసుకు సంబంధించి గంజాయి నెట్వర్క్ లోని బ్యాక్వర్డ్ అండ్ ఫార్వర్డ్ లింక్‌లో ఉన్న ముద్దాయిలను కనుక్కొని ఆధారాలతో అరెస్టు చేయడం జరుగుతోంది. ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం జిల్లా వ్యాప్తంగా టోల్ ఫ్రీ నెంబర్ 14500 తో కూడిన హోర్డింగులను 138 కాలేజీల దగ్గర,17 ముఖ్య జంక్షన్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందనీ పోలీస్ అధికారులు తెలిపారు.డ్రగ్స్ మీద నిఘా, అవగాహనలో భాగంగా 136 కమిటీలను కాలేజీలలోనూ, 80 కమిటీలను గ్రామ, మండలాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణా నివారణలో భాగంగా ఇప్పటివరకు జిల్లాలోని ఆరుగురుపై పిడి యాక్ట్ కేసులు పెట్టడం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే క్రమంలో కలెక్టర్ ఆధ్వర్యంలో, వివిధ శాఖల నీ సమన్వయంతో జిల్లాస్థాయి ఎన్‌సిఓఆర్‌డి మీటింగ్ నిర్వహించడం జరుగుతోందన్నారు.

# పురందేశ్వరీని మర్యాద పూర్వకంగా కలిసిన గంగయ్య



మాడుగుల, జూలై 28, ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా నియామకం అయిన తర్వాత మొదటి సారిగా ఉత్తరాంధ్ర జోనల్ పార్టీ సమా వేశానికి శుక్రవారం హాజరైన దగ్గుపాటి పురందేశ్వరిని విశాఖ జిల్లా బిజెపి ఇన్చార్జి పుట్ట గంగయ్య మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో పార్టీ పరిస్థితి గురించి ఇరువురి మధ్య చర్చ జరిగింది. జిల్లాలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి జరగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షుడు మేడపాటి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# మందు కొట్టి వాహనాలు నడిపిన 41 మందిపై కేసులు

## రూ.1,27,700లు అపరాధ రుసుము విధించిన న్యాయస్థానం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. తనిఖీల్లో పట్టుబడ్డవారికి జరిమానాలు విధించడమే కాకుండా వారిని కోర్టులో హాజరపరుస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ పలువురికి శుక్రవారం న్యాయస్థానం అపరాధ రుసుము విధించింది. సిటీ పోలీస్ కమీషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ ఆదేశాలతో ద్వారక ట్రాఫిక్ సర్కిల్ సీఐ కనకరావు ఆధ్వర్యంలో ఎంవీపీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు నిత్యం నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మద్యం సేవించి వాహన నడిపే వారిపై మొత్తం 41 కేసులు నమోదు చేసి శుక్రవారం 4వ మెట్రో పొలిటన్ కోర్టులో హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవర్లకు రూ.1,27,700లు జరిమానా విధించారు. జిల్లా న్యాయమూర్తి నగరంలో వాహనదారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వాహనాలు నడిపే సమయంలో వాహ నానికి సంబంధించి సరైన పత్రాలు ఉండాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విశాఖలో బ్రో బ్లాక్ దందా..!

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

జనం ఎలాగూ సినిమాను చూస్తారు. కానీ టికెట్ వారి చేతుల్లోకి రావాలంటే ఎన్ని చేతులు మారుతుందో. బ్రో సినిమా చుట్టూ బ్లాక్ దందా జోరుగా నడుస్తోంది. అభిమానాన్ని క్యాష్ చేసుకునే పనిలో చాలామంది థియేటర్ల నిర్వాహకులు ఈ దందాను జోరుగా నడిపిస్తున్నారు. బ్రో సినిమా ధరలు పెరగకపోయినా, టికెట్లను మాత్రం బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఫలితం ప్రేక్షకుడి జేబుకు భారీ చిల్లు. పవరే స్టార్ పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్‌లు నటించిన సినిమా బ్రో శుక్రవారం విడుదల సందర్భంగా బ్లాక్లో టిక్కెట్ల దందాకు తెరలేచింది. విశాఖలో నగరంలో ఎక్కకడికక్కడ బ్లాక్ టిక్కెట్స్ దందా జరిగినట్టు అభిమానులు ఆరోపిస్తున్నారు. బ్రో మూవీ టికెట్ల ధరలను సినిమా ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాదే పెంచకపోయిన, బ్లాక్‌లో మాత్రం అమాంతం పెంచేశారు. విశాఖలో ముఖ్యంగా పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎస్టీబీఎల్, సినిమా పోలీస్ థియేటర్ల వద్ద శుక్రవారం బ్లాక్ టికెట్స్ దందా జరిగినట్టు అభిమానులు అంటున్నారు.

### అంతా ఆఫ్‌లైన్‌లోనే..

ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకుందామని ప్రయత్నం చేస్తున్న అభిమానులకు చేదు అనుభవం ఎదురవుతున్నది. ఆన్‌లైన్‌లో టికెట్ కౌంటర్ ఏర్పాటుచేసినట్లు చూపుతున్నప్పటికీ అన్ని థియేటర్లు, అన్ని షోలు పూర్తిస్థాయిలో టికెట్లు బుక్ అయినట్లు చూపడం సదరు అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తున్నది. థియేటర్ల వద్దకు వెళితే షోల్డ్ అవుట్ బోర్డులు పెట్టి ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోమని అక్కడి సిబ్బంది చెబుతుండటంతో అభిమానులు పిచ్చెక్కిపోతున్నారు. బడా బాబులకు, రాజకీయ నాయకులకు, వారి అనుచరులకు, మీడియా పేరిట దందా చేసే వారికీ ముందు రోజే టికెట్స్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఏదో ఒకచోట ఒకరిద్దరు అధికారులు చెకింగ్‌లకు వస్తారన్న భయంతో బుకింగ్‌లో టికెట్లు అమ్ముతున్నట్లు కలరింగ్ ఇవ్వడం కోసం 10,20 టికెట్లను ఇచ్చి షోల్డ్ అవుట్ బోర్డులు పెట్టి థియేటర్ యాజమాన్యాలకు వెన్నతో పెట్టిన విద్య. ముఖ్యంగా విశాఖలోని మధురవాడ, కొమ్మాది జంక్షన్‌లో ఉన్న ఎస్టీబీఎల్, సినిమా పోలీస్ థియేటర్లలో ఇదే తంతు జరుగుతుందని అభిమానులు ఆరోపిస్తున్నారు.

### మల్టిప్లెక్స్ థియేటర్లలో నయా దందా...

నగరంలోని కొన్ని మల్టిప్లెక్స్ థియేటర్లలో నయా దందాకు తెరలేపారు. బడా హీరోల సినిమాలకు టికెట్ ధర ఎంత పెట్టినా తీసుకుంటారన్న ఆలోచనతో టికెట్లను అధిక ధరలకు అమ్మితే ప్రభుత్వం నుండి ఇబ్బందులు వస్తాయన్న ముందుచూపుతో మరో మార్గంలో బ్లాక్ దందాకు తెర తీస్తున్నారు. టికెట్ కావాలంటే కూల్‌డ్రింక్, స్నాక్స్ తీసుకుంటేనే టికెట్స్ ఇస్తామని బుకింగ్ కౌంటర్‌లోనే చెబుతున్నట్టు అభిమానులు ఆరోపిస్తున్నారు. ఈ తతంగం బడా హీరోల సినిమాలు విడుదలైన ప్రతి సారి జిల్లా అధికారుల దృష్టికి వచ్చినా ఒకటి, రెండుసార్లు మెరుపు దాడులు చేయడంతోనే సరిపెడుతున్నారు. నేడు విడుదలైన బ్రో సినిమా సైతం బ్లాక్ దందా చట్రంలో ఇరుక్కుపోయిందనే చెప్పవచ్చు. థియేటర్ల యాజమాన్యాలపై ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడిచేవిధంగా చర్యలు చేపట్టేలా కౌన్సిలింగ్ ఇవ్వకపోతే ఈ దోపిడీ యథేచ్ఛగా సాగుతూనే ఉంటుంది.

# విశాఖలో పురంధేశ్వరికి ఘన స్వాగతం

విశాఖపట్నం, జూలై 28, ప్రభాతవార్త

బీజేపీ ఏపీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా విశాఖపట్నంకు విచ్చేసిన దగ్గుబాటి పురంధేశ్వరికి ఘన స్వాగతం లభించింది. శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి చేరుకున్న ఆమెకు విశాఖ విమానాశ్రయంలో ఏపీ బీజేపీ ప్రోటోకాల్ కన్వీనర్ బాలరాజేశ్వరరావు, విశాఖ నగర అధ్యక్షుడు మేడిపాటి రవీంద్ర, కాశిరాజు, విష్ణుకుమార్‌రాజు తదితర బీజేపీ ముఖ్య నాయకులు విచ్చేసి స్వాగతం పలికారు. ఎన్ఏడీ జంక్షన్ ఫ్లైఓవర్‌కు సమీపంలో బీజేపీ పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ దాడి పురుషోత్తమ రమేష్ ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు అడుగడుగునా పూలమాలలు, భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఎన్ఏడీ జంక్షన్ వద్ద బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ గజమాలతో సత్కరించి పూలకిరీటం పెట్టి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన భారీ ఊరేగింపుగా బయలుదేరి లాసెన్స్ బే కాలనీలో గల పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు జీవీ నాయుడు, జిల్లా కార్యదర్శి సీహెచ్ మంజుల, స్కిల్ డెవలప్‌మెంట్ కన్వీనర్ నాదెండ్ల జ్యోతి, మండల ఉపాధ్యక్షులు ఎన్,కృష్ణారావు, వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలి : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, జూలై 28 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం ఎస్.కోట కేంద్రంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహంను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు. ముందుగా వసతి గృహంలో జిల్లాపరిషత్ సాధారణ నిధుల నుంచి మంజూరై చేపట్టబోయే 3.75 లోలతో సాన్నపు గదులు అలాగే నాలుగు లక్షలతో టాయిలెట్ గదులు నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్సీ రఘురాజు శంకుస్థాపన చేశారు. అనంతరం వసతిగృహంలో విద్యార్థినీల డార్మెటరీ రూమ్‌లు, వంటగదులు, స్టాక్ రూమ్‌లను ఎమ్మెల్సీ పరిశీలించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో ఉన్న విద్యార్థినీల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, విద్యార్థినీలు అనారోగ్యంకు గురైతే వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించాలని మెనూ సక్రమంగా నిర్వహించాలని వసతి గృమం వార్డెన్ కుసుమకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఎంపిటిసి దారగిరి, మండల ఇంజనీరిగ్ అధికారి సత్యనారాయణ పలువురు వైసీపి నాయకులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల నిరసన, ధర్నా



కొత్తవలస, జూలై 28 ప్రభాతవార్త

మాలమహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షుడు ఈశ్వరరావు ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరిగిన ఆదివాసీ కొవ్వొత్తులతో నిరసన దర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు, సలహదారు కాకర క్రాంతికుమార్, మన రాజ్యం మన జిల్లా అధ్యక్షులు రాంబాబు, కాకర సతీష్, అలాగే వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. మాలహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షుడు ఈశ్వరరావు ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరిగిన ఆదివాసీ క్రిస్టియన సోదరి సోదరులపై జరుగుతున్న దుర్మార్గ దాడులను ఖండిస్తూ కొత్తవలస అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన దర్నా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ దళితులపై జరుగు దాడులను వీరు ఖండించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షుడు ఈశ్వరరావు, ఉత్తరాంధ్ర సలహదారులు కాకర క్రాంతి కుమార్, మన రాజ్యం విజయనగరం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, కాకర సతీష్, అలాగే వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ విస్మరించిన అధికారులు



మెంటాడ, జూలై 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత ్వం ఎంతో ప్రతష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందనిన వారికి అందే విధంగా కృషి చేస్తూ 11 రకాల ఉచిత సేవలు తక్షణమే పొందే విధంగా ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాలు ప్రతి సచివాలయ పరిధిలో నిర్వహిస్తుండగా శుక్రవారం పెదనాడపల్లి గ్రామ సచివాలయ ప్రయాణం గానం నిర్వహించిన జగనన్న సురక్షిత కార్యక్రమంలో మెంటాడ అధికారులు ఎంపిడిఓ గ్రామ సచివాలయ కార్యదర్శి ప్రోటోకాల్‌ను విస్మరించారని ఎంపిటిసి రెడ్డి ఎర్రినాయుడు అన్నారు. రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు సంబంధం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా రూపొందించి ఈ కార్యక్రమంలో లోకల్ ఎంపిటిసినే ఆహ్వానించక పోవడం కనీసం విషయం తెలియజేయకపోవడం ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందని ఆయన అన్నారు. వారికి చిత్తశుద్ధి ఉంటే నిజంగా రాజకీయ పార్టీలను చూడకుండా ప్రోటోకాల్ పాటించేవారని ఆయన అన్నారు. గ్రామంలో ఎంపిటిసి ఆయననాకు జరిగిన అవమానాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ ద్వారా తెలియజేయాలని అనుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు వైసిపి ప్రభుత్వం చెప్పిన మాటలన్నీ అబద్దాలే అని గ్రామంలో గృహ నిర్మాణంలో కానీ రైతు భరోసా విషయంలో కానీ రాజకీయ పక్షపాతాన్ని చూపిస్తూ వారి మద్దతుదారులకే లబ్ది చేకూరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వైఎస్సార్‌సిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే



రామభద్రపురం, జూలై 28 ప్రభాతవార్త

వైసిపి శ్రేణులంతా ఒక కుటుంబమని ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తలు అండగా నిలవాలన్నదే తమ అభిమతమని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. రామభద్రపురం మండలం కోట శిర్లం గ్రామానికి చెందిన దళాయి మౌళి ఒకటినన సంవత్సరాల కుమారుడుకి గత కొన్ని రోజులు క్రితం లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్రచికిత్స అందించారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో స్థానిక ఎమ్మెల్యే శంబంగికి వారి సమస్యను విన్నవించగా ఎమ్మెల్యే చొరవ తీసుకుని సీఎం సహాయ నిధి ద్వారా సుమారు 13 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ సదర ్బంగా శుక్రవారం ఆ బాలుడిని కోట శిర్లం గ్రామంలో పరామర్శించి కుమారుని ఆరోగ్య పరిసితిపైతల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడిని ఆదుకున్న ఎమ్మెల్యే నిరంతరం వైసీపీ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, సర్పంచ్ తాడ్డి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు మీసాల రామారావు, బప్పారాల చిన్నంనాయుడు, తప్పడు, తదితరులు హాజరయ్యారు.


# మాదక ద్రవ్యాల నియంత్రణ ధ్యేయం కావాలి



పార్వతీపురం, జూలై 28 ప్రభాతవార్త

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణ ధ్యేయం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర ్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన ప్రదానమన్నారు. పాఠశాల, కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, కృషి విజ్ఞాన కేంద్రం తదితర అన్ని విద్యాసంస్థలలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యాసంస్థలలో ఉదయం జరిగే అసెంబ్లీ సమయంలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు వాటి నిముషాలు విద్యార్థులకు విధిగా తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇందులో 9,10 తరగతుల విద్యార్థులు విధిగా భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. జిల్లాలో డి అడిక్షన్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథంరావును ఆదేశించారు. అటవీ ప్రాంతంలో గంజాయి తదితర ఎటువంటి మాదక ద్రవ్యాల పంటలు పండించకుండా నిఘా ఉంచాలని జిల్లా అటవీ అదికారి జి.ఎ.సి ప్రసూనను ఆదేశించారు. మనసంరక్షణ సమితి సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన చెప్పారు. పోలీస్, అటవీశాఖ సంయుక్తంగా చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణపై ఎన్ఐబి వద్ద పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందనానరు. ఆంద్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి రవానా అవుతున్నాయని ఆయన చెప్పారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ప్రభావం ప్రస్తుతం లేదని, యువతను సన్మార్గంలో నడిపంచడానికి అవసరమగు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. విద్య సంస్థల సమీపంలో మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగం వంటి అంశాలు ఉంటే సమాచారం అందించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, అదనపు ఎస్పీ డాక్టర్ ఒ.దిలీప్‌కిరణ్, పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్ కమర్, ఏఎస్పీ సునీల్ సరోన్, పాలకొండ డిఎస్పీ జి.వి కృష్ణారావు, జిల్లా ప్రదాన అధికారులు పాల్గొన్నారు.


# శ్రీ క్షేత్రంలో ధనలక్ష్మికి పంచామృత అభిషేకాలు



విజయనగరం టౌన్, జూలై 28 ప్రభాతవార్త

ప్రముఖ భారతీయ తత్త్వ దర్శనం కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైన ఉన్న అష్టలోక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనలక్ష్మికి పంచామృతి అబిషేకాలు అర్చన, ప్రత్యక పూజలు గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా ధనలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్స వంలో దేవాలయం దర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫెర్రో పరిశ్రమల పరిరక్షణకు రాష్ట్ర స్థాయి సదస్సు



గరివిడి, జూలై 28 ప్రభాతవార్త

ఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమల రక్షణకు, కార్మికుల ఉపాధి పరిరక్షణకుగాను విజయనగరం రెవెన్యూ హోం ఆగస్టు 1న రాష్ట్రస్తాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సిటు జిల్లా కమిటీ వెల్లడించింది. ఈ మేరకు గరివిడలో సిటు డివిజన్ కమిటీ నాయకులు జె.విశ్వనాథరాజు, అంబళ్ల గౌరినాయుడు తదతరులుగోడ పత్రికను ఆవిష్కరించారు. ఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమలు మూతతో కార్మికులు వీదిన పడ్డారని, ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించాలని రాజు, నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయి విజయవంతానికి కార్మిక లోకం తరలిరావాలని వారు కోరారు.

# రహదారులకు, డ్రైనేజ్‌ల అభివృద్ధికి ప్రతి మండలానికి రూ.60 లక్షలు

## సగంలో నిలిచిపోయిన పనులకు ప్రాధాన్యత

## ట్రైబల్ యూనివర్సిటీ ల్యాండ్ మ్యుటేషన్ జరగాలి మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం, జూలై 28 ప్రభాతవార్త

ఉపాధిహామీ నిధులతో బి.టి రోడ్లు, సి.సిరోడ్లు, డ్రైనేజిల అభివృద్ధి చేయడానికి ప్రతి మండలానికి 60 లక్షల రూపాయలు మంజూరైనట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ నిధులతో ఇదివరకే చేపట్టి నిధులు సరిపడక ఆగిపోయిన పనులను ముందుగా చేపట్టాలని తెలిపారు. అటువంటి పనులు పెండింగ్ లేని చోట కొత్త పనులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఇప్పటికే ఎస్.కోట, రాజాం తప్ప అన్ని నియోజకవర్గాల నుంచి 60 లక్షలకు సంబంధించిన ప్రతిపాదనలు అందాయని కలెక్టర్ తెలుపగా అందరి ఎమ్మెల్యేలతో మంత్రి ఫోన్ ద్వారా మాట్లాడి పెండింగ్ పనులు ముందు పూర్తిగా చేయాలని, మిగిలిన నిధులకు కొత్త పనులకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో మంత్రి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి పంచాయతీరాజ్ పనులు, భారీ వర్షాలు, గిరిజన యూనివర్సిటీ పనులపై సమీక్షించారు. ఉపాధి హామీ నిదులతో చేపట్టే 60 లక్షల పనులను వెంటనే మంజూరయ్యేలా చూడాలని డుమా పిడికి సూచించారు. ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించి 519 ఎకరాలు మ్యుటేషన్ జరగాల్సి ఉందని మ్యుటేషన్ జరిగితే గాని తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించలేమని డీన్ శ్రీనివాసరావు తెలుపగా సోమవారం లోగా మ్యుటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్లు మంత్రి తెలిపారు. యూనివర్సిటీకి అప్రోచ్ రోడ్ కోసం ప్రతిపాదనలు పంపించగా ఈ ఎస్.పి వద్ద పెండింగ్ ఉందని కలెక్టర్ తెలిపారు. మంత్రి పంచాయతీ రాజ్ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడి త్వరగా మంజూరు చేయాలని కోరారు. త్వరలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని, యూనివర్సిటీ పనులకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని మంత్రి అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, పైప్‌లైనింగ్ తదితర పనులు వేగంగా జరగాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం గాని, జన నష్టం గాని, ఇరిగేషన్ బ్యాంకుల గండ్లు గాని జరిగాయా అని సంబంధిత అధికారులను మంత్రి అడిగారు. సాధారణ వర్షాపాతం కంటే 36 శాతం అధికంగా నమోదైందని, అయితే జిల్లాలో ఎక్కడా ఎలాంటి నష్టం వాటిల్లలేదని కలెక్టర్ తెలిపారు. వర్షాలకు చెరువులన్నీ నిండి ఉంటాయి కాబట్టి గండ్లు పడే అవకాశం ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావశంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, డిఆర్ఒ గణపతిరావు, సిపిఒ బాలాజీ, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈలు గుప్తా, ఉమాశంకర్, డుమా పిడి ఉమా పరమేశ్వరి, విద్యుత్‌శాఖ ఎస్ఈ లక్ష్మణరావు, వ్యవసాయాధికారి తారక రామారావు, ఆర్అండ్‌బి ఈఈ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం, జూలై 28 ప్రభాతవార్త

ఐఎఎస్‌ల సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్థానిక బేతనాపల్లి వద్ద రిజర్వ్ ఫారెస్టు స్థలంలో మొక్కలు నాటారు. అటవీశాఖ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. వేప, ఎర్రచందనం, పేకస్, టెర్నినాలియా తదితర రకాలకు చెందిన సుమారు వెయ్యి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బేతనాపల్లి గ్రామస్తులు, తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అటవీభూమిలో ఇళ్ల పట్టాలు ఇవ్వడం సాధ్యం కాదని, ఇతర ప్రత్యామ్నాయ స్థలాలను చూశామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నగరవనం పథకంలో భాగంగా చేపట్టిన ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా అటవీశాఖాధికారి ఎస్.వెంకటేష్, డుమా పిడి జి.ఉమాపరమేశ్వరి, తహశీల్దార్ ఆదిలక్ష్మి, ఎఫ్ఆర్ఒలు బి.అప్పలరాజు, ఆర్.రాజబాబు, వివిఎస్ఎన్.రాజు, పి.వి సింధు, ఉపాధిహామీ ఎపిఒ వెంకటరమణ, ఎఫ్ఎస్ఒలు బి.టి అధికారులు ఉపాధి హామీ సిబ్బంది వేతనదారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం



## ఎంఎల్ఏ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

## సతివాడలో అట్టహాసంగా 'గడప గడపకు...'

నెల్లిమర్ల, జూలై 28 ప్రభాతవార్త

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సతివాడ గ్రామంలో సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ ఆద్వర్యంలో శు క్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు ఎంఎల్సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) తదితరులు గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఇంతవరకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను, ఆర్థిక సదుపాయాలను వెల్లడించారు. అలాగే సంక్షేమ పథకాల అమలులో సిఎం జగన్మోహనరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోని మిగిలిన రాష్ట్రాల కంటే ముందుంచారని వివరించారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్‌ను సిఎం గా గెలిచేందుకు ప్రతి ఒక్కరు ఆశీస్సులు అందించాలని కోరారు. నాడు-నేడు ద్వారా పాఠశాల భవనాలు ఆధునీకరించడం జరిగిందని వివరించారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ఇంటి వద్దనే అందించే ఏర్పాట్లు చేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డిదేనని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ సురేష్‌బాబుతో పాటు ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, గ్రామ సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, వైసిపి నాయకులు జమ్ము సత్తిబాబు, పప్పల భాస్కరరావు, పంచాది శ్రీరాములనాయుడు, మత్స శ్రీనివాస గోవిందనాయుడు, అంబళ్ల కిరణ్‌కుమార్, లెంక గోవిందరావు, కంది శ్రీనివాసరావు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# జగనన్నసురక్షతో మేలైన సేవలు



గరవిడి, జూలై 28 ప్రభాతవార్త

జగనన్న సురక్ష ప్రజలందరికీ శ్రీరామరక్ష అని జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సేవలు అందివ్వడమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. కొండపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్ ్గన్న వాకాడ, మీసాలలు పలువురు ధృవపత్రాఉల అందించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యలు పరిష్కరించి, నిరుపేదల ఆకలి తీర్చే జగన్నన్న ఆదరించి ఆశీర్వదించాలని మీసాల వాకాడ కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, కొండపాలెం పంచాయతీ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, కొండపాలెం -4ప్రాదేశిక సభ్యురాలు బొంపల్లి పద్మావతి, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, రెస్కో మాజీ డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ, డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతరావు, బొంపల్లి వెంకటరావు, నాగేశ్వరరావు, కానూరి వెంకటరమణ, సాగి బాస్కరరావు, వాల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జరజాపుపేట చినఖానా మదుం వద్ద స్లాబ్ కల్వర్టు నిర్మించాలి




## నగర పంచాయితీ వైస్‌చైర్మన్ రామారావు

నెల్లిమర్ల, జూలై 28 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట ముఖ ద్వారం వద్ద నెల్లిమర్ల - మొయిద మెయిన్ రోడ్డులో గ్రామ మురుగు నీరు కొంచాడ వాని చెరువులో కలిసే చిన్న ఖానా మదుంను తొలగించి స్లాబ్ కల్వర్టు నిర్మించాలని నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఈ మదుం నిర్మించి సుమారు 40 సంవత్సరాలు కావడం, పూడికతో నిండిపోయి వర్షం పడిన రోజు గ్రామంలోని వివిధ కాల్వల నుంచి వచ్చే నీరు మధుం కింద నుంచి వెళ్లకుండా రోడ్డుపైకి ప్రవహించి ప్రయాణీకులకు, గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆయన వివరించారు. రామారావు అభ్యర్ధన మేరకు ఆర్ అండ్ బి జెఇ నందకుమార్ ఆ మదుం ను పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మదుం కింద పూడిక ను తొలగించడానికి ప్రత్యామ్నాయంగా మదుం ను, ఖానాను తొలగించి స్లాబ్ కల్వర్టు నిర్మించాలని రామారావు సూచించారు. ఈ సందర్భ ంగా ఆర్అండ్ బి అధికారులు మాట్లాడుతూ ఇందుకు సంబంధించి ఇప్పటికే 25 లక్షల రూపాయిలతో ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అన్నారు. నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావుతో పాటు వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము వెంకటరమణ, పాండ్రంకి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో శాంతికోరుతూ ర్యాలీ





బొబ్బిలి, జూలై28ప్రభాతవార్త

మణిపూర్‌లో శాంతిని కోరుతూ స్థానిక అంబేద్కర్ పోరాటసమితి అద్యక్షుడు సోరు సాంబయ్య తదితరులు చేసారు. శుక్రవారం స్థానిక అంబేద్కర సర్కిల్‌నుంచి ర్యాలీనిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమాయ ప్రజలకు జరిగిన అన్యాయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాద్యత వహించాలని అన్నారు. ఇంత హింస జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వానికి ఇసుమంత బాద అని పించలేదని దీనిపై దేశ ప్రజలు పెద్దఎత్తున ఉద్యం చేయాలని ఆయన కోరాం భారత దేశంలో స్త్రీ స్థానాన్ని ఉన్నతింగా చూస్తారు. ఆస్థాన్ని చెరిపిన వ్యక్తులను ఉరిశిక్ష తీయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు బొబ్బిలి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# అభివృద్ధికి అడ్డు తగులుతున్న టీడీపీ

## వైసీపీ జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ విమర్శ



విజయనగరం కార్పొరేషన్, జూలై 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తుందని వైఎస్సార్‌సిపి జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ అన్నారు. అయితే ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ లేనిపోని విమర్శలు చేస్తూ అభివృద్ధికి అడ్డుతగులుతుందని ఆరోపించారు. నగరంలోని 30 డివిజన్‌లో గౌతమినగర్, అలకానందకాలనీల్లో రహదారుల నిర్మాణానికి నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపన చేశారు. ఈ సందర ్బంగా డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయం సుద్ద దండగ అని ఎగతాలి చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తుతం రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతుభరోసా కేంద్రాలు, సబ్సిడీ రుణాలు వంటి అనేక పథకాలను అమలు చేస్తూ రైతుల పాలిట దిక్సూచిగా జగన్మోహన్‌రెడ్డి పరిణమించారని ఆయన కొనియాడారు. 39వ వార్డు కార్పొరేటర్ వింత ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ డివిజన్‌లో 20.40 లక్షల రూపాయలతో రహదారులు, కాలువ నిర్మాణాలను శంకుస్థాపన మాసోత్స వాల్లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గౌతమినగర్, అలకానందకాలనీ వంటి శివారు కాలనీల్లో గత మూడేళ్లగా జరగని అభివృద్ధి ప్రస్తుతం జరుగుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చులయ, పిన్నింటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కిట్లు పంపిణీ



వేపాడ, జూలై 28 ప్రభాతవార్త

రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచనలు, సలహాలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కోరారు. వేపాడ మండలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 15 మంది ఎస్సీ లబ్దిదారులకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక్కొక్కరికి పది వేలు విలువ చేసే ప్రకృతి వ్యవసాయం కిట్లను ఎస్.సి కార్పొరేషన్, ప్రకృతి వ్యవసాయశాఖల సమన్వయంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ అన్నది కూడా ప్రభుత్వంలో ఒక భాగమేనన్నారు. వీరి సేవలను రైతులు వినియోగించుకుని రసాయన రహిత వ్యవసాయం ద్వారా ఆరోగ్యవంతమైన పంటలు పండించి ప్రభుత్వ మద్దతు ధరను పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లె సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు అడపా ఈశ్వరరావు, దాయిరి ముత్యాలమ్మ, ఎంపిడిఒ పట్నాయక్, మండల తహశీల్దార్ ప్రసన్నకుమార్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మినారాయణ, హౌసింగ్, ఎస్.సి కార్పొరేషన్, ప్రకృతి వ్యవసాయం అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వం వైసిపి, ప్రభుత్వం



దత్తిరాజేరు, జూలై 28 ప్రభాతవార్త

ఏదైతే పాదయాత్రలో హామీలు ఇచ్చారో అంతకన్నా, ఎక్కువ హామీలను నెరవేర్చిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్స య్య అన్నారు. చింతలవలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందజేసిన పథకాలపై వివరించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాలు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మా గ్రామానికి ఇంటింటికి కొళాయి, వద్యుత్ సమస్య ఎక్కువ ఉందని మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు అడిగారు వెంటనే అధికారులతో మాట్లాడి రెండు మూడు నెలల్లో సమస్యకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని గ్రామాల కన్నా మా గ్రామాన్ని ఎక్కువ అభివృద్ధి చేశారని ప్రజల ఆనందం వ్యక్తం చేశారు. ఆ మాగ్రామానక వందమంది నిరుపేదలకు ఇల్లు పట్టాలు మంజూరు చేశారని ప్రతి పేదవాడిని ఆదుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని కోరారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే చేయని విధగా నియోజకవర్గం శాసనసభ్యులుగా అభివృద్ధి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతురాజేశ్వరి, వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, రమేష్‌నాయుడు, మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు, కంది పద్మావతి, ఎంపిటిసి పాలూరు హైమావతి, జిసిఎస్ కన్వీనర్ ఫణింద్ర, పిఎసిఎస్ అధ్యక్షుడు, సుమల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు గణపతి, గోపి పాల్గొన్నారు.

# బురదనీరే దిక్కు!

## మంచినీటి కోసం నగరప్రజల నరకయాతనలు...నిద్రమత్తులో ఇంజనీరింగ్ అధికారులు




విజయనగరం కార్పొరేషన్, జూలై 28 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నగరంలో మంచినీటి కొళాయిల ద్వారా బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగుతుంది. గత నాలుగైదు నెలల నుంచి బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరగడంతో నగరప్రజలు మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ముషిడిపల్లి వాటర్‌వర్ ్క్స పరిధిలోని కంటోన్మెంట్ వాటర్‌ట్యాంకు ఏరియా పరిసర ప్రాంతాల్లో సుమారు రెండు లక్షల మంది ప్రజలు గత కొన్నేళ్ళనుంచి సురక్షత మంచినీటి కోసం నానా తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా పైపులైను లీకులు వల్ల మంచినీరు కలుషితమై సరఫరా జరుగుతోంది. దీనిని అరికట్టాల్సిన నగరపాలక సంస్థ వాటర్‌వర్క్స అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నగరంలోని మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి కోసం ప్రజలు నరకయాతన పడుతున్నారని ఈ ఏడాది ఏప్రిల్ 29వతేదీన జరిగిన నగరపాలక సంస్థ పాలకవర్గ సాధారణ సమావేశంలో తెలుగుదేశంపార్టీకి చెందిన వార్డు సభ్యురాలు కర్రోతు రాధామణి అధికారుల తీరుపై నిలదీస్తే పాలకపక్షానికి చెందిన అనేక మంది సభ్యులు ఆమెపై మండిపడ్డారు. తాగునీటి సరఫరాపై తెలుగుదేశంపార్టీ సభ్యురాలికి మాట్లాడే హక్కు లేదని అప్పట్లో సభ్యులంతా మూకమ్మడిగా ఆమెపై విమర్శల దాడికి దిగారు. అయితే గత కొన్ని నెలలుగా రంగుమారిన నీరు, బురద నీరు సరఫరా జరుగుతున్నా అధికారపక్షానికి చెందిన ఒక్క సభ్యుడు కూడా నోరుమెదపకపోవడం విమర్శలకు దారితీస్తోంది. నగరంలో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని ఓ సభ్యుడు సవాల్ విసరగా, టీడీపీ పాలనలో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉండేదని, బీసీ కాలనీలో ప్రస్తుతం ప్రజలు హాయిగా మంచినీటిని పొందుతున్నారని, బీసీ కాలనీకి టీడీపీ నాయకులు వస్తే ప్రజలు తరిమి కొడతారని మరో కార్పొరేటర్ సవాల్ చేశారు. తాగునీటి విషయమై తెలుగుదేశంపార్టీ సభ్యురాలు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఇంకోక కార్పొరేటర్ "స్వామి" భక్తి చాటుకున్నారు. ఆ సమావేశం జరిగిన నాటి నుంచి నేటివరకు నగరంలో రంగుమారిన నీరు, బురదనీరు సరఫరా జరుగుతున్నా అధికార పక్షం సభ్యులు కన్నెత్తి చూడకపోవడం విచిత్రంగా ఉందని నగర ప్రజలు వాపోతున్నారు. వాటర్‌వర్క్స నిర్వహణ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఒకవైపు పాలకవర్గ సభ్యులు మరోవైపు అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నా సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయకపోవడం విచారకరమన్నారు. వారు వాపోతున్నారు. ముఖ్యంగా కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, నగరపాలక సంస్థ ఈఈ కె.శ్రీనివాసరావు, వాటర్ వర్క్స డీఈ సబ్బవరపు అప్పారావు, వాటర్‌వర్క్స ఏఈ రామానాయుడు కనీసం పట్టించుకోవడం లేదని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రోజూ సమీక్షలు, సమావేశాలకే పరిమితమవుతున్న కమీషనర్ శ్రీరాములునాయుడు నగరంలో ప్రజలు పడుతున్న తాగునీటి ఇబ్బందులపై దష్టి సారించకపోవడం దారుణమని వారంటున్నారు. ముఖ్యంగా ఈఈ శ్రీనివాసరావు కూడా మంచినీటి సరఫరాపై పట్టించుకోకపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# ఏపిఎన్‌జిఓ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు తరలి రావాలి

## సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీ



నెల్లిమర్ల, జూలై 28 ప్రభాతవార్త

ఆగసు ్ట 21,22 తేదీల్లో విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో జరుగునున్న ఎపిఎన్‌జిఓ రాష్ట్ర కౌన్సి ల్ సమావేశాలకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జె.మురళీ సూచించారు. నెల్లిమర్ల లో శుక్రవారం జరిగిన సంఘం నెల్లిమర్ల తాలూకా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కానున్నారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సంఘం తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎ.గణేష్, కార్యదర్శి వై.రమణ, జిల్లా కోశాధికారి ఎస్వి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు వై.ఆనంద్‌కుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీ జివిఎన్ఎస్ఎన్ మూర్తి, కోశాధికారి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తవ్వకాలపై పట్టించుకోని అధికారులు




వేపాడ, జూలై 28 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల పరిధిలో గ్రావెల్‌ను రియల్ ఎస్టేట్ దారులు ఆక్రమంగా తరలించుపోతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని మండల వ్యవసాయ సలహ కమిటీ చైర్మన్ ఈర్లీ సన్యాసినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వేపాడ మండల పరషత్ కార్యాలయంలో ఎంపిపి దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర ంగా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లె సన్యాసినాయుడు మాట్లాడుతూ కనీస సమాచారం లేకుండా వ్యవహరిస్తున్నారని, నల్లబిల్లి పంచాయతీలో కోటి రూపాయల గ్రావెల్‌ను రియల్ ఎస్టేట్ దారులు తస్కరిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే సర్పంచ్ నిరుజోగి వెంకటరావు మాట్లాడుతూ సింగరాయి గ్రామం నుంచి ఎల్.కోట మండల చందులూరు గ్రామానికి ఉపాధి పథకంలో తారు రోడ్డు వేసేందుకు మంజూరైన నిధులు ఉన్నట్టా లేక మురిగిపోయాయా అని సిఐటియు అధికారులను ప్రశ్నించగా ఆ నిధులు సిద్దంగా ఉన్నాయని వర్షకాలం అనతరం పనులు ప్రారంభిస్తామని, అలాగే అతవ తారురోడ్డుకు కూడా రూ.80 లక్షలు మంజూరయ్యాయన్నారు. అలాగే ఎంపిడిఓ పట్నాయక్ సమావేశ ప్రారంభంలో మాట్లాడుతూ గత సమావేశంలో ప్రజాప్రతినిధులు వెలుగులోకి తీసుకొచ్చిన ప్రతి పనికి మోక్షం కలిగిందన్నారు. అలాగే ముకుందపురం సర్పంచ్ నాగిరెడ్డి కనకరాజు గ్రామంలోవిద్యుత్ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి ఎస్టేమేషన్ వేసి జిల్లా అధికారులకు పంపించడం జరిగిందని ఎలక్ట్రికల్ ఏఈ చప్ప సూరిబాబు తెలిపారు.అలాగే మండలంలో పలు సమస్యల పరిష్కారానికి రూ.57లక్షలు చేయడం జరిగిందన్నారు. అలాగే బానాది, కుమ్మపల్లి, ఓబలయ్యపాలెం, ఆరిగిపాలెం, వేపాడ, సరప ంచ్‌లు ఎంపిటిసి సభ్యులు క్రరి యశోధ, నౌడు అరుణ, దుల్ల లక్ష్మి, దివచారి లక్ష్మి, టీవి రమణ, గాడి గంగమ్మ, తదితరులు సమావేశంలో పలు సమస్యలను లెవనెత్తగా సంబంధిత అధికారులు సావదానంగా సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, హౌసింగ్ డీఈ శ్రీనివాసన్, ఎంపిడిఓ పట్నాయక్, తహశీలాదర్ ప్రసన్నకుమార్, ఏఎసీబీ యశ్వంతకుమార్, ఉపాధిహామీ ఏపితో ఆదిలక్ష్మి, ఎంఇఓ బాల బాస్కర్‌లతో ఆయా శాఖాదికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంప**



శృంగవరపుకోట, జూలై 28 ప్రభాతవార్త

గుంటూరు జిల్లా వెంకటపాలెంలో జరిగిన ఇళ్ల నిర్మాణాల పత్రాల పంపణీ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఖండించారు. శుక్రవారం ఎస్.కోటలోని టీడీపీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి మంత్రి జోగి రమేష్ లాంటి వ్యక్తులకు సీఎం జగన్ మంత్రి పదవులు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. బహిరంగ సభలో మంత్రి రమేష్ చంద్రబాబు, లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ సీఎం జగన్ వారిని నివారించకపోవడం సరికాదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ పౌండేషర్ ఆధ్వర్యంలో జీడి మొక్కలు పంపిణీ

మక్కువ, జూలై 28 ప్రభాతవార్త



ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా వెంకటభైపరిపురం గ్రామంలో ఎమ్మెస్సార్ పౌండేషన్ అధ్యక్షుడు మరడ శ్రీనివాసరావు ఆద్వర్యంలో సర్పంచ్ మరడ వెంకటరత్నం చేతులు మీదుగా సుమారు 24 యానాదులు కుటుంబాలకు 300 జీడి మామిడి మొక్కలు ఇచ్చి వారి పోడు వ్యవసాయంనకు సహకరాలు అందించారు. ప్రకృతిని పరీక్షించేందుకు తనవంతుగా గ్రామంలో ఎవరైనా మొక్కలు పెంచడానికి ఆసక్తి చూపించినట్లయితే ఆదాయం, ఆరోగ్యంను ఇచ్చే పండ్ల మొక్కలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని ఎమ్మెస్సార్ పౌండేషన్ అధ్యఓఉడు మరడ శ్రీనివాసరావు తెలియపరిచారు.

## షరిడీసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, జూలై 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీ అనగాదేవి సహిత జై గురుదత్త హోమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రబాతసేవ, కాకడ హారతి, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా షిరిడీ సాయిబాబాకు విశేష అర్చనలు అబిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వమించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త ఎస్.వి.ఎల్.ఎన్ శర్మయాజి సంపూర్ణ సహయ సహకారాలతో ఆలయ అర్చకులు నల్లకాంతం, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీఅనగా దేవి సహిత జై గురుదత్త హోమాలను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా హోమాలు చేయించుకోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనుసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని అర్చకులు తెలిపారు.ఈ హోమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రాలను కమిటీ సభ్యులు అందజేశారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## బావిలో పడి వ్యక్తి మృతి

కొత్తవలస, జూలై 28 ప్రభాతవార్త



మండలంలోని కంటకా పల్లి గ్రామానికి చెందిన ఉల్లి నాగరాజు బావిలో పడి మృతి చెందినట్లు మృతుని భార్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 26 బుధవారం ఉల్లిలక్ష్మి భర్త ఉల్లి నాగరాజు కంటకాపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి సాయంత్రం మూడు గంటల సమయంలో కిరణా సామాన్లు కొనుగోలు నిమిత్తం ఇంటి నుంచి కొత్తూరు గొప్పనకు వెళ్ళి తిరిగి రాకపోవడం వల్ల అతని కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వెతడం జరిగింది. గురువారం కంటకాపల్లి గ్రామానికి పక్కనే గల చెరువు దగ్గర అతను చెప్పుడు గొడుగు ఉండటం వల్ల గ్రామస్తులు చెరువులో దిగి వెతకగా ఎటువంటి ఆచూకీ దొరకలేదు. ఫిర్యాది తండ్రి ఉదయం చెరువు దగ్గరకు వెళ్ళి చూసేసరికి నీటిలో ఉల్లి నాగరాజు శవం తేలుతూ ఉందని, అంతటి ఫిర్యాదు ఆయన ఉల్లి లక్ష్మి కొత్తవలస పోలీస్‌స్టేషన్ రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఫిర్యాదు తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ హేమంత్‌కుమార్ తెలిపారు.

## మెళియాపుట్టి తహశీల్దార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష

మెళియాపుట్టి, జూలై 28 ప్రభాతవార్త



మెళయాపుట్టి తహశీల్దార్ పి.సరోజిని ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. మన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం ప్రజలు గుర్తించి రాబోయే ఎన్నికల్లో అఖండమైన మెజార్టీతో జగన్మోహన్‌రెడ్డ నాయకత్వాన్ని గెలిపించాలని కోరారు. ప్రభుత్వం పూర్తి ఉచితంగా 11 రకాల సేవలను ప్రజల అవసరార్థం వినియోగించుకునే వెసులుబాటు కల్పించిందని ఈ అవకాశం వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం చాపర గ్రామంలో ఎంపీడీఓ చంద్రకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. మండలంలోని పెద్ద పంచాయతీలైన మెళియాపుట్టి, చాపర గ్రామాల్లో ఈ రోజు వందల సంఖ్యలో అర్హులకు ధృవపత్రాలు పంపిణీ చేశారు. మెళియాపుట్టి మండలంలో వేల సంఖ్యలో ధృవపత్రాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఇటువంటి కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహించలేదని పేదల బాధలను గుర్తించి మన ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం పాలనకు ఇప్పటి ప్రభుత్వం పాలనకు వ్యత్యాసం ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జాతికి అంకితం చేసిన ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు



పాతపట్నం, జూలై 28 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ శుక్రవారం ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు 1,25,000లు కేంద్రాలను జాతికి అంకితం చేసినట్లు బిజెపి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి దుక్క శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. అలానే కిసాన్ సన్మానిధి కింద 14వ విడతలో భాగంగా 2వేలు రూపాయలు రైతులకు వారి వారి అకౌంట్‌లో జమ చేయడం జరిగిందని అన్నారు. రైతులు వ్యవసాయానికి సంబంధించి అన్ని పనిముట్లు మరియు ఇతర సేవలను పొందడానికి వేర్వేరు దుఖాణాలకు వెళ్లాలని, రైతులు ఎదుర్కొంటున్న అటువంటి సమస్యలు పరిష్కారాలను అందించడానికి పిఎంకెఎస్‌కె కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. ఈ పిఎంకెఎస్‌కె ద్వారానాణ్యమైన ఎరువులు, విత్తనాలు మరియు పురుగుమందులు వంటివి, వ్యవసాయ పనిముట్లు సరసమైన ధరలకు ఒకే పైకప్పు కింద అందించడం, భూసార విత్తన ఎరువులు పరీక్ష సౌకర్యాలు అందించడం లేదా రైతులను అలాంటి సౌకర్య కేంద్రాలకు అనుసంధానం చేయడం, ఈ కేంద్రాల ద్వారా చిన్న మరియు పెద్ద వ్యవసాయ ఉపకరణాలను లభ్యత నిర్ధారించడం, రైతులకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పథకాలలో సబంధించిన సమాచారాన్ని అందించడం అనేవి కొన్ని ప్రధాన లక్ష్యాలని తెలిపారు. దీనికి సంబంధించి పాతపట్నంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఉపన్యాసాన్ని ముఖ్యమైన రైతులతో పాటు బిజెపి కార్యకర్తలు వీక్షించారు.

## విద్యావ్యవస్థలో అనేక మార్పులు : ధర్మాన

జలుమూరు, జూలై 28 ప్రభాతవార్త



మండలంలోని అల్లాడ, సైరిగాం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ విద్యవ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. మన బడులు నిర్మించి ఎన్నో ఏళ్లు గడిచాయి. ప్రస్తుతం అవి శిధిలావస్థలో ఉన్నాయి. కొన్ని సంబంధిత భవనాలను నాడునేడుతో పూర్తిగా ఆధునిక హంగులు చేర్చి కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దాము. ప్రభుత్వ బడుల్లో ముందెన్నడూ లేని మార్పును తీసుకొచ్చామన్నారు. 98శాతానికి పైగా హామీలను అమలు చేసి దేశంలోనే ఆదర్శ పాలనకు నిదర్శనం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా ఎటువంటి బేధం లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు.



అల్లాడ, సైరిగాం సచివాలయ పరిధిలో ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు, ఎమ్మార్వో బి.సత్యం అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. అల్లాడలో మొజ్జాడ శ్యామలరావు, భాస్కరరావు, సైరిగాంలో పొన్నాన ముసలినాయుడు, సర్పంచ్ ప్రతినిధి ధర్మాన రమణమూర్తి ఆధ్వర్యంలో జరిపారు. సవిరిగాం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పి.ముసలినాయుడు మాట్లాడుతూ సభాముఖంగా అల్లాడలో ఎవరికైనా పెన్షన్ రాకుండా ఉన్నారా అని అడుగగా ఎవరు కూడా వాటికి బదులు చెప్పలేదు. అంటే వంద అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్ ఇచ్చిన ఘనత రాష్ట్రంలో అల్లాడ ఒకటని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వానగోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల వైసీపీ నాయకులు కనుసు సీతారాం, మండల సలహాదారు విఠల్, పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దామ మన్మధరావు, ఎంపీటీసీ ప్రతినిధి విజయభారతి, సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు, ఎంపీటీసీ కరుకోల హరిప్రసాదరావు అధికారులు డిటీ శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎఓ సురేష్, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, ఎఇ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఎఇ ప్రసాదరావు, ఎంఇఓ బమ్మిడి మాధవరావు, సచివాలయ సిబ్బంది, నాయకులు బగ్గు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం



పాతపట్నం, జూలై 28 ప్రభాతవార్త

పాతపట్నం పంచాయతీ రెండవ సచివాలయంకు చెందిన గణేష్‌నగర్, ప్రశాంత్‌నగర్, దుర్గమ్మ గుడి వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెసిసి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం, సర్పంచ్‌లు సవిరిగాన శ్రీనివాసరావు, డకర చిన్నారావు, నల్లి రాజారావు, పణుకు మోహనరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చీకటి పద్మరాజు, మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, సచివాలయ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ గిరిజన నాయకుడు మృతి

కురుపాం, జూలై 28 ప్రభాతవార్త



వైసీపీ సీనియర్ నాయకుడు గిరిజన ప్రాంతంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన జి.శిడ ఎంపిటిసి మినక అయోధ్య శుక్రవారం మృతి చెందారు. 30 ఏళ్ళ రాజకీయ అనుభవంతో రెండు సార్లు సర్పంచ్, మూడుసార్లు ఎంపిటిసిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఎంపిటిసి ఉంటున్న అయోధ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన స్వగ్రామంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి పలువురు మండల నాయకులు సంతాపం తెలిపారు.

## డీసీసీబీ బ్రాంచ్‌ల ద్వారా ఈస్టాంప్ విక్రయాలు

**చైర్మన్ చినరామునాయుడు వెల్లడి**



విజయనగరం కార్పొరేషన్, జూలై 28 ప్రభాతవార్త

జిల్లాలోని సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచ్‌ల్లో ఈస్టాంప్ విక్రయాలు చేపడతామని బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. ఈ స్టాంప్ విక్రయాలకు సంబంధించి స్టార్ హోల్డింగ్ కంపెనీతో పరసర్పర అవగాహన ఒప్పందం (ఎంఒయు) జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ చిన అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సహకార బ్యాంకుల్లో ఈస్టాంప్ విక్రయాలను చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ స్టాంప్‌ల విక్రయాలు పారదర్శకంగా జరుగుతాయని, దళారీ వ్యవస్థ ఉండదని,ఎటువంటి అవకతవకలు ఉండవని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఈ సదుపాయం చక్కగా ఉపయోగపడుతుందని, అత్యంత పారదర్శకంగా చేపట్టనున్న ఈస్టాంప్‌ల కొనుగోలును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు సీఈఓ కెంబూరు జనార్ధన మాట్లాడుతూ సహకార బ్యాంకు బ్రాంచ్‌ల్లో వచ్చే నెల 15వ తేదీ నుంచి ఈ స్టాంపుల విక్రయాలను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ జీఎం వెంకటరత్నం, డీజీఎం బాలాజీ, స్టార్ హోల్డింగ్ కంపెనీ ప్రతినిధి సాంబశివ రెడ్డి, ఏరియా మేనేజర్ అమిత్, డీసీసీబీ జీఎం కంది చంద్రరావు, అప్కాబ్ జీఎం, డీసీసీబీ ఓఎస్‌డి జి.ఎస్.ఎన్.రాజు, డీసీసీబీ డీజీఎంలు కె.వి.వి.ఆర్.ఎన్.సత్యనారాయణ (వాసు), చిప్పాడ ఉమామహేశ్వరరావు, ఏజీఎంలు పి.వి.రమణ, లక్ష్మణరావు, పి.వి.ఎస్.రామారావు, ఫ్యాక్స్ డెవలప్‌మెంట్ ఏజీఎం బి.ఎస్.ఎస్.ప్రసాద్, రీసోర్స్‌పర్సన్ కొట్టక్కి రామానంద పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫూల్ బాగ్‌రోడ్డు రిపేర్లు చేయడం జరిగిందా ...



బొబ్బిలి:జూలై28ప్రభాతవార్త

ఫూల్ బాగ్‌రోడ్డు పై స్ధానిక ఎమ్మెల్యే అబద్దాలు చెప్పుచున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పార్టీఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు అన్నారు.శుక్రవారం స్ధానిక పార్టీట కార్యాలయంలో పార్టీనాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈసమావేశంలో నిత్యం వేలసంఖ్యలో వాహనాలు , మనుషులు ప్రయాణం చేస్తున్న బొబ్బిలి బైపాస్ రోడ్డు దుస్ధితిపై ఇటీవల తెలుగుదేశంపార్టీ ర్యాలీ చేసిన దృశ్యాన్ని వైఎస్ఆర్ పార్టీనాయకులు అపహస్యం చేసారని, అయన వెంటేని రోడ్డుపనులపై చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే విలేకర్లసమావేశం తెలియజేసారు. ఇంత జనరల్‌పండ్ తో చేస్తామని ప్రతి పాధనలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. మీరు బలిజిపేట- బొబ్బిలి రోడ్డుకూడా నాణ్యత లోపంతో ఉందని ఆరోపించారు. కొత్తరోడ్లు మంజూరి చేయలేరు. పాతరోడ్లు బాగుచేయలేనివారు ప్రతిపక్షాలు అడిగితే ఎదరుదాడికి దిగుతారని అన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు రైతురామమూర్తినాయుడు, గెంబలిశ్రీనివసారావు, రాంబర్కిశరత్, బొత్సఅబ్బులు సుంకరి సాయిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలానుగుణంగా వ్యాధులను నివారంచవచ్చు



పార్వతీపురం రూరల్, జూలై 28 ప్రభాతవార్త

పరిసరాల్లో దోమల అవాసాల నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా కాలానుగుణ వ్యాధులను నివారించవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన బాలగుడబ గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహించిన డ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటి అవాసాల్లో ఉపయోగంలో లేని కుండీలు, పాడైన వస్తువుల్లో ఉన్న నీటి నిల్వాలు తొలగింపును పరిశీలిచంఆరు. అనంతరం స్ధానికులతో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ఈ విధంగా ఒటి పరిసరాల్లో దోమల అవసాలు ఉన్న నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని ముఖ్యంగా వర్షకాలం కావడం వల్ల పరిసరాల్లో మరింత నీరు చేరి నిల్వ ఉండటం వల్ల అవి దోమలు పుట్టడానికి అవాసాలుగా మారుతాయని తద్వారా మలేరియా, డెంగ్యూ, తదతర సీజనల్ వ్యాధులు ప్రబలతాయన్నారు. గ్రామంలో జ్వర నిర్థారణ పరీక్షలు,మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బంది ఆదేశించారు. అనంతరం స్థానికంగా నిర్వహించిన ప్యామిలీ డాక్టర్ పోగ్రాంను సందర్శించి రికార్డుల్లో ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.శ్రీకాంత్, సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది జగదీష్, రామలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జలుమూరు, జూలై 28 ప్రభాతవార్త



మండలంలోని 22/11 కెవి చల్లవానిపేట సబ్‌స్టేషన్ పరిధిలో నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఏఈ వారణాశి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 29వ తేదీ శనివారం టెక్కలిపాడు, లింగాలవలస, చిన్నదుగాం, పెద్దదూగాం ప్రాంతాలకు 11 కెవి తిలారు పరిధిలో రూరల్ ఫీడర్‌లో మరమ్మతులు, చెట్లు కొమ్మలు తొలగింపులో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఆ పరిధిలోని ప్రజలు ఈ అసౌకర్యానికి మాకు సహకరించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకు మాత్రమే.

## శ్రీకాకుళంలో ఏథర్ ఎనర్జీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

ఎచ్చెర్ల, జూలై 28 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ శ్రీకాకుళంలో తన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏథర్ స్పేస్‌ను ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఏథర్‌కు తొమ్మిదవ అనుభవ కేంద్రం కాగా, దేశంలో 137వది. ఏథర్ స్పేస్ ఏథర్ 450 ఎక్స్‌తో పాటు భారతదేశపు అత్యంత వేగవంతమైన, స్మార్టెస్ట్ స్కూటర్లలో ఒకటైన ఏథర్ 450 ఎక్స్‌ప్రోని రిటెయిల్ చేస్తుంది. ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభోత్సవంతో ఏథర్ తమ పెద్ద ఫార్మాట్ అవుట్‌లెట్‌ల కొత్త, మరింత కాంపాక్ట్ డిజైన్‌ను కూడా విడుదల చేసింది. ఇంటరాక్టివ్ స్పేస్‌లో సంపూర్ణ అనుభవాన్ని అందిస్తూ ఎలక్ట్రిక్ వాహనాల గురించి వినియోగదారులు మరింత తెలుసుకునేందుకు అనువుగా అనుభవాన్ని సేవలను వేగంగా అందించేలా వీటిని తీర్చిదిద్దామని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్‌సింగ్ ఫోకెలా చెప్పారు.

# విదేశీయులకు ఆన్‌లైన్‌లో యోగా నేర్పిస్తూ..



పెళ్లై.. ఇద్దరు పిల్లలు పుడితే మన ఆకృతి మన చేతిలో లేదనుకుంటాం. ఆరోగ్య సమస్యల్ని సహజమేలే అని సరిపెట్టుకుంటాం. కరణం దేవిక ఈ అభిప్రాయాన్ని తప్పని నిరూపించారు. యోగాతో తన ఆరోగ్యాన్ని చక్కదిద్దుకోవడమే కాదు చైనాలో ఎంతోమందికి ఈ విద్యని పంచి, యోగా గురువుగా మారారు. ఆ విశేషాలు తెలుసుకుందాం..

పదేళ్ల క్రితం మా పాప పుట్టినప్పుడు. శాస్త్ర చికిత్స జరిగింది. ఆ తర్వాత నుంచీ భరించలేని వెన్నునొప్పి మాత్రలు వేసుకుంటే తగ్గడం. తిరిగి రావడం. ఇదే తంతు. ఇక నా జీవితం ఇంతే అనుకున్నా నిజానికి నాకు ఇంట్లోనే పరిష్కారం ఉందని తెలియలేదు. మావారు కరణం బాబూరావు యోగాసనాలు నేర్పుతారు. నా సమస్య చెబితే యోగా చేయమని సలహా ఇచ్చారు. నొప్పి తగ్గుతుందన్న ఆశతో నేర్చుకున్నా. క్రమం తప్పకుండా వేసిన ఆసనాలు నడుంనొప్పి నుంచి సాంత్వన ఇచ్చాయి. దాంతో యోగాపై ఆసక్తి పెరిగింది. 2014లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ యోగా కోర్సులు చేశా. ఇవి పూర్తయ్యాక 2016లో చైనా వెళ్లి.. 2019 వరకు అక్కడే యోగా శిక్షకురాలిగా పనిచేశా. చైనాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గంట నుంచి రెండు గంటల పాటు యోగా సాధన చేయిస్తారు. దీనివల్ల వారికి ఒత్తిడి దూరమై పనితీరు మెరుగవుతుందని విశ్వసిస్తారు. అలా ఐటి రంగంలో పనిచేసేవారికి యోగా గురువుగా వెళ్లి నాలుగేళ్లపాటు ఆ దేశంలోనే పనిచేశా. కొవిడ్ సమయంలో అనకాపల్లి తిరిగి వచ్చేశా. అక్కడే యోగాలైఫ్ కేంద్రాన్ని ఏర్పాటుచేశా. స్థానిక యువత, ఉద్యోగులు, మహిళలు ఇలా అన్ని వర్గాల వారికీ యోగాసనాలు నేర్పిస్తున్నా. ఎనిమిది నెలలక్రితం మా రెండో పాప పుట్టింది. గతంలో నడుంనొప్పి వచ్చిందన్నా కదా తిరిగి ఆ సమస్య రాకుండా ఉండేందుకు గర్భిణిగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ యోగాసనాలు సాధన చేసి రికార్డులు సాధించా. నాకు సాధ్యమైన ఆసనాలు మీకూ సాధ్యమవుతాయి. కాకపోతే తగిన సాధన అవసరం. ప్రస్తుత జీవనశైలి కారణంగా మహిళలకు ఎన్నో రకాల గైనిక్ సమస్యలు వేధిస్తున్నాయి. దీనికి యోగానే మంచి పరిష్కారం. ప్రస్తుతం నేను లండన్, అమెరికా, ఇండోనేషియా, థాయలాండ్ దేశాల వారికి ఆన్‌లైన్‌లో యోగా నేర్పిస్తూ, ఆదాయం పొందుతున్నా. ❑



# మధ్యాహ్నం కునుకు తీస్తున్నారా ?



మధ్యాహ్నం భోజనం తర్వాత కాసేపు నడుంవాల్చితే ప్రాణానికి ఎంత హాయో! ఆ కాసేపు విశ్రాంతి తర్వాత మెదడు పనిచేసే వేగం పెరగడమే కాదు. బడలిక తీరి శరీరమూ ఉత్తేజితమవుతుంది. అయితే, ఆ నిద్ర పరిమితికి మించితే ఆరోగ్యానికి చేటు అని ఓ తాజా అధ్యయనం. మధ్యాహ్నం నిద్ర ఎక్కువైతే స్థూలకాయం రావొచ్చు. అంతేకాదు, రక్తపోటు పెరగడం, శరీరంలో చక్కెర శాతం ఎక్కువ కావడం, నడుముచుట్టూ కొవ్వు చేరడం. లాంటి పరిణామాలే తలెత్తుతాయి. మొత్తంగా అసాధారణమైన కొవ్వులు పెరగడంవల్ల గుండె జబ్బులు, పక్షవాతం, మధుమేహం వచ్చే ముప్పు ఎక్కువవుతుంది. స్పెయిన్‌కు చెందిన 3275 మందిపైన ఈ పరిశోధన చేశారు. వీరి సగటు వయసు 40 ఏళ్లు. వీళ్లలో మహిళలు 78 శాతం. మధ్యా హ్నం నిద్రతోపాటు, వారి ఇతర జీవనశైలి అలవాట్లనీ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 30 నిమిషాలకు మించి నిద్రపోయే వారిలో బిఎమ్ఐ పెరుగుదల, జీవక్రియ సమస్యలు (రక్తపోటు, పక్షవాతం, టైప్-2 మధుమేహం) వచ్చే ముప్పు ఆ సమయంలో అస్సలు నిద్రపోని వారికంటే ఎక్కువని తేల్చారు. మధ్యాహ్నం నిద్ర ఎక్కువైతే.. రాత్రిళ్లు ఆలస్యంగా తినడం, లేటుగా నిద్రపోవడం లాంటి పరిస్థితులకు దారితీస్తోందట. 30 నిమిషాల్లోపు కునుకు తీసేవాళ్లలో ఈ సమస్యలేవీ లేవట. ❑

# శారీకి క్రాప్‌టాప్‌తో కొత్త లుక్

చీరకట్టు హుందాతనం మనకు సుపరిచితమే. సంప్రదాయ వేడుకలైతే డిజైనర్ బౌజ్‌లే ఇప్పుడు హంగామ, క్యాజువల్ లుక్‌కి ప్లెయిన్ బ్లౌజ్‌తో మ్యాచింగ్ మార్పులెన్ని చేసినా శారీ డ్రేప్ సెల్యూట్ చేయిస్తుంది. క్యాజువల్‌గానూ, పార్టీవేర్‌గానూ మురిపించే శారీ టాప్స్‌తో ఇప్పుడు స్టైలిష్‌గా వెలిగిపోతోంది.









## చెలి చిట్కా



దుస్తుల మీద టమాటా సాస్ పడితే.. ఆ ప్రాంతంలో గ్లిజరిన్, సబ్బు నీళ్ల చల్లి గంటయ్యాక రుద్ది ఉతికితే మరకలు మాయం. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల నాలుక, చిగుళ్లు, గొంతు, దవడ లోపల, పెదవుల లోపల ఎరుపు, పసుపు, బూడిద రంగులో ఉండే చిన్న గుండ్రని పుండ్లు లేదా పొక్కుల్ని వకాత్ అల్సర్స్, నోటి పుండ్లు, నోటి పూత, స్టమటైటిస్ అని అంటారు. ఇవి 1మి.మి. నుండి కొన్ని సెం.మీ. వరకు పెరుగుతాయి. ఇవి ఒకటి లేదా ఎక్కువగా రావచ్చు దీనివల్ల నోటిలోని మ్యూకస్ పొర (ఓరల్ ఎపిథిలియమ్) డామేజ్ అవుతుంది. ఇది దాదాపు 9% పిల్లల్లో కన్పించే సాధారణ సమస్య. ఇవి 6 నెలల పసిపిల్లల నుంచి 5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. 10-19 సంవత్సరాల వారిలో వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. ఇవి ఎలాంటి హాని కలిగించకపోయినా నోటికి కారం, పులుపు తగిలినా చాలా ఇబ్బందిగా ఉండి తినలేరు. 1-2 వారాలకి తగ్గిపోతుంది. ఇది అంటువ్యాధి కాదు.

**కారణాలు :** చాలా వరకు ఎలాంటి కారణం కన్పించదు. ఇవి ఇన్‌ఫ్లమేషన్, ఇంటేషన్, రేడియేషన్, ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తాయి. నోటి అపరిశుభ్రత, మలబద్ధకం, హార్మోన్‌లలో మార్పులు ఎసిడిటీ, విటమిన్ బి,సి, ఐరన్, ఫోలిక్ ఆసిడ్ లోపం, జలుబు, వల్ల, పోషకాహార లోపం, రక్తహీనత వల్ల వస్తుంది. క్షయ, ఎయిడ్స్ ఆస్థ్మా, మలేరియా వంటి దీర్ఘకాలిక వ్యాధుల వల్ల, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఎక్కువగా కన్పిస్తుంది. తినేటప్పుడు, మాట్లాడేటప్పుడు అనుకోకుండా నోటిలోపలి చర్మంను దంతాలతో కొరుక్కోవడం వల్ల, పెదవులు, నోటి చుట్టూ పగలడం వల్ల, పిల్లలు ఆడుకునేటప్పుడు ఆటవస్తువుల్ని నోట్లో పెట్టుకోవడం, మురికి చేతుల్ని నోట్లో పెట్టుకోవడం, కొరకడం వల్ల కూడా నోటి పుండ్లు వస్తాయి. పోతపాలు త్రాగే పిల్లల్లో సరిగా శుభ్రపర్చని బాటిల్ వల్ల కూడా నోటి పొక్కులు వస్తాయి. దంతాలు వచ్చేటప్పుడు, వంకర, పదునుగా ఉండే దంతాలు గ్రుచ్చుకోవడం వల్ల గాట్లు పండి పుండ్లు వస్తాయి. దంతాల్ని ఎక్కువగా రుద్దడం, టూత్ బ్రష్ తగిలి చిగుళ్లకి గాయం కావడం టూత్ పేస్ట్, మౌత్ వాష్‌లోని రసాయనాల వల్ల, ఎలర్జీ, నోటి బాక్టీరియా వల్ల పొక్కులు వస్తాయి. అరుదుగా నోటి కేన్సర్ వల్ల వస్తుంది. కారంగా ఉండే ఆహార పదార్థాల్ని తినడం, మసాలాలు, వేడి సూప్‌లు తీసుకోవడం, సరిపడని పదార్థాలు తినడం వల్ల కూడా పొక్కులు వస్తాయి. జన్యుపరమైన లోపాల వల్ల కూడా నోటి పూత వస్తుంది. చాక్లెట్, వేరు శనగ గింజలు, నట్స్, గ్రుడ్లు, చిక్కుళ్లు, స్ట్రాబెర్రీ, సిట్రస్ పండ్లు, జెల్స్, బాదం, జున్ను వంటి ఆహార పదార్థాల ఎలర్జీ వల్ల కూడ నోటి పూత వస్తుంది. సీలియాక్ డీసీజ్, క్రోన్స్ డిసీజ్, మాల్ అబ్జర్షన్ సిండ్రోమ్, అజీర్తి వంటి జీర్ణాశయ, ప్రేగు వ్యాధులు, ఎసిడిటీ వల్ల కూడా నోటి సమస్యలు వస్తాయి. పెయిన్ కిల్లర్స్, బీటా బ్లాకర్స్, ఆంటి బయాటిక్స్ వంటి వందులు దుష్ప్రభావం వల్ల కూడా నోటి సమస్యలేర్పడతాయి. ఆందోళన, డిప్రెషన్, బత్తిళ్ళ వల్ల, స్ట్రెస్, భయాలవల్ల, నిద్ర సరిగా లేకపోవడం, డీ హైడ్రేషన్ వల్ల కూడా నోటిపూత వస్తుంది. స్ట్రెప్టోకాకస్, హెర్పిస్ వంటి బాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, ఫెమ్ఫిగస్, హిస్టోప్లాస్మోసిస్, ఓరల్ థ్రష్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వల్ల కూడా నోటి పొక్కులు, పండ్లు కల్గుతాయి. ❑



# ప్రసవ ఇబ్బందుల్ని తీర్చే మునగ

ప్రొటీన్లూ, విటమిన్‌లూ.. ఇతర పోషకాలు ఖరీదైన ఆహారం లో మాత్రమే ఉంటాయనుకోవడం పొరబాటు. అందుబాటులో ఉండే కూరగాయలూ, ఆకుకూరల్లోనూ పుష్కలంగా లభిస్తాయి. అలాంటివాటిల్లో మునగ ప్రత్యేకమైనది. మరిదాని గురించి తెలుసుకుందామా..

- మునగలో క్యాల్షియం, ఐరన్‌లతో పాటు ఇతర ఆరోగ్యకరమైన ప్రొటీన్‌లు, విలువైన ఖనిజాలు అధికమోతాదులో లభిస్తాయి. ఇవి ఎముక బలాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మహిళల్లో ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా కాపాడుగలవు.
- వీటి గింజలకూ రక్త శుద్ధికి తోడ్పడే లక్షణాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు మునగాకు తింటే రక్తంలోని గ్లూకోజ్ నిల్వలు నియంత్రణలో ఉంటాయి.
- మునగలోని విటమిన్ సి వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పులు అదుపులో ఉంటాయి.
- శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడేవారికి చక్కని ఔషధం మునగ, శరీర వ్యర్థాలను బయటకు పంపించే శక్తి ఇందులోని పోషకాలకు ఉంది. ప్రసవ ఇబ్బందుల్ని తగ్గించగలవు. తల్లిపాలను వృద్ధి చేయగలవు. ❑

# రాజు పదవి




ఏ రాజ్యానికి, దేశానికి రాజు అంటే అతనిపై గురుతరమైన బాధ్యత ఉంటుంది. ప్రజల సంక్షేమమే రాజు విధి. తాను ఏ పరిస్థితులలో ఉన్న ప్రజలే ముఖ్యం అనే భావన కలిగి ఉండాలి. అందుకే రాజు పదవి అతి పవిత్రమైనది. ఏలుబడిలో రాజు అంటే శ్రీరాముని తర్వాతనే ఎవరైనా. ప్రజలకు ఏ కష్టం రాకుండా పరిపాలన సాగించింది రాములవారొక్కరే. ఆయన కాలంలో పౌరుల గృహాలకు తాళాలు వేసినట్లు ఎక్కడా కనపడదు. పౌరులు కూడా నీతి వర్తనులయి ఉండే వాళ్ళు. ఎందుచేతనంటే రాజు నీతిమంతుడు, ఆదర్శప్రాయుడు కనుక ప్రజలు కూడా అలాగే ఉండే వాళ్ళు పౌరులకు కావలసిన వస్తువులు కూడా యాదేచ్ఛగా తీసుకుని, వాళ్ళ పని అయిన తరువాత వాళ్లకు ఇచ్చేసేవాళ్ళు. వాళ్లు కూడా ఒక వస్తువు కనపడలేదు అంటే ఎవరైనా ఉపయోగార్థం తీసుకుని వెళ్లారేమో అనుకునే వాళ్ళు. అంటే పౌరులకు వాళ్లపై ఎంత నమ్మకమో అర్థం అవుతుంది. ఇదంత శ్రీ రాముని పరిపాలన మహిమ అనుకునే వాళ్ళు. అసలు శ్రీ రామరాజ్యంలో దోపిడీలు, దొంగతనాలు జరిగినట్లు కనపడదు. కోట్లాటలు, కుటుంబ కలహాలు తక్కువే. ఒక్క చాకలి వాని కుటుంబ కలహం తప్పితే మరెక్కడ కలహాలు కనిపించవు. ఆ చాకలి వాడు ఆ యెర్రి రాముడు కాబట్టి సీతమ్మను ఎలుకున్నాడు. అనే మాట శ్రీరాముల వారి మనస్సు కలచివేసింది అందుకే రాజ్య ప్రజల మనోభావాలు తెలుసుకుని శ్రీరాముల వారు ప్రవర్తించారు. రాజు అన్న తరువాత ఎవరిని కష్టపెట్టకూడదు. ఆ విధంగా రాముల వారు సీతమ్మ వారిని త్యజించాడు. తరువాత సీతమ్మవారు తన ప్రాతివత్యం నిరూపించుకోవడం జరిగింది. ఇక్కడ ప్రజల భావాలు రాముల వారు పాటించారు. అందుకే రాజు పదవి పవిత్రం పరమ పవిత్రం.



- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# తెరకు దూరంగా ..



కోవిడ్ వల్ల ఆన్‌లైన్ విద్యపై ఆధారపడ్డ వారి సంఖ్య పెరిగిపోయింది. మహమ్మారి ఉద్ధృతిలో తప్పక చేసిన డిజిటల్ పరికరాల వినియోగం ఇప్పుడు కొనసాగించాల్సి వస్తోంది. మారుతున్న సాంకేతికతను పిల్లలు అందిపుచ్చుకోవాలంటూ చాలా పాఠశాలలు ఫోన్లు, ట్యాబ్‌ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దీనివల్ల ఒత్తిడి, కళ్ల పొడిబారడం, తలనొప్పి లాంటి సమస్యలను పిల్లలు ఎదుర్కొంటున్నారు. వాటి నుంచి బయటపడాలంటే తల్లులు ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..

- 20 నిమిషాలకు స్క్రీన్ నుంచి విరామం తీసుకోమనండి. డిజిటల్ పరికరాలు చూసే సమయం రెండు గంటల కంటే ఎక్కువగా లేకుండా చూసుకోండి.
- 20/20 నియమాన్ని అమలులోకి తీసుకురండి. 20 నిమిషాలు స్క్రీన్ చూస్తే తర్వాతి 20 సెకన్లు దూరంగా ఉన్న వస్తువులను చూసే విధంగా దృష్టి పెట్టమని పిల్లల్ని ప్రోత్సహించండి. కళ్ల విశ్రాంతికి ఈ వ్యాయామం బాగా పనిచేస్తుంది.
- కంటి ఒత్తిడిని తగ్గించడానికి తెర వెలుతురు, కాంట్రాస్ట్ సెట్టింగులను సర్దుబాటు చేయండి. బ్లూలైట్ ఫిల్టర్‌ను ఉపయోగించండి.
- పిల్లలను స్నేహితులతో బయట ఆడుకునేలా చూడండి. డిజిటల్ పరికరాల వల్ల వచ్చే మయోపియా ప్రమాదాన్ని తగ్గించిన వారవుతారు.
- కళ్ల పొడిబారడం, నీరు కారడం, దురదలు, తలనొప్పి వంటి సమస్యలు వస్తే ప్రాథమిక దశలోనే వైద్యుల్ని సంప్రదించండి. ❑

# స్వీట్‌కార్న్ వడలు

**కావాల్సిన పదార్థాలు :** స్వీట్ కార్న్ పెద్దది- ఒకటి, జీలకర్ర - 1 టేబుల్ స్పూన్, ఎండుమిర్చిపొడి-1 టేబుల్ స్పూన్, సెనగపిండి-3 టేబుల్ స్పూన్, బొంబాయి రవ్వ-1 టేబుల్ స్పూన్, బియ్యపిండి- 1 టేబుల్ స్పూన్, సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్

**తయారీ :** స్వీట్‌కార్న్ ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్‌లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్‌కార్న్ మిశ్రమంలో కలుపుకోవాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్‌స్టిక్ పాన్‌లో కొద్ది మోతాదులో ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని టమాటా, పుదీనా చెట్నీగానీ, టమాటా కెచప్‌తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా. ❑





## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సోంపేట, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని నడుమూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యా యులుగా పని చేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యాయులను హెచ్ఎం జి.కామరాజు ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు పి.మురళీ కృష్ణ, జి.సుభద్రదేవి, కె.ధర్మారావు, జి.జేజేశ్వరరావు, ఈ.అప్పలనాయుడు, రమేష్‌లను శాలువలు కప్పి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జి.కామరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, ఉద్యోగిగా తమ విధులను చిత్తశుద్ధితో పని చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని, ఉపాధ్యాయులు ఎక్కడ పని చేసినా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తే విద్యార్థి యొక్క గుండెల్లో నిలిచిపోతారని, ఉపాధ్యాయులు పిల్లల యొక్క భవిష్యత్తు కోసమే కృషి చేస్తారని, కష్టపడి చదివి ఉన్నత స్థితిలో ఉండాలన్నదే ప్రతి ఉపాధ్యాయుని ఆకాంక్ష అని అన్నారు. అలాగే పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఈశ్వరరావు, డి.భాస్కరరావు, స్థానిక సర్పంచ్ బి.మాధవరావు, ఎస్.పాపారావు, బడే తమ్మారావు, బడే ఈశ్వరరావు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఒడ్డుకు కొట్టుకు వచ్చిన ఐదు టన్నుల తిమింగలం



శ్రీకాకుళం, జూలై 28 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో సముద్రతీరానికి టన్నుల బరువు గల అరుదైన నీలి తిమింగలం కొట్టుకొచ్చింది. సంతబొమ్మాళి మండలి డి.మరువాడ సమీపంలోకి ఈ భారీ నీలి తిమింగలం కొట్టుకు రాగా ఇది 25 అడుగుల పొడవు 5 టన్నుల బరువు ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ తిమింగలాలు బంగాళాఖాతంలో చాలా అరుదుగా ఉంటాయని, లోతులేని నీటిలో చేరి చనిపోయి ఉండవచ్చని మత్స్యకారులు భావిస్తున్నారు.

## చంద్రబాబు ఆశయ సాధనే లక్ష్యం

**-వంద రోజుల పాటు నిర్విరామంగా అన్నా క్యాంటీన్ కొనసాగింపు -టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య 100 రోజుల పండుగ -పేదల కడుపు నింపేందుకే అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించాం -టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్**



శ్రీకాకుళం, జూలై 28 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయ సాధనే లక్ష్యంగా అన్నా క్యాంటీన్‌ను పునః ప్రారంభించామని టీడీపీ యువ నాయకులు, ఉమ్మడి జిల్లాసర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని గొండు శంకర్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించి శుక్రవారం నాటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పేదల మధ్య కేక్‌ను కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఉత్సవాలు జరుపుకున్నారు.ముందుగా టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత అన్న నందమూరి తారక రామారావు, దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ పేదలు, అనాథలు, కూలీలు, కార్మికులు,చిరు ఉద్యోగుల ఆకలి తీర్చాలన్న సదుద్దేశ్యంతో నారా చ ంద్రబాబునాయుడు తాను అధికారంలో ఉండగా తన మానసపుత్రికగా అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారన్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అన్నా క్యాంటీన్ ఎత్తి వేసి పేదలు, అనాథలు, కూలీలు, కార్మికులు, చిరు ఉద్యోగుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టెడన్నం కోసం పేదలు పడుతున్న కష్టం చూసి చంద్రబాబు ఆశయ సాధనే లక్ష్యంగా తాను నగరంలో మూడు చోట్ల తన సొంత నిధులతో అన్నా క్యాంటీన్ ప్రారంభించానని శంకర్ చెప్పారు. ఎండ, వాన దేనిని లెక్క చేయకుండా నేటికి 100 రోజులుగా అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నామని ఇది తమకెంతో ఆనందాన్ని, సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు నియోజకవర్గంలోని టీడీపీ నేతలంతా తమకు సహకరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో మరలా టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీని గెలిపించుకుని నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడానికి తాము నిరంతరం సైనికుల్లా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీడి పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలి

పలాస, జూలై 28 ప్రభాతవార్త



జీడి పంటకు గిట్టుబాటు ధర ప్రకటించి ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జీడి రైతులు, జీడి రైతు సంఘం నాయకులు పలాసలో గాంధీ విగ్రహం వద్ద 24 గంటల దీక్షకు దిగారు. రైతులు చేపట్టిన జీడి సత్యాగ్రహం దీక్షకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్సీ ఎంవివిఎస్ శర్మ మాట్లాడుతూ తిత్లీ తుపాన్‌లో నష్టపోయిన రైతులకు గత తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించక మోసం చేసినట్లు ఆరోపించారు. జీడి రైతులు విలాసవంతమైన జీవితాన్ని అనుభవించడానికి దీక్షలు చేయడం లేదని, కనీస మద్దతు ధర 80 కేజీల జీడిపిక్క బస్తాకు 16వేలు రూపాయలు ప్రకటించి ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఎంఎస్ స్వామినాథన్ కమీషన్ వ్యవసాయ పంటకు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం ఇవ్వాలని చెప్పి 10 సంవత్సరాలు అయ్యిందని, కానీ ఇప్పటికీ ఆ విధానం ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. అలాగే జీడి పండించే రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు గాను ఓ బోర్డు అనేది ఉండాలని ఆయన పేర్కొన్నారు. నేటి నుంచి 24 గంటలు నిర్విరామ సత్యాగ్రహ దీక్షలో అనేక మంది ఉద్దాన ప్రాంత జీడి రైతులు, జీడి రైతు సంఘం నాయకులు, వామపక్ష నాయకులు పెద్దఎత్తున పాల్గొని మెడలో జీడి ఆకుల దండలను వేసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు.

## టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి బదిలీ



సంతబొమ్మాళి, జూలై 28 ప్రభాతవార్త

టెక్కలి సబ్‌కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డిని శుక్రవారం బదిలీ చేశారు. టెక్కలి సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఈయన పదోన్నతిపై నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత కొన్నాళ్లుగా టెక్కలి సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ఈయన పలు అంశాలపై ప్రగతిని సాధించారు. రాహుల్‌కుమార్‌రెడ్డి హయాంలోనే మూలపేట పోర్టుకి అవసరమైన భూముల సేకరణలో బాధిత గ్రామాలను ఒప్పించి, జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పోర్టు ప్రారంభోత్సవం జరిగింది. ఈయన స్థానంలో టెక్కలికి నూతన సబ్‌కలెక్టర్ నియమించాల్సి ఉంది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



నరసన్నపేట, జూలై 28 ప్రభాతవార్త

ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నేచర్ సేవ్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో రహదారులు, భవనాల అతిథి గృహంలో మొక్కలు నాటిన సభ్యులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలు, పౌరులు విధిగా పాటుపడాలని లేని యెడల ప్రకృతి ప్రకోపానికి బలవ్వక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లుకలాపు రంజిత్ కుమార్, కోరుకొండ శాంతారావు, తంగి కృష్ణ, ఎన్ని శ్రీధర్, వైకుంఠరావు పాల్గొన్నారు.

## ఉద్దానం ప్రాజెక్ట్ నీళ్ల గోల మనకెందుకమ్మా రెడ్డమ్మా : మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, జూలై 28 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మాతలలో గల మాజీ ఎమ్మెల్యే కలమట క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి మాట్లాడుతూ నిన్న పాతపట్నం నియోజకవర్గంలో మంత్రి సీదిరి అప్పలరాజుతో కలిసి ఉద్దానం మంచినీటి ప్రాజెక్ట్ ట్రయల్ రన్‌లోపాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డమ్మా... పాతపట్నం నియోజకవర్గంలోని ప్రజలు మంచినీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలో గల పాతపట్నం, హిరమండలం, ఎల్.ఎన్.పేట, కొత్తూరు, మెళియాపుట్టి మండలాల్లో ప్రజలు త్రాగునీటి కోసం ఇక్కట్లు పడుతుంటే నువ్వేమో ప్రక్క నియోజకవర్గానికి నీరందించే కార్యక్రమంలో పాల్గొంటావా రెడ్డమ్మా... నీకేమైనా సిగ్గుందా అని ఈ సందర్భంగా ఆమెను సూటిగా ప్రశ్నించారు. అలాగే ప్రక్క నియోజకవర్గానికి నీరందించడంలో అంత ఎక్కువ మక్కువ ఏంటని ఆమెను నిలదీశారు. నీకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నువ్వు ఆ 700 కోట్ల రూపాయలతో మంజూరైన పథకంలో పాతపట్నం నియోజకవర్గంలో ఏఏ గ్రామాలకు నీరు అందిస్తున్నావో చెప్పాలని డిమాండ్ చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో ప్రజలకు నీరు అందించి తదుపరి మిగతా నియోజకవర్గాలకు నీరు అందించే ప్రక్రియ చేపడితే స్వాగతిస్తామని తెలిపారు.

## సుమారు 125 వేల కిసాన్ సమృద్ధి కేంద్రాలు జాతికి అంకితం

నందిగాం, జూలై 28 ప్రభాతవార్త



అన్నదాత సంక్షేమం దిశగా మరో ముందడుగు వేసింది భారతీయజనతాపార్టీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా సుమారు 125 వేల కిసాన్ సమృద్ధి కేంద్రాలు జాతికి అంకితం చేశారని టెక్కలి నియోజకవర్గం నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. నిర్దేశించిన కేంద్రాల్లో టెక్కలిలో తంగుడు విష్ణు విక్రయ కేంద్రంలో రైతుల సమక్షంలో మోదీ ప్రసంగాన్ని వీక్షించినట్లు తెలిపారు. రైతులకు నాట్లు వేసే వ్యవసాయపనుల సమయంలో విత్తనాల సేకరణ, ఎరువులు, క్రిమి సంహారకాలు, పనిముట్లు తదితర వ్యవసాయ సామాగ్రి ఒకే ప్రదేశంలో రాయితీలతో లభ్యమయ్యే వెసులుబాటు కల్పిస్తూ వ్యవసాయదారుల సుభిక్షానికి ఉత్పత్తుల ఉత్పాదకతను దోహదపడుతుందని అన్నారు. అలాగే 14వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద రైతు ఖాతాలకు నేరుగా డబ్బులు జమ అయ్యాయని అన్నారు. యూరియా, డిఎపి కేంద్ర ప్రభుత్వం రూ.2,236, రూ.2,422లు రాయితీ భరిస్తూ దేశ వ్యాప్తంగా యూరియా 45 కేజీల బస్తా 266 రూపాయలకు, డిఎపి 50 కేజీల బస్తా 13,50 రూపాయలకు అందిస్తుందని తెలిపారు. అనంతరం బిజెపి తరపున సమృద్ధి కేంద్రాల యజమానులకు సన్మానం చేసి జ్ఞాపికలను ఉదయ్‌భాస్కర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దోని కొండలరావు, వైశ్యరాజు గోవిందరావు, ఎఇఓ సురేష్‌బాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## దిమ్మిడిజోలలో జగనన్న సురక్ష కార్యక్రమం



నందిగాం, జూలై 28 ప్రభాతవార్త

నందిగాం మండలం దిమ్మిడిజోల గ్రామంలో శుక్రవారం దీనబంధుపురం సర్పంచ్ మండపాల సంజీవరావు, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతం కూర్మారావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్,జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫల్గుణరావు, ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, సర్పంచ్‌లు కణితి నారాయణమూర్తి, శంభాన దానయ్య,తమిరి రాజు, పోలాకి మోహనరావు, తమిరి దేవేంద్రరావు, కొల్లి శ్రీరాములు, బార్నాన బాబూరావు, ఎంపీడీఓ శివప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ధనలక్ష్మి, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొని లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికేట్లు అందజేశారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న దువ్వాడ శ్రీనివాస్

నందిగాం, జూలై 28 ప్రభాతవార్త



నందిగాం మండలం దిమ్మిడిజోల గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సభ్యులు, స్థానిక సర్పంచ్‌లు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్, మండలంలోని వివిధ హోదాల్లో గల సీనియర్ పార్టీ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడిఓ, డిప్యూటీ తహశీల్దార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## సచివాలయ సిబ్బంది అవినీతికి పాల్పడకండి



కోటబొమ్మాళి, జూలై 28 ప్రభాతవార్త

గ్రామ సచివాలయ సిబ్బంది అవినీతికి పాల్పడకండని దాని వలన తోటి సిబ్బంది వద్ద చిన్నచూపు ప్రజలు అసహ్యాయించుకుంటారని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మరో 40 సంవత్సరాలు ఉన్నత ఉద్యోగాలు చేయాల్సిన వారు మీరే అన్నారు. శుక్రవారం మండలంలోని రేగులపాడు గ్రామం సమీపంలో సుమారు 79.3 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు అడుగులు వేస్తుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా మండల కేంద్రాల చుట్టూ ప్రజలు తిరగకుండా తమ సమస్యలు గ్రామంలోనే పరిష్కారమవుతున్నాయని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు సచివాలయాలు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. కరోనా సమయంలో గ్రామ వలంటీర్లు తమ ప్రాణాలు ఒడ్డి ప్రజలకు సేవలు చేశారని 9 నెలలు ఇంటికే రేషన్ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత ం వారు భూరీసర్వే చేపట్టగా అనంతరం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టి రైతుకు ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా భూసర్వే చేసి భూహక్కుపత్రాలు అందజేసిన ఘనత ఒక్క వైసీపీ ప్రభుత్వందేనన్నారు. ఇక నుంచి భూముల రిజిస్ట్రేషన్లుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు వెళ్లనవసరం లేదన్నారు. సచివాలయంలో ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇప్పటికే 50 సచివాలయాల్లో ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 27లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని వాటిపై వారికి సర్వహక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట సీనియర్ శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాసు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, టెక్కలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, ఎంపీటీసీ శ్రీదేవి, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, రాష్ట్ర వెలమ కార్పోరేషన్‌డైరెక్టర్ సిమ్మన్న, సీనియర్ కార్యకర్త నేతింటి సింహాచలం, అన్నెపు రామారావు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఉపతహశీల్దార్ ఆర్.మధు, కార్యదర్శి రెడ్డి భాస్కరరావు, గ్రామ వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సదస్సును విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, జూలై 28 ప్రభాతవార్త

ఈ నెల 30న టెక్కలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సమత సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో జరుగు భారతరాజ్యాంగంపై అవగాహన కార్యక్రమానికి జిల్లాలోని దళిత, గిరిజన, బహుజనులందరూ హాజరై సదస్సును విజయవంతం చేయాలని సమత సైనిక్‌దళ్ జిల్లా సమన్వయకర్త చల్ల రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని అక్కయ్యవలస, జియ్యన్నపేట, కిష్టిపురం,కురుడు తదితర గ్రామాల్లో దళిత వాడలను ఆయన సందర్శించారు. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా హైకోర్టు న్యాయవాది సమత సైనిక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ గొల్ల వరప్రసాద్, ప్రొఫెసర్ అశోక్ అంబేద్కర్ తదితరులు హాజరు కానున్నారని ఆయన అన్నారు. ఈయనతో పాటు పిలక చంటి, పేర నాగేశ్వరరావు, బోకర జోగారావు, తదితరులు ఉన్నారు.

## పంట కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం



కోటబొమ్మాళి, జూలై 28 ప్రభాతవార్త

మండలం యలమంచిలి పంచాయతీ పరిధిలోని గురువెల్లిపేట గ్రామం సమీపంలో రైల్వేలైన్‌కు సుమారు వంద అడుగులు దూరంలో పంట కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతురాలు వయస్సు 25 నుంచి 30 సంవత్సరాలు వయస్సు కలిగి నలుపు టాప్, నలుపు లెగ్గిన్ ధరించి తెలుపురంగు ఛాయ కలిగి ఉంది. ఈమె ఏదైనా రైలు నుంచి జారిపడిందా లేదా ఎవరైనా హత్య చేసి పంట కాలువలో పడేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే పోలీసులకు ఎటువంటి సమాచారం అందలేదని దర్యాప్తు చేస్తామని వారు తెలిపారు. అలాగే స్థానిక పోలీసులు కూడా దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## తెలుగుదేశం యాదవ నాయకుల ఆస్తుల ధ్వంసం తగదు

ఇచ్ఛాపురం, జూలై 28 ప్రభాతవార్త

పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు రెండు ఎకరాల స్థలం ధ్వంసం చేయడం తగదని ఇలాంటి కక్షసాధింపు చర్యలు అన్యాయమని, దీనిని యాదవలందరూ ఖండించాలని జిల్లా యాదవ నాయకులు అన్నారు. తెలుగుదేశం యాదవ నాయకులు ఆస్తులపై దాడి చేయడం తగదని అన్నారు. ఈ మేరకు ధర్మారావు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా యాదవ సాధికారిత కన్వీనర్ ఇప్పిలి జగదీశ్వరరావు యాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లోడగల కామేశ్వరరావు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సాలిన ఢిల్లేశ్వరరావు యాదవ్, తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యదర్శి మరియు పలాస నియోజకవర్గం దాసరి తాతారావుయాదవ్, పలాస జీడి కార్మిక నాయకులు అంబటి కృష్ణమూర్తి యాదవ్, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు బద్రి గోపాలరావు యాదవ్, పలాస మున్సిపాలిటీ యాదవ సాధికారిత కన్వీనర్ దడియాల నరసింహులుయాదవ్, ఇచ్ఛాపురంనియోజకవర్గం యాదవ సాధికారిత కన్వీనర్ మద్దు రవి యాదవ్, పలాస నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ తలగాన రాజశేఖర్ యాదవ్, సోంపేట తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మద్దిలి నాగేష్ యాదవ్, నర్తు చలమయ్య యాదవ్, జన్నెల సంతోష్‌యాదవ్, ఐటిడిపి అధ్యక్షుడు సాలిన జగదీష్‌యాదవ్, యాదవ నాయకులు పాల్గొన్నారు.



29-07Pg10exHMNWJQELR:Layout 1 1/1/02 6:37 AM Page 1



# మా ఘోర పరాజయానికి కారణం అదే : షై హోప్



**బ్రిడ్జ్‌టౌన్:** పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఓపికగా బ్యాటింగ్ చేయకపోవడమే టీమిండియాతో తొలి వన్డేలో తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ షైహోప్ అన్నాడు. ఈ దారుణ ఓటమిపై మాట్లాడటానికి మాటలు రావడం లేదన్నాడు.

నిన్న జరిగిన తొలి వన్డేలో టీమిండియా 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ఆధిక్యంలో నిలిచింది. భారత స్పిన్నర్లు రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్ ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్ప కూలింది. విండీస్ బ్యాటర్లలో షై హోప్ మినహా అంతా విఫలమయ్యారు. భారత స్పిన్నర్లకు తోడుగా హార్దిక్ పాండ్యా, ముకేష్‌కుమర్, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్య ఛేధనకు దిగిన భారత్ 22.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 118 పరుగులుచేసి గెలుపొందింది. ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో రాణించాడు. స్వల్ప లక్ష్యం కావడంతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసింది.

ఈ ఘోర పరాజయంపై మ్యాచ్ అనంతరం స్పందించిన షై హోప్ ప్రపంచకప్ క్వాలిఫయర్స్ ప్రదర్శననే మళ్లీ పునరావృతం చేస్తూ చిత్తుగా ఓడిపోవడం తీవ్ర అసహనానికి గురి చేసిందన్నాడు.

ఈ ఓటమిపై ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. అసలు మాటలు రావడం లేదు. విజయం కోసం మేం ఆడలేదనేది వాస్తవం. ఇలాంటి పిచ్‌లపై పరుగులు చేయాలంటే కాస్త ఓపికగా ఆడాలి. కానీ మా బ్యాటింగ్‌లో అదే లోపించింది. ఉరుకు లాట కొంపముంచింది. సీల్స్ అత్యుత్తమ పేసర్. తప్పకుండా భవిష్యత్తులో వెస్టిండీస్ క్రికెట్‌కు అతను ఆయుధంగా మారతాడు.

ఇక భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఈ తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని రెండో వన్డేల్లోనైనా కనీస పోటీనిచ్చే ప్రయత్నం చేస్తాం అని షైహోప్ చెప్పుకొచ్చాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే శనివారం జరగనుంది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లోను పేలవ ప్రదర్శన కనబరిచిన వెస్టిండీస్ తొలిసారి వన్డే ప్రపంచకప్ అర్హత సాధించలేకపోయింది.



# మూడు ఓవర్లలో 4 వికెట్లు

## జడేజా, కుల్‌దీప్ ద్వయం అరుదైన ఘనత

**న్యూఢిల్లీ:** వెస్లిండీస్‌తో తొలి వన్డేలో భారత్ భారీ విజయానికి కుల్‌జా ద్వయం అదిరిపోయే బౌలింగ్ ఓ కారణం. ఇద్దరూ కలిపి ఏడు వికెట్లు తీసి వన్డే సిరీస్ శుభారంభానికి కారణమయ్యారు. ఈ మ్యాచ్ తర్వాత కుల్‌దీప్, జడేజాల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. దానికి సంబంధించిన వీడియోను బిసిసిఐ షేర్ చేసింది. బంతి అందుకోగానే మూడు ఓవర్లు ముగించేలోపే నాలుగు వికెట్లు తీశావ్ ఏంటి సంగతి? అంటూ జడేజా ప్రశ్నలు వేశాడు. దానికి కుల్‌దీప్ గూగ్లీలాంటి సమాధానాలు కూడా ఇచ్చాడు. నా కంటే ముందు బౌలింగ్ చేసిన ఫాస్ట్ బౌలర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ముకేశ్‌కు తొలి మ్యాచ్ అయినా కూడా చక్కగా బౌలింగ్ చేశారు. ఇక నీ బౌలింగ్‌లో వరుస వికెట్లు తీశావు. నేను కూడా వికెట్లు తీయాలనే బౌలింగ్ చేశాను. అదృష్టం కొద్దీ మూడు ఓవర్లలోనే నాలుగు వికెట్లు పడ్డాయి. ఒక టీమ్‌కు బౌలింగ్ బృందం ఇలా ఉంటేనే బాగుంటుంది అని కుల్‌దీప్ తన వికెట్ల వేట వెనుక ఆలోచన చెప్పాడు. వెస్టిండీస్‌ను తక్కువ పరుగులకే ఆలౌట్ చేయాలనే ఉద్దేశంతోనే బౌలింగ్ చేశా. రెండో ఇన్నింగ్స్‌లో బంతి ఈ విధంగా బౌన్స్ అయితే పరుగులు చేయడం కష్టం అనిపించింది అని జడేజా తన ఆలోచనలను వివరించాడు. విరాట్ కోహ్లి అద్భుతమైన క్యాచ్ పట్టాడని, ఏ బౌలర్‌కైనా తన బౌలింగ్‌లో అలాంటి క్యాచ్ పడితే ఎంతో ఆనందంగా ఉంటుంది.

ఫీల్డర్ల నుంచి ఇలాంటి మద్దతు వస్తే ఖచ్చితంగా బౌలర్లు మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేస్తారు అని కోహ్లి క్యాచ్ గురించి జడేజా చెప్పాడు. ఆఖరిగా నీతో కలిసి వికెట్లు తీయడం చాలా ఆనందంగా ఉంది. మనిద్దరం కలిసి వికెట్లు పడగొడుతూనే ఉందాం అంటూ కుల్‌దీప్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. కుల్‌చా గురించి ఇన్నాళ్లు అందరూ మాట్లాడుకున్నారు. ఇప్పుడు ఈ మ్యాచ్‌తో కుల్‌దీప్, జడేజాను కలిపి కుల్‌జా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం



**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ సంస్థ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జులై 28నుంచి 30వరకు జరిగే పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో నిర్వహిస్తున్న ఈపోటీలను సదరన్ రీజియన్ 1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ శ్రీవాస్తవ ముఖ్యఅతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం ఒక చెస్ గేమ్ లాంటిదని ..ఎటువంటి కదలిక, ఆలోచన ఎక్కడికి దారితీస్తుందో తెలియదన్నారు. ఈసందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులను, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఛీఫ్ జనరల్ మేనేజర్ (అసెట్‌మెంట్) అలోక్‌కుమార్ శర్మ, ఛీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) సంజయ్ కుమార్‌గుప్త, చీఫ్ జనరల్ మేనేజర్ (మానవ వనరులు ) పికె హరినారాయణన్‌లతోపాటు టోర్నమెంట్ ఛీఫ్ అర్బిట్రైటర్ ఆర్.చంద్రమౌళి రాష్ట్ర చెస్ అసోసియేషన్ పాల్గొన్నారు.కాగా ఈటోర్నమెంట్‌లో పురుషులు, మహిళలతో కూడిన పవర్‌గ్రిడ్‌లోని అన్ని ప్రాంతాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. 18జట్లు (11పురుషుల -4ఆటగాళ్లు, 7మహిళ జట్లు-ఇద్దరు ఆటగాళ్లు ) మొత్తం పురుషుల-మహిళల విభాగాల్లో వ్యక్తిగత మరియు జట్టు టైటిల్ కోసం పోరాడుతున్నారు. ఈమ్యాచ్‌లన్నింటిని హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ సమన్వయం చేస్తుంది.

# అబ్బెబ్బే నాకు అలాంటి బలహీనత లేదు

## బుకాయిస్తున్న బాబర్!

**కొలంబియా:** శ్రీలంకపై పాకిస్థాన్ టెస్టుసిరీస్ నెగ్గింది. యేడాదిగా టెస్టు విజయం లేని పాక్‌కు ఇది శుభవార్తే. అయితే ఆ టీం కెప్టెన్, స్టార్ ప్లేయర్ బాబర్ ఆజమ్ మాత్రం ఈ సిరీస్‌లో తేలిపోయాడు. ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియను బాబర్ ఏ మాత్రం ఎదుర్కోలేకపోయాడు. ఈ సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసిన బాబర్ కేవలం 25.33 సగటుతో 76 పరుగులే చేశాడు. ఈ మూడు సార్లు ప్రభాత్ బౌలింగ్‌లోనే బాబర్ అవుటయ్యాడు. దీంతో ప్రభాత్‌ను బాబర్ ఎదుర్కోలేడని విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని బాబర్ తేల్చి చెప్పాడు. గతేడాది నుంచి ఇప్పటివరకు ప్రభాత్ బౌలింగ్‌లో బాబర్ ఏకంగా ఆరుసార్లు అవుటయ్యాడు. దీంతో బాబర్ బలహీనతను ప్రభాత్ పట్టేశాడని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలు ఏ మాత్రం కరెక్ట్ కాదని బాబర్ అన్నాడు. ఒక మ్యాచ్‌లో ప్రభాత్ ఏకంగా 50 ఓవర్లు వేస్తే ఏదో ఒక టైంలో నేను పొరపాటు చేయడం సహజమే అని చెప్పాడు. తను శ్రీలంక బెస్ట్ బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్‌లో నేను చాలాసార్లు అవుటవడం నిజమే. అయితే దీనిపై నేను కూడా బాగా వర్క్ చేశా. చివరి ఇన్నింగ్స్‌లో పరుగులు కూడా చేశా అని బాబర్ అన్నాడు. అలాగే కేవలం తను మాత్రమే ప్రభాత్ బౌలింగ్‌లో కొంత తడబడ్డానని, మిగతా పాక్ బ్యాటర్లు మాత్రం చెలరేగారని గుర్తుచేశాడు. నేనొక్కడినే ప్రభాత్ బౌలింగ్‌లో అవుటయ్యా. కానీ మా బ్యాటర్లు అతన్ని చక్కగా ఎదుర్కోవడమే కాదు. బాగా డామినేట్ చేశారు కూడా. ఇది ఒక కెప్టెన్‌గా మంచి పాజిటివ్ విషయమే అని నవ్వేశాడు.

# చిల్లర పోగేసి కొన్న లాటరీకి జాక్‌పాట్

**తిరువనంతపురం, జులై28:** అదృష్టం ఎప్పుడు ఎవరి తలుపు తడుతుందో చెప్పలేం. లక్ కలిసొస్తే రాత్రికి రాత్రే కోటీశ్వరులవుతారు. అది కొందరు మహిళల విషయంలో నిజమైంది. కనీసం ఒక్కొక్కరి చేతిలో రూ.25 రూపాయలు కూడా లేని 11 మంది మహిళలు తమ దగ్గరున్న చిల్లరంతా జమచేసి రూ.250తో లాటరీ టికెట్ కొన్నారు. అదృష్టం కలిసి రావడంతో వీరి టికెట్‌కే లాటరీ తగిలి ఏకంగా రూ.10 కోట్ల జాక్‌పాట్ కొట్టేశారు. కేరళలోని మలప్పురం జిల్లాలో గల పరప్పనగాడి మున్సిపాలిటీలో హరిత కర్మ సేన అనే విభాగం ఉంది. ఈ బృందంలోని సభ్యులు భూమిలో కలిసిపోని వ్యర్థాలను ఇళ్లు, ఆఫీసుల నుంచి సేకరించి రీసైక్లింగ్ కోసం యూనిట్లకు పంపిస్తారు. ఇందులో పనిచేస్తున్న 11 మంది మహిళలు కొద్ది వారాల క్రితం లాటరీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ ఆ లాటరీ టికెట్ ధర రూ.250గా ఉంది. ఆ మహిళలెవరి వద్దా అంత మొత్తం డబ్బు లేదు. దీంతో తమ దగ్గరున్న చిల్లరంతా పోగు చేశారు. ఓ మహిళ అయితే ఆ చిల్లర కూడా లేక తెలిసిన వారి నుండి చేబదులు తీసుకుంది.

అలా ఆ 11 మంది రూ.250 జమచేసి లాటరీ టికెట్ కొన్నారు. కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ డ్రా తీయగా మహిళలు కొన్న టికెట్‌కు జాక్‌పాట్ తగిలింది. ఈ లాటరీ ప్రైజ్ మనీ రూ.10 కోట్లు కావడంతో ఆ మహిళల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. మేం అంతకుముందు కూడా చాలాసార్లు లాటరీ టికెట్ కొన్నాం. కానీ ఈ సారి మేమంతా డబ్బులు జమచేసుకున్న టికెట్‌కు లాటరీ తగిలింది. మాకు జాక్‌పాట్ తగలడం సంతోషంగా ఉంది. మేమంతా కుటుంబం కోసం ఎంతో కష్టపడుతున్నాం. మాకొచ్చే జీతం డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. ఆడపిల్లల పెళ్లిళ్లు,అప్పులు, చికిత్సలు ఇలా ఆర్థికంగా ఎన్నో సమస్యలున్నాయి. ఈ డబ్బుతో మా సమస్యలు తీరుతాయి అని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

# చైనా కంపెనీ హాయర్ ఆఫీసుల్లో ఐటి సోదాలు!

**చైనా, జులై 28:** ఇటీవలి కాలంలో అనేక చైనా సంస్థలపై భారతదేశంలో ఆదాయపు పన్ను అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొన్నింటిలో పన్ను అవకతవకలను వారు గుర్తించారు. చైనాకు చెందిన గృహోపకరణాల తయారీ సంస్థ హాయర్ కార్యాయాలపై ఆదాయపు పన్ను శాఖ శుక్రవారం దాడులు నిర్వహించింది. ప్రధానంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, పుణెతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో కంపెనీకి చెందిన ప్రాంగణాల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కంపెనీ పెద్దఎత్తున పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు అనుమానాల నేపథ్యంలో దాడులు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనలకు అనుగుణంగా కంపెనీ ఆర్థిక రికార్డులు, లావాదేవీలు కొనసాగుతున్నాయా లేదా దానిపై పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబై, పుణె రెండు ప్రాంతాల్లోనూ ఏకకాలంలో సోదాలు ప్రారంభమయ్యాయి. ఇవి ఇతర ప్రాంగణాల్లో కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ దాడులపై ఇప్పటి వరకు కంపెనీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. గృహోపకరణాల మార్కెట్లో దేశంలో మంచి గుర్తింపును పొందిన హాయర్ ఇండియా చైనాకు చెందిన సంస్థ. ఇది ప్రపంచ వ్యాప్తంగా 14 యేళ్లుగా నంబర్‌వన్ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలో హాయర్ ఇండియా కోల్ట్ చైన్ సొల్యూషన్స్, మెడికల్ ఫ్రీజర్స్, కమర్షియల్ ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ విభాగాలను కూడా పరిశీలిస్తోంది. అలాగే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌పై కూడా భారీగా పెట్టుబడిపెడుతోంది. ఇక్కడి అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నట్లు కంపెనీ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం విదితమే.




# రతన్‌టాటాకు 'ఉద్యోగ రత్న' అవార్డు

**ముంబై, జులై 28:** టాటా గ్రూపు అధినేత రతన్ టాటా దేశానికి అందిస్తున్న సేవల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వివిధ కంపెనీలు నెలకొల్పి, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఆ సంస్థలు ఇండియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశ, విదేశాల్లో పలు అవార్డులు, రివార్డులు ఆయనకు దాసోహం అయ్యాయి. తాజాగా మరో అవార్డు ఆయన ఖాతాలో చేరింది. 'మహారాష్ట్ర భూషణ్' తరహాలో 'ఉద్యోగ రత్న' పేరిట మరో ప్రఖ్యాత అవార్డును ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు తొలి అవార్డును ఇస్తున్నట్లు వెల్లడించింది. పరిశ్రమల విభాగంలో దీనిని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. అయితే రతన్ టాటాకు తొలి అవర్డు ఇవ్వాలన్న నిర్ణయంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాహిత్యం, కళలు, సైన్స్ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహారాష్ట్ర భూషణ్ అవార్డును ప్రభుత్వం అందచేస్తోంది. ఇదేక్రమంలో ఈ యేడాది నుంచి ఉద్యోగరత్నను కూడా ఇవ్వనున్నారు. ఏదేమైనా మొదటి అవార్డును సరైన లెజెండ్‌కు ఇవ్వడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో టాటా గ్రూప్ ఒకటి. అంచెలంచెలుగా దానిని అభివృద్ధి చేస్తూ, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో రతన్ టాటా ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పటికీ గ్రూప్ గౌరవ చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఎంతో సింపుల్ జీవన విధానంలో పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.



# ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా లాభం రూ.93 కోట్లు


**ముంబై, జులై 28:** ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరం ఫలితాలను విడుదల చేసింది. ఫలితాల తర్వాత కంపెనీ షేర్లలో భారీ ర్యాలీకి కారణమైంది. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నికర ఆదాయం యేడాది ప్రాతిపదికన 36 శాతం పెరగడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఇంట్రాడేలో స్టాక్ గరిష్టంగా రూ.689.15 మార్కును తాకింది. దీంతో కంపెనీపై బెట్టింగ్ పెట్టే ఇన్వెస్టర్ల సంఖ్య భారీగా పెరుగుతోంది. కంపెనీ త్రైమాసిక పనితీరు ఆదాయం 19 శాతం పెరిగి రూ.644 కోట్లకు చేరుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా ఆదాయం కేవలం రూ.540 కోట్లుగా ఉంది. అలాగే ఈ యేడాది జూన్ త్రైమాసికంలో నికర లాభం రూ.93 కోట్లు కాగా, గత యేడాది ఇదే కాలంలో నికర లాభాలు 69 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కొత్త డీల్స్ కుదుర్చుకోవడం ఆదాయాల పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ ఈ కంపెనీ షేర్లలో ఆరు నెలల కిందట పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు దాదాపు 58 శాతం రాబడిని పొందేవారు. పైగా ప్రపంచవ్యాప్తంగా కొన్ని సెంట్రల్ బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దేశ విదేశాలకు చెందిన ప్రైవేటు బ్యాంకులకు అవసరమౌన సాఫ్ట్‌వేర్లను ఈ ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీ తయారుచేస్తుంటుంది. ఆర్‌బిఐ ఈ సంస్థకు అనేక సంవత్సరాలు నమ్మదగిన కస్టమర్‌గా కొనసాగడం కంపెనీకి మంచి గుర్తింపును తెచ్చిందని చెప్పుకోవచ్చు.





# భారత్‌లో 'ఎఎండి' భారీ పెట్టుబడులు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, జులై 28:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 400 మిలియన్ డాలర్లు అంటే రూ.3,200 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సెమీకండక్టర్ల తయారీ దిగ్గజ సంస్థ ఎఎండి (అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్) శుక్రవారం ప్రకటించింది. తాజాగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరుగుతున్న 'సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023'లో ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో ఎఎండి ఈ ప్రకటన చేసింది. ఈ పెట్టుబడుల్లో భాగంగా బెంగళూరులో ఎఎండి క్యాంపస్ నిర్మించనున్నట్లు పేర్కొంది. దీనిలో కంపెనీకి చెందిన అతిపెద్ద డిజైనింగ్, ఆర్‌అండ్‌డి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2028 నాటికి మూడు వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మార్క్ పేపర్‌మాస్టర్ పేర్కొన్నారు. '2001లో అతి తక్కువ మంది ఉద్యోగులతో ప్రారంభించాం. ఇప్పుడు 6,500 మంది ఉన్నారు. స్థానికంగా మా సమర్థ నాయకత్వంతో భారత్‌లో ఎఎండి తనదైన ముద్ర వేస్తోంది' అని మార్క్ వెల్లడించారు. సరికొత్త ఎఎండి క్యాంపస్‌ను 2023 పూర్తయ్యే లోపు ప్రారంభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేసింది. భారీ ల్యాబ్‌తో పాటు టీమ్ వర్క్‌ను వేగవంతం చేసేందుకు అవసరమైన అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంటాయి' అని ఎఎండి వెలువరించిన ప్రకటనలో పేర్కొంది. 5 లక్షల చదరపు అడుగుల్లో నిర్మిస్తున్న ఈ క్యాంపస్ అందుబాటులోకి వస్తే దేశవ్యాప్తంగా బెంగళూరు, ఢిల్లీ, గురుగావ్, హైదరాబాద్, ముంబైల్లో 10 చోట్ల ఎఎండి క్యాంపస్‌లున్నట్లవుతుంది. సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023లో ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. దేశీయంగా సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం తరపున 50శాతం ఆర్థిక సాయం అందిస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. భారతీయుల కోసం సెమీకండక్టర్ల తయారీ వ్యవస్థను నెలకొల్పాలి. తొలుత ఎవరు ముందుకొస్తారో వారికే తొలి అడుగు ఆధిక్యం లభిస్తుంది. భారత్ వేగంగా సాంకేతికతను అందిపుచ్చుకొని అన్వయించుకొంటుంది. గ్రామాల్లో కూడా చౌకగా లభించే ఇంటర్నెట్, నాణ్యమైన డిజిటల్ ఇన్‌ఫ్రా, నిరంతరం విద్యుత్తు సరఫరాతో భారత్‌లో డేటా వినియోగం ఎక్కువగా ఉంది' అని అన్నారు.




# క్రిప్టో బిలియనీర్ దారుణ హత్య!



**అర్జెంటీనా, జులై 28:** అర్జెంటీనాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్రిప్టో కరెన్సీ ఇన్ఫ్లుయెన్సర్, బిలియనీర్ ఫెర్నాండో పెరెజ్ అల్గాబా దారుణ హత్యకు గురయ్యాడు. వారం రోజులుగా ఆయన కనిపించకుండా పోయారు. చివరకు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లోని ఒక కాలువ పక్కన విగత జీవిగా కనిపించాడు. ఒక సూట్ కేసులో ముక్కలు ముక్కలుగా చేయబడిన ఆయన శరీర భాగాలను గుర్తించారు. కొంతమంది పిల్లలు ఆడుకుంటుండగా వారికి రెడ్ కలర్ సూట్ కేసు కనిపించింది. ఈ విషయాన్ని వారు వారి తల్లి దండ్రులకు తెలిపారు. వారు ఈ విషయాన్ని పోలీసులకు తెలియచేశారు. పోలీసులు సూట్ కేసును తెరిచి చూడగా అందులో ఫెర్నాండో కాళ్లు, ఒక చేయి, కొన్నిభాగాలు కనిపించాయి. మరో చేయిని కాలువ సమీపంలో పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత అతని తల, ఇతర భాగాలను కూడా గుర్తించారు. శరీర భాగాలను అటాప్సీకి పంపించగా కీలక విషయాలు వెలుగుచూశాయి. ఒక ప్రొఫెషనల్ ఆయన శరీరాన్ని ముక్కలు చేశాడని తేలింది. ఆయన శరీరాన్ని ముక్కలుగా నరికే ముందు మూడు సార్లు ఆయనను తుపాకీతో కాల్చారు. ఫింగర్ ప్రింట్స్, శరీరంపై ఉన్న టాటూల ఆధారంగా అది ఫెర్నాండో డెడ్ బాడీ అని నిర్ధారించారు.

# ఇండిగోకు డిజిసిఎ రూ.30 లక్షల ఫైన్

**న్యూఢిల్లీ, జులై 28:** ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) జరిమానా విధించింది. కార్యకలాపాలు, శిక్షణ, ఇంజినీరింగ్ విధానాలకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో వ్యవస్థీకృత లోపాలను గుర్తించిన డిజిసిఎ, రూ.30 లక్షల జరిమానా చెల్లించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు నియంత్రణ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల ఇండిగోకు చెందిన ఏ321 విమానం తోక భాగం రన్‌వేను తాకింది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో ఇలాంటి ఘటన నాలుగు సార్లు చోటు చేసుకుంది. దీంతో డిజిసిఎ ఎయిర్‌లైన్‌పై ప్రత్యేక ఆడిట్ చేపట్టింది. ఈ తనిఖీల్లో సంస్థ కార్యకలాపాలు, ఇంజినీరింగ్, శిక్షణ, ఫ్లైట్ డేటా మానిటరింగ్ వంటి విధానాల డాక్యుమెంటేషన్‌ను పరిశీలించింది. ఈ డాక్యుమెంటేషన్‌లో కొన్ని వ్యవస్థీకృత లోపాలు ఉన్నట్లు డిజిసిఎ గుర్తించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆ మధ్య ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీంతో ఎయిర్‌లైన్ తమ స్పందనను సమర్పించింది. దీన్ని పలు స్థాయిల్లో పరిశీలించిన డిజిసిఎ, ఇండగో స్పందనతో సంతృప్తి చెందలేదు. ఈ క్రమంలోనే విమానయాన సంస్థకు 30 లక్షల రూపాయలు ఫైన్ విధిస్తున్నట్లు డిజిసిఎ తాజా ప్రకటనలో వెల్లడించింది.




# స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జులై 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టపోయాయి. ఉదయం సెన్సెక్స్ 66,266 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు చివరికి సెన్సెక్స్ 106.62 పాయింట్లు క్షీణించి 66,160.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.85 పాయింట్లు క్షీణించి 19,646.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో విలువ రూ.82.25గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు క్షీణించాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.